PUBLISHED FROM HYDERABAD I KARIMNAGAR I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

• వెల. రూ. 6.50 • సంపుటి 9 • సంచిక 242 • పేజీలు : 12 + (24/16)

మన రాష్ట్రం • మన పత్రిక

గురువారం
6•2•2020
హైదరాబాద్

నమస్తే తెలంగాణ

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

బుధవారం భక్తజన సంద్రమైన మేడారం

బుధవారం అర్ధరాత్రి 12.23 గంటలకు గద్దెపైకి చేరిన సారలమ్మ.(ఇన్‌సెట్) జాతరలో భక్తురాలి తన్మయత్వం

శిగాలూగిన మేడారం

- అంగరంగవైభవంగా జాతర ప్రారంభం
- సారలమ్మతో కలిసి గద్దెలకుచేరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు
- స్వాగతం పలికిన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్
- జాతరలో తొలిఘట్టం పూర్తి
- నేడు గద్దెపైకి సమ్మక్క

జనంలోకి కన్నెపల్లి వెన్నెలమ్మ.. గద్దెకుచేరిన సారలమ్మ

వనంలో జనప్రవాహం.. మార్మోగిన మేడారం మహాజాతర

ప్రణమిల్లిన భక్తకోటి.. తనువంతా తల్లుల ధ్యాసే

అడవితల్లి ఆకాశమంత సంబురం అంగరంగవైభవంగా ఆరంభమైంది. వనసీమ మేడారం.. తమ దేవతల రాకతో పూనకాలతో ఊగిపోయింది. శివసత్తులతో అదిరిపోయింది. తాడ్వాయి అడవుల్లో ఎగిసిన ఎర్రని ధూళి.. ఆకాశంలోనే వనదేవతలకు సిందూరం దిద్దింది. రెండేండ్లపాటు వనంలోనే ఉండిపోయిన దేవతలు కోట్లమంది భక్తుల కోర్కెలు తీర్చడానికి గద్దెలమీదకు తరలివచ్చారు. ఎదుర్కోళ్లు వనదేవతలను గద్దెలమీదకు ఆహ్వానించాయి. కన్నెపల్లి నుంచి సారలమ్మ బుధవారం రాత్రి మేడారం గద్దెపై కొలువుదీరడంతో ప్రపంచంలోనే అతిపెద్ద.. అత్యద్భుతమైన గిరిజన సంబురంలో కీలకఘట్టం ఆవిష్కారమైంది. కోట్లమంది భక్తుల జయజయధ్వానాల నడుమ బ్రహ్మచారి అయిన పిల్లవాడు ఒక మొంటెలో సారలమ్మను తీసుకొచ్చి గద్దెపై నిలిపి వెళ్లిపోయాడు. ఆమె కంటే ముందే పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజు తరలివచ్చారు. అందరికన్నా ముందు జంపన్న సంపెంగవాగు వద్దకు చేరుకొన్నాడు. జంపన్న రక్తంతో పవిత్రమైన సంపెంగవాగు భక్తులను పునీతం చేస్తున్నది. విగ్రహాలకు.. సంప్రదాయ పూజలకు అతీతంగా.. ప్రకృతిలో సంలీనమైన తమవారిని ప్రకృతి రూపంలోనే కొలుస్తున్న కోయలు, చెంచులు, వడ్డెరల కోలాహలంతో మేడారం మిన్నంటింది. వనదేవతలను దర్శించుకోవడానికి జనసంద్రం మేడారాన్ని ముంచెత్తింది. చెట్టూ.. పుట్టా.. వాగు.. వంక.. కొండ నడుమనున్న అడవి పల్లెలో లక్షలసంఖ్యలో నాగరికులు తమ అస్తిత్వాన్ని మరచి గిరిజనులతో మమేకమవుతున్నారు. అడవిబెల్లం బంగారమై వనదేవతలకు నైవేద్యమవుతున్నది. కోడెమొక్కులు.. కోయ దొరల జోస్యాలు.. ఇప్పసారా ఘుమఘుమలు.. పాము పుట్టలకు పూజలు.. జంతుబలులతో అపురూపంగా సాగుతున్న మేడారం జాతర వైభవాన్ని చూడటమే ఒక అనుభూతిగా దేశం నలుమూలలనుంచి ప్రజలు తరలివస్తున్నారు. గురువారం చిలుకలగుట్ట నుంచి సారలమ్మ తల్లి సమ్మక్క రాకతో జాతర సంపన్నమవుతుంది. శుక్రవారం ఇద్దరు తల్లులు గద్దెలపై నుంచి అడవి బిడ్డలను ఆశీర్వదిస్తారు.

వివరాలు 3వ పేజీలో

స్థిరాస్తి రాబడి పరుగులు

దేశవ్యాప్తంగా ఆర్థిక మాంద్యంలోనూ రాష్ట్రంలో రియల్ ర్యాలీ

ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ:

ఆర్థిక మాంద్యం పరిస్థితుల్లోనూ తెలంగాణలో రియల్‌రంగం పరుగులు పెడుతున్నది. దేశంలోని ఎక్కువ రాష్ట్రాల్లో స్థిరాస్తిరంగంలో తీవ్ర మందగమనం చోటుచేసుకున్నా, కొన్నిచోట్ల తిరోగమనంలోకి వెళ్లినా.. తెలంగాణలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ రియల్ జోరు తగ్గడంలేదు. తాజా లెక్కల ప్రకారం (జనవరి 31 వరకు) స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా రాష్ట్ర ఖజానాకు దాదాపు రూ.5,262 కోట్లు చేరాయి. గత ఏడాది మార్చి నెలాఖరునాటికి స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.5,880.87 కోట్ల రాబడి వచ్చింది. ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా రెండునెలల సమయం ఉండగానే రాబడి భారీగా సమకూరింది. గత ఆర్థిక సంవత్సరం కంటే ఈసారి 17% వృద్ధి రేటు నమోదు చేసుకోవచ్చని ఆర్థిక నిపుణులు అంచనావేస్తున్నారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి హైదరాబాద్‌తోపాటు రాష్ట్రం నలుదిక్కులా ఏర్పడిన అనుకూల పరిస్థితులు స్థిరాస్తి వ్యాపారాన్ని అగ్రభాగాన నిలబెడుతున్నాయి. వాస్తవానికి 2003లో భూముల విలువ పెంచిన తర్వాత ఇప్పటివరకు రివిజన్ జరుగలేదు. ప్రజలపై రిజిస్ట్రేషన్ రుసుం భారం పడకుండా ఉండేందుకు స్టాంప్ డ్యూటీని పెంచలేదు. అయినప్పటికీ రాబడిలో ఏటేటా గణనీయవృద్ధి చోటుచేసుకుంటున్నది. రాష్ట్రంలోని ఇతర రంగాలపై ఆర్థికమాంద్యం ప్రభావం ఉన్నా.. స్థిరాస్తిరంగం మాత్రం ముందుకు దూసుకుపోతున్నది. రాబడిలో వృద్ధిని కనబరుస్తున్నది.రాష్ట్రంలో అన్ని రంగాల్లో జరుగుతున్న స్థిరమైన

మిగతా 4వ పేజీలో



కల్యాణలక్ష్మిలో అవినీతిలేదు

అత్యంత సెక్యూరిటీతో ఆధార్ డాటా • దుర్వినియోగానికి అవకాశమేలేదు

కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం • లోక్‌సభలో ఎంపీ అర్వింద్‌కు షాక్

తెలంగాణ పథకాలను అడ్డుకొనేందుకు అర్వింద్ యత్నాలు: కేకే, నామా విమర్శ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పేదింటి ఆడబిడ్డల పెండ్లికోసం తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో అవినీతి జరిగిందంటూ పార్లమెంట్‌లో చెప్పించే ప్రయత్నం చేసిన బీజేపీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అభాసుపాలయ్యారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో అవినీతి జరుగలేదని, ఆధార్ అనుసంధానమైన ఆ పథకాల్లో భవిష్యత్‌లోనూ అందుకు ఆస్కారం లేదని కేంద్రప్రభుత్వం లిఖితపూర్వక సమాధానం ఇచ్చి.. సొంతపార్టీ ఎంపీ నోరుమూయించింది. 'తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ సంక్షేమపథకాల్లో ఆధార్ మోసాలపై కేంద్రప్రభుత్వం దృష్టి సారించిందా? దీనిపై విచారణ ఏస్థాయిలో

మిగతా 2వ పేజీలో

విత్తనాభివృద్ధికి తెలంగాణ విధానాలు భేష్

ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ ప్రశంస

రాబోయే రోజుల్లో హైదరాబాద్‌లో అంతర్జాతీయ వ్యవసాయ మంత్రుల సమావేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

అంతర్జాతీయ విత్తన భాండాగారంలా రూపుదిద్దుకునే దిశగా విత్తనరంగ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు ప్రశంసనీయమని ఐక్యరాజ్య సమితి ఆహార- వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏవో) అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బుకార్ టిజానీ, ఎఫ్ఏవో విత్తన విభాగం ప్రతినిధి డాక్టర్ చికెలుబా కొనియాడారు. ఇటలీలోని రోమ్‌లో బుకార్ టిజానీ, చికెలుబాతో తెలంగాణ సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్, ఇస్టా వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ కేశవులు బుధవారం సమావేశమయ్యారు. ఇస్టా వైస్‌ప్రెసిడెంట్ హోదాలో తొలిసారి ఎఫ్ఏవోలో అత్యున్నతస్థాయి సమావేశాలకు కేశవులు హాజరయ్యారు. ఈ సమావేశంలో

మిగతా 4వ పేజీలో

చికెన్ ధరలు (వెన్‌కాబ్)	(రూ.)		
ఫారం ధర	72.00	రిటైల్ లైవ్	94.00
డ్రెస్‌డ్	136.00	స్కిన్‌లెస్	155.00

గుడ్ల ధరలు (వందకు)	(రూ.)		
హైదరాబాద్	315.00	రంగారెడ్డి	315.00
మెదక్	315.00	కరీంనగర్	318.00
వరంగల్	318.00	డజన్ ధర	60.00

వాళ్లను ఒకేసారి ఉరితీయాలి

న్యాయపరమైన అవకాశాలను దోషులు వారంలో ఉపయోగించుకోవాలి

5

నిర్భయ కేసులో ఢిల్లీ హైకోర్టు తీర్పు

• శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర

రామాలయ నిర్మాణానికి ట్రస్టు

లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రకటన

- అయోధ్యలోని 67.7 ఎకరాలను ట్రస్టుకు అప్పగిస్తామని వెల్లడి
- ఒక దళితుడు సహా 15 మంది ట్రస్టీలు: అమిత్ షా
- ఢిల్లీలోని గ్రేటర్ కైలాశ్‌లో ట్రస్టు ప్రధాన కార్యాలయం
- సున్నీవక్ఫ్ బోర్డుకు ఐదెకరాలు కేటాయించిన యూపీ ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: అయోధ్యలో రామమందిర నిర్మాణం దిశగా మరో కీలక అడుగు పడింది. సుప్రీంకోర్టు ఆదేశానుసారం రామాలయ నిర్మాణానికి ట్రస్టు ఏర్పాటుచేశామని, దీనిపేరు 'శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం లోక్‌సభలో ప్రకటించారు. 67.7 ఎకరాల భూమిని ట్రస్టుకు అప్పగిస్తామని చెప్పారు. దీనిలో 15 మంది సభ్యులు ఉంటారని, ఇందులో దళిత సామాజిక వర్గం నుంచి ఒకరు ఉంటారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలిపారు. అయోధ్యలో రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదంపై సుప్రీంకోర్టు గత ఏడాది నవంబర్‌లో తుదితీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. మూడు నెలల్లోగా ట్రస్టును ఏర్పాటుచేసి వివాదాస్పద భూమిని అప్పగించాలని కోర్టు ఆదేశించింది. ఈ గడువు ఈ నెల 9వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో కేంద్రం చర్యలు తీసుకున్నది. మరోవైపు ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ట్రస్టు ఏర్పాటు ప్రకటనపై కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) స్పందించింది. ప్రభుత్వ ప్రకటనకు నియమావళి

మిగతా 5వ పేజీలో

దక్షిణమధ్య రైల్వేకు 6846 కోట్లు

- చర్లపల్లి వద్ద శాటిలైట్ టర్మినల్ అభివృద్ధికి రూ.5 కోట్లు
- ఎంఎంటీఎస్ ఫేజ్-2 ప్రాజెక్టుకు రూ.40 కోట్లు
- సికింద్రాబాద్-మహబూబ్‌నగర్ డబ్లింగ్‌కు రూ.185 కోట్లు
- లింగంపేట్ జగిత్యాల-నిజామాబాద్ ప్రాజెక్టుకు రూ.15 కోట్లు
- రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులను వెల్లడించిన ఎస్సీఆర్ జీఎం గజానన్‌మాల్యా

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

కేంద్ర ప్రభుత్వం 2020-21 సంవత్సర బడ్జెట్‌లో దక్షిణ మధ్య రైల్వే (ఎస్సీఆర్)కు రూ.6,846 కోట్ల నిధులు కేటాయించింది. ప్రధానంగా సికింద్రాబాద్-మహబూబ్‌నగర్ డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ.185 కోట్లు, ఎంఎంటీఎస్ ఫేజ్-2 ప్రాజెక్టుకు రూ.40 కోట్లు, లింగంపేట్ జగిత్యాల-నిజామాబాద్ ప్రాజెక్టుకు రూ.15 కోట్లు, చర్లపల్లి స్టేషన్ వద్ద శాటిలైట్ టర్మినల్ అభివృద్ధికి రూ.5 కోట్లు ఇచ్చింది. బడ్జెట్‌లో రైల్వేలకు కేటాయించిన మౌలిక వసతుల కల్పనతోపాటు ఇతర గ్రాంట్లకు సంబంధించిన వివరాలతో కూడిన 'పింక్‌బుక్'ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గజానన్‌మాల్యా సికింద్రాబాద్‌లోని రైల్‌నిలయంలో బుధవారం విడుదలచేశారు. ఈ సందర్భంగా బడ్జెట్‌లో ఎస్సీఆర్‌కు కేటాయించిన నిధుల వివరాలను ఆయన వెల్లడించారు. బడ్జెట్‌లో దక్షిణ మధ్య రైల్వేకు కేటాయింపులు గణనీయంగానే ఉన్నాయని చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే విభాగంలో కొత్త రైలు

మిగతా 4వ పేజీలో

హైదరాబాద్ బిర్యానీయే అత్యుత్తమం

- నీతి ఆయోగ్ సీఈవో ట్వీట్‌కు మంత్రి కేటీఆర్ స్పందన

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ బిర్యానీయే ప్రపంచంలో అత్యుత్తమమని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పారిస్ రెస్టారెంట్‌కు చెందిన తలసేరీ ఫిష్ బిర్యానీని అభివర్ణిస్తూ నీతి ఆయోగ్ సీఈవో అమితాబ్‌కాంత్ చేసిన ట్వీట్‌కు మంత్రి కేటీఆర్ స్పందించారు. 'ప్రపంచంలో ఉత్తమ బిర్యానీగా చెప్పుకునే హక్కులన్నీ హైదరాబాద్‌వే అమితాబ్ జీ. మిగిలినవన్నీ పేలవమైన అనుకరణలే. ఇటీవల యునెస్కో కూడా మా రుచికరమైన ఆహార సంస్కృతిని గుర్తించి 'క్రియేటివ్ సిటీ ఆఫ్ గ్యాస్ట్రోనమీ' బిరుదును ప్రదానం చేసింది' అని ట్వీట్ చేశారు.

ముగ్గురు పిల్లలుంటే 'సహకార' పోటీకి అనర్హులు

- నేటినుంచి నామినేషన్ల దాఖలు
- ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు స్వీకరణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ముగ్గురు పిల్లలున్నవారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ఎన్నికల్లో పోటీచేసేందుకు అనర్హులని సహకార ఎన్నికల అథారిటీ అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 905 ఫ్యాక్స్‌ల పరిధిలోని 11,765 వార్డుల ఎన్నికలకు గురువారం నుంచి శనివారం నామినేషన్లు స్వీకరించనున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నట్టు అధికారులు తెలిపారు. సొసైటీ పరిధిలోని ఏ వార్డు నుంచైనా అభ్యర్థులు పోటీచేయవచ్చని.. వారిని ప్రతిపాదించే వారు బలపరిచేవారు కచ్చితంగా ఆ వార్డులో ఓటర్లు అయి ఉండాలని అధికారులు పేర్కొన్నారు. పోటీచేసే అభ్యర్థులు ప్రత్యక్షంగా ఎన్నికల అధికారికి నామినేషన్ సమర్పించాలని సూచించారు. ఒక అభ్యర్థి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. నామినేషన్ ఫీజు ఎస్సీ, ఎస్టీలకు రూ.500, బీసీలకు రూ. 750, జనరల్ అభ్యర్థులకు రూ.1000గా నిర్ణయించారు.

సికింద్రాబాద్ నుంచి కాకినాడ, తిరుపతికి ప్రత్యేక రైళ్లు

- రద్దీ దృష్ట్యా దక్షిణమధ్య రైల్వే నిర్ణయం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సికింద్రాబాద్ నుంచి ఏపీలోని కాకినాడ, తిరుపతికి ప్రత్యేక రైళ్లు నడుపాలని దక్షిణ మధ్యరైల్వే నిర్ణయించింది. ఈ మార్గాల్లో రద్దీ ఎక్కువ ఉన్న దృష్ట్యా రెండేసి చొప్పున నాలుగు రైళ్లు నడుపనున్నారు. శుక్రవారం రాత్రి 8గంటలకు సికింద్రాబాద్ స్టేషన్‌నుంచి బయలుదేరనున్న రైలు (07001) శనివారం ఉదయం 8.30 గంటలకు కాకినాడకు చేరుకుంటుం ది. 9న రాత్రి 8.50 గంటలకు కాకినాడ స్టేషన్ నుంచి బయలుదేరే రైలు (07002) మరుసటి రోజు ఉదయం 8.50 గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకుంటుంది. నల్లగొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, భీమవరం, నిడుదవోలు, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్ల లోనూ ఈ రైళ్లను నిలుపుతారు. శుక్రవారం సికింద్రాబాద్ స్టేషన్ నుంచి తిరుపతికి బయలుదేరనున్న రైలు (07429) మరుసటిరోజు ఉదయం 8.25 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. 9న సాయంత్రం ఐదింటికి తిరుపతి నుంచి బయలుదేరే రైలు (07430) మరుసటిరోజు ఉదయం 5.55 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది. ప్రత్యేక రైళ్లను మార్గమధ్యంలోని నల్లగొండ, మిర్యాలగూడ, గుంటూరు, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో నిలుపుతామని అధికారులు చెప్పారు.

అప్పులిచ్చేస్థాయికి ఎదగాలి

జేబీఎస్- ఎంజీబీఎస్ మెట్రోరైలు ప్రారంభోత్సవ ఏర్పాట్లపై బుధవారం ప్రగతిభవన్‌లో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి కే తారకరామారావు. చిత్రంలో తలసాని శ్రీనివాస్‌యాదవ్, జీహెచ్‌ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

రెండో అతిపెద్ద మెట్రో మనదే

- మెట్రో మైలురాళ్లు, అవార్డులు ప్రజలకు తెలియజేయాలి
- మూడో కారిడార్ ప్రారంభోత్సవంపై సమీక్షలో మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ మెట్రో రైలు ప్రపంచంలోనే అతిపెద్ద పబ్లిక్, ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) ప్రాజెక్టు అని, దీని నిర్మాణంలో అందుకున్న మైలురాళ్లు, అవార్డులు వంటి అంశాలను ప్రజలకు తెలియజేయాలని పురపాలక, ఐటీశాఖల మంత్రి కే తారకరామారావు పేర్కొన్నారు. శుక్రవారం మూడో కారిడార్‌లోని జేబీఎస్- ఎంజీబీఎస్ మెట్రోరైలు మార్గాన్ని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై మంత్రి కేటీఆర్ బుధవారం ప్రగతి భవన్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జేబీఎస్-ఎంజీబీఎస్ మార్గంలో మెట్రో రైలు ప్రారంభోత్సవంలో కారిడార్ పరిధిలోని ప్రజాప్రతినిధులతోపాటు నగర ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యే అవకాశమున్నందున కార్యక్రమం సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మెట్రో అధికారులను ఆదేశించారు. మూడో కారిడార్ ప్రారంభంతో దేశంలోనే హైదరాబాద్ మెట్రో రైలు రెండో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా అవతరిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర వివరాలు, ప్రస్తుతం మెట్రో రైలు ద్వారా ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని మెట్రో అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, జీహెచ్ ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, హైదరాబాద్ మెట్రో రైలు, జీహెచ్‌ఎంసీ, పురపాలక శాఖ అధికారులు, నగర పోలీసు కమిషనర్, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

- సీఎం కేసీఆర్ ఫలాలతో ఆర్థిక పరిపుష్టి సాధించాలి
- చింతమడకవాసులకు మంత్రి హరీశ్‌రావు పిలుపు
- లబ్ధిదారులకు 133 వాహనాలు అందజేత
- 58 మంది పౌల్ట్రీ రైతులకు చెక్కుల పంపిణీ

బుధవారం సిద్దిపేట జిల్లా చింతమడకలో వాహనాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు.. లబ్ధిదారుడికి ట్రాక్టర్ తాళం అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ: ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన అభివృద్ధి ఫలాలను సద్వినియోగం చేసుకొని చింతమడక ప్రజలు అప్పులిచ్చే స్థాయికి చేరాలని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆకాంక్షించారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలంలోని సీఎం కేసీఆర్ స్వగ్రామం చింతమడకతో పాటు మాచాపూర్, సీతారాంపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 23 కార్లు, 31 ట్రాక్టర్లు, 22 జేసీబీ యంత్రాలు, 32 హార్వెస్టర్లు, 1 డీసీఎం, 23 గూడ్స్ క్యారియర్ ఆటోలు, 1 మినీ టాక్సీ మొత్తం 133 వాహనాలను పంపిణీ చేశారు. భూములు కొనుగోలుచేసిన వారికి, 58 మంది పౌల్ట్రీ రైతులకు చెక్కులను జేసీ పద్మాకర్, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాలకిషన్‌రావు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి హరీశ్‌రావు మాట్లాడుతూ.. నాడు డ్రైవర్లుగా పనిచేసిన వారు నేడు ఓనర్లయ్యారని, వాహనాలను భద్రంగా కాపాడుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడుపొద్దని కోరారు. ఈ వాహనాలను ఉపయోగించుకొని ఆర్థికంగా వృద్ధిచెందాలని అన్నారు. చింతమడకతోపాటు మధిర గ్రామాల ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. నాలుగైదు రోజుల్లో ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని, అధికారులకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించి ఇండ్లను ఖాళీ చేస్తే వాసకాలం నాటికి ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. సొంతగా ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం అందించే సహాయాన్ని మూడు దశల్లో అందజేస్తామన్నారు. ఇప్పటికే మూడు గ్రామాల్లో పాడి గేదెలను ఇచ్చామన్నారు. త్వరలోనే చింతమడకలో పాల శీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. గ్రామంలో రూ.2.50 కోట్లతో శివాలయాన్ని నిర్మిస్తామన్నారు.

పొన్నాలలో 24 డబుల్ బెడ్‌రూం ఇండ్ల గృహప్రవేశాలు

సిద్దిపేట అర్బన్ మండలంలోని పొన్నాలలో 24 డబుల్ బెడ్‌రూం ఇండ్లలో లబ్ధిదారులతో మంత్రి హరీశ్‌రావు గృహప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ప్రతి పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇల్లు ఉండాలన్న సంకల్పంతో ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఇప్పటికే దశలవారీగా లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందిస్తున్నామన్నారు. దేశంలోనే రూ.5 లక్షలతో డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు అమ్మినా.. కొన్నా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రేపు రాష్ట్రంలో వానలు

- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్/సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక నుంచి తూర్పు విదర్భ వరకు ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక మరాఠ్వాడ ప్రాంతాలమీదుగా సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తువరకు ఉపరితలద్రోణి కొనసాగుతున్నది. దీనిప్రభావంతో శుక్రవారం రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో మోస్తరు వానలు కురిసే అవకాశమున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి రాజారావు తెలిపారు. మరోవైపు ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్న వేడిగాలుల ప్రభావంతో హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు సాధారణస్థాయిదాటి నమోదవుతున్నాయి. బుధవారం హైదరాబాద్‌లో 32.7 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత, 19.8డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత, గాలిలో తేమ 38శాతంగా నమోదైనట్టు అధికారులు చెప్పారు.

ముహూర్తం

సూర్యోదయం: 6.48 గంటలకు

సూర్యాస్తమయం: 6.06 గంటలకు

వికారినామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు, మాఘమాసం, శుక్లపక్షం ద్వాదశి రాత్రి 8.23 వరకు, తదుపరి త్రయోదశి, నక్షత్రం: ఆరుద్ర రాత్రి 1.22 వరకు, తదుపరి పునర్వసు, అమృతఘడియలు: మధ్యాహ్నం 3.37 నుంచి సాయంత్రం 5.11 వరకు, రాహుకాలం: మధ్యాహ్నం 1.52 నుంచి 3.17 వరకు, దుర్ముహూర్తం: మధ్యాహ్నం 3.05 నుంచి 4.36 వరకు, వర్జ్యం: ఉదయం 10.10 నుంచి 11.44 వరకు.

స్పైసెస్‌బోర్డు ఆఫీసుతో ఒరిగేదేమీలేదు

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్, నమస్తే తెలంగాణ ప్రతినిధి: నిజామాబాద్‌లో స్పైసెస్‌బోర్డు కార్యాలయం ఏర్పాటుతో పసుపు రైతులకు ఒరిగేదేమీలేదని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బోర్డు ఉన్న కేరళలోనే పసుపు రైతుకు దక్కని మద్దతు ధర.. నిజామాబాద్‌లో ప్రాంతీయ కార్యాలయం పెడితే ఇక్కడి రైతులకు దక్కుతుందా ?అని ప్రశ్నించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వరంగల్, గుంటూరులో 20 ఏండ్లుగా ప్రాంతీయ కార్యాలయాలు కొనసాగుతున్నా పసుపు రైతుకు రూ.15 వేల మద్దతు ధర ఎందుకు దక్కడం లేదని నిలదీశారు. ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటుకానంతవరకు పసుపు రైతుకు మేలు జరుగదని, ఈ ప్రాంతీయ కార్యాలయాల చరిత్రే చెప్తున్నదని అన్నారు. ఎంపీ అర్వింద్ ఐదురోజుల్లో పసుపుబోర్డు తెస్తానంటూ ఎన్నికల సమయంలో బాండ్‌పేపర్ రాసిచ్చారని గుర్తుచేసిన మంత్రి.. చివరకు ఆయన రైతులకు ప్రయోజనం లేని స్పైసెస్‌బోర్డు రీజినల్ ఆఫీస్‌ను మాత్రమే తెచ్చారని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధిగా, రాష్ట్ర మంత్రిగా, టీఆర్ఎస్ పార్టీ తరపున కేంద్రం పసుపుబోర్డు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నానన్నారు.

బీజేపీవి మాయమాటలు

- పసుపుబోర్డే ఆమోదయోగ్యం
- ఎంపీ అర్వింద్‌కు పసుపు ఎలా పండుతుందో కూడా తెలియదు: ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి విమర్శ



పసుపుబోర్డు విషయంలో ఎన్నికలకు ముందు అర్వింద్ రాసిచ్చిన బాండ్‌ను చూపుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నిజామాబాద్‌లో పసుపుబోర్డు ఏర్పాటుపై కేంద్రం, ఎంపీ అర్వింద్ మాయమాటలు చెప్తున్నారని.. వారి మాటలను రైతులు నమ్మబోరని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే ఏ జీవన్‌రెడ్డి అన్నారు. రైతులు పసుపు బోర్డు కావాలని డిమాండ్ చేస్తుంటే.. దానిని ఇవ్వకుండా కేంద్రప్రభుత్వం సుగంధ ద్రవ్యాలబోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రకటించిందని.. ఇలాంటి రీజినల్ ఆఫీసులు ఇప్పటికే చాలా ఉన్నాయని, వాటితో రైతులకు ఏమాత్రం ప్రయోజనం లేదని తెలిపారు. బుధవారం తెలంగాణభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీగా గెలిస్తే ఐదురోజుల్లో పసుపు బోర్డు తెస్తానన్న అర్వింద్ తన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్‌చేశారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటుచేయాలని 1986 నుంచి కోరుతున్నారని.. తాను ఎమ్మెల్యే కాకముందే రైతుల ఆధ్వర్యంలో పాదయాత్ర చేశానని తెలిపారు. ఇలాంటి ప్రాంతీయకార్యాలయాన్ని ఏర్పాటుచేస్తామని 2018 లోనే తమను కలిసిన టీఆర్ఎస్ ప్రతినిధులకు కేంద్రం హామీ ఇచ్చిందని.. రాష్ట్రప్రభుత్వం భూమి కూడా కేటాయించిందని.. తాజాగా దానిపై ఇప్పుడు ప్రకటన చేశారని వివరించారు. ఇప్పుడు మంజూరైన కార్యాలయానికి రూ.15వేలు మించి ఖర్చు చేసే అధికారం లేదని తెలిపారు. అదనంగా రూ.వెయ్యి ఎక్కువ ఖర్చైనా ఢిల్లీ నుంచి అనుమతి తీసుకోవాల్సిందేనని చెప్పారు. ఈ విషయంలో రైతులకు తొందరలోనే వాస్తవాలు అర్థమవుతాయన్నారు. కవిత ఎంపీగా ఉన్న సమయంలో పసుపు బోర్డు కోసం ఎక్కని గడప లేదు.. మొక్కని దేవుడు లేడని, పలురాష్ట్రాల సీఎంలను కలిసి లేఖలు తీసుకున్నారని, నాటి కేంద్రమంత్రులు, ప్రధాని నరేంద్రమోదీని కూడా కలిసి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినట్టు జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

రాంమాధవ్ ట్వీట్ హాస్యాస్పదం

పసుపు బోర్డుపై బీజేపీ నేత రాంమాధవ్ మాయమాటలు చెప్తున్నారని, తామే తెచ్చామంటూ ట్వీట్ చేయడం హాస్యాస్పదంగా ఉన్నదని జీవన్‌రెడ్డి అన్నారు. పసుపుబోర్డు కోసం మాజీ ఎంపీ కవిత పార్లమెంటులో ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టారన్నారు. ఆ బిల్లులోని అంశాల ప్రకారం బోర్డు వస్తేనే అంగీకరిస్తామని చెప్పారు. బోర్డు ఏర్పాటు కేంద్ర పరిధిలోనిదని, అదే రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోదైతే కేసీఆర్ ఎప్పుడో ఏర్పాటుచేసేవారని జీవన్‌రెడ్డి తెలిపారు. ఎంపీ అర్వింద్ పసుపును భూమిలో పండిస్తారా.. అంతరిక్షంలో పండిస్తారా? అనే అనుమానంలో ఉన్నారని, 2019 ముందువరకు ఆయనకు పసుపు తెలుసా? ఎప్పుడైనా రైతులతో కలిసి ఉద్యమంలో పాల్గొన్నారా? అని ప్రశ్నించారు. ఎంపీ అర్వింద్ పసుపు బోర్డు సాధించాకే ఢిల్లీ నుంచి నిజామాబాద్‌లో అడుగుపెట్టాలని రైతాంగం డిమాండ్ చేస్తున్నదన్నారు. పసుపు బోర్డు కోసం ఢిల్లీకి పాదయాత్ర చేయడానికైనా తాను సిద్ధమని జీవన్‌రెడ్డి తెలిపారు.

మాజీ ఎంపీ కవిత పోరాట ఫలితమే..

- ఎంపీ బండా ప్రకాశ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నిజామాబాద్‌లో పసుపు బోర్డు పెట్టాలని మాజీ ఎంపీ కవిత చేసిన పోరాటం ఫలితంగానే.. కేంద్రం సుగంధ ద్రవ్యాల బోర్డు ప్రాంతీయకేంద్రాన్ని మంజూరు చేసిందని రాజ్యసభ సభ్యుడు బండా ప్రకాశ్ తెలిపారు. బుధవారం పార్లమెంట్ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. వరంగల్‌లో ఉన్న ప్రాంతీయ కార్యాలయాన్ని తరలించవద్దని కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్‌ను కోరామన్నారు. ఈ మేరకు ఆయన లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారన్నారు.

ఎంపీ అర్వింద్ రాజీనామా చేయాలి

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల, నమస్తే తెలంగాణ: రైతుల చిరకాల కోరిక పసుపు బోర్డు తీసుకురాని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ రాజీనామా చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్‌చేశారు. బుధవారం జగిత్యాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంపీగా గెలిస్తే పసుపు బోర్డు వస్తుందని ధర్మపురి అర్వింద్‌ను ప్రజలు గెలిపించారని, మున్సిపల్ ఎన్నికలకు ముందు పసుపుబోర్డు వచ్చిందంటూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారంచేశారని అన్నారు. ప్రస్తుతం కేంద్రం పసుపుబోర్డుకు బదులు సుగంధ ద్రవ్యాల బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రకటించడంలో అంతర్యమేమిటో వారికే తెలియాలని విమర్శించారు. నిజామాబాద్, జగిత్యాల జిల్లాల రైతులు ఉద్యమం చేసింది పసుపుబోర్డు కోసమే తప్ప.. ఈ ప్రాంతీయ కార్యాలయం కోసం కాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అర్వింద్ బాండ్ పేపర్ రాసిచ్చారని, పసుపు బోర్డుపై రైతుల ఆధ్వర్యంలో త్వరలో ఉద్యమం ప్రారంభిస్తామని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

బుధవారం పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడుతున్న టీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వరరావు. చిత్రంలో ఎంపీలు కే కేశవరావు, సంతోష్‌కుమార్, రంజిత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, బడుగుల లింగయ్యయాదవ్, వెంకటేశ్ నేతకాని, బండా ప్రకాశ్ కూడా ఉన్నారు.

కల్యాణలక్ష్మిలో అవినీతిలేదు

మొదటిపేజీ తరువాయి...

ఉన్నది? అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి? ఆధార్ డాటాను దుర్వినియోగం చేయకుండా ఉండటానికి కేంద్రం ఏ చర్యలు తీసుకుంటున్నది?' అంటూ బుధవారం లోక్‌సభలో ఎంపీ అర్వింద్ కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్రంలో తమ ప్రభుత్వం ఉన్నది కాబట్టి ఈ పథకాల్లో అవినీతి జరిగిందంటూ తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమాధానం వస్తుందని ఆశించే ఈ ప్రశ్న వేసినట్టు తెలుస్తున్నది. అయితే, కేంద్రం నుంచి వచ్చిన సమాధానంతో అర్వింద్‌కు దిమ్మతిరిగిపోయింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో ఎలాంటి అవకతవకలు జరుగలేదని కేంద్ర టెలికమ్యూనికేషన్లు, ఐటీశాఖల మంత్రి రవిశంకర్‌ప్రసాద్ లోక్‌సభకు లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. భవిష్యత్‌లో కూడా అవకతవకలు జరుగుతాయని అనుకోవడం లేదని పేర్కొన్నారు. ఆధార్ డాటాను కేంద్రం పకడ్బందీగా డిజైన్ చేసిందని, మల్టీ లేయర్ సెక్యూరిటీ విధానాలతో రూపొందించిందని తెలిపారు. ఆధార్‌కార్డు వ్యవస్థకు డాటా సెక్యూరిటీ ఇవ్వడంతోపాటు ప్రజల వ్యక్తిగత వివరాలను కూడా సంరక్షిస్తున్నట్టు చెప్పారు. ఇందుకు సంబంధించి పలువిధానాలు, మార్గదర్శకాలను రూపొందించామన్నారు. కేంద్రం ఆధార్ సెంటర్ల ద్వారా ఆధార్‌కార్డు వ్యవస్థను ఎప్పటికప్పుడు నియంత్రిస్తుంటుందని, యూఐడీఏఐ ఆధార్ డాటా ఏ సందర్భంలోనైనా పూర్తిస్థాయిలో భద్రత కలిగి ఉన్నదని తన సమాధానంలో కేంద్ర మంత్రి వివరించారు. భవిష్యత్‌లో దీనిని మరింత బలోపేతం చేయడానికి క్రమం తప్పకుండా సెక్యూరిటీ ఆడిట్లు నిర్వహిస్తామన్నారు. దీనికి ఐఎస్‌వో 27001-2013 సర్టిఫికెట్ కూడా వచ్చిందని, ఎవరైనా ఆధార్ చట్టాలను ఉల్లంఘిస్తే కఠినంగా శిక్షించడంతో పాటు భారీస్థాయిలో జరిమానాలు విధిస్తారని తెలిపారు.

మొదట్నుంచీ అక్కసే..

కేంద్రం సమాధానంతో ఎంపీ అర్వింద్‌కు గట్టి షాక్ తగిలినట్టయింది. ఆయన మొదట్నుంచీ తెలంగాణ ప్రభుత్వాన్ని, టీఆర్ఎస్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతోనే ఉన్నారని, లోక్‌సభలో తనకు అనుకూలంగా సమాధానం వస్తుందని ఊహించారని.. కానీ, కేంద్రం ఇచ్చిన సమాధానంతో కంగుతిన్నాడని టీఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న సొంతపార్టీ ద్వారా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అడ్డుకోవాలని యత్నించి.. బొక్కబోర్లాపడ్డారని ఎద్దేవాచేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో తాను గెలిచిన వెంటనే పసుపుబోర్డు తెస్తానని రైతులకు బాండ్ పేపర్ రాసిచ్చిన అర్వింద్.. గెలిచి పదినెలలు కావస్తున్నా పసుపుబోర్డు ఊసేలేదని.. రైతులు నిలదీయడంతో పూటకోమాట మాట్లాడిన ఆయన ఇప్పుడు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుతో సరిపెట్టుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. సొంత పార్టీ అధికారంలో ఉన్నా బోర్డు తేలేక చేతులెత్తేసి.. తెలంగాణ ప్రభుత్వంపై, టీఆర్ఎస్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు.

సంక్షేమపథకాలను అడ్డుకొనేందుకే యత్నం: నామా

రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని బీజేపీ ఎంపీ అర్వింద్ ప్రయత్నిస్తున్నారని టీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వరరావు విమర్శించారు. బుధవారం లోక్‌సభ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంక్షేమ పథకాల అమలులో అవినీతికి ఆస్కారం లేకుండా సాంకేతికతను ఉపయోగించి ఆధార్ లింక్ చేశామన్నారు. పేదింటి ఆడపిల్లలకు అండగా నిలిచేందుకు సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెడితే.. అవినీతి జరిగిందంటూ వాటిని ఆపివేయాలనే దురుద్దేశంతోనే అర్వింద్ లోక్‌సభలో ప్రశ్న అడిగారని ఆరోపించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ జనం మెచ్చిన పథకాలని నామా చెప్పారు. పేదలకోసం అమలుచేస్తున్న పథకాలను అడ్డుకోవాలనే చూస్తే.. వారి ఉసురు తగులుతుందని పేర్కొన్నారు. పసుపు బోర్డు కోసం మాజీ ఎంపీ కవిత 16వ లోక్‌సభలో ఎంతో పోరాడారని నామానాగేశ్వరరావు అన్నారు. పార్లమెంట్ కమిటీలు, సమావేశాల్లో ఎన్నోసార్లు ఈ అంశాన్ని లేవనెత్తారని చెప్పారు. నిజామాబాద్‌లో ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటుచేస్తున్నట్టు కేంద్రం చేసిన ప్రకటన ఆ పోరాటాల ఫలితమే అన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లపై పర్యవేక్షణ వ్యవస్థ: కేకే

కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లకు అద్భుతమైన పర్యవేక్షణ వ్యవస్థ వివిధస్థాయిల్లో ఉన్నదని టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు అన్నారు. బుధవారం పార్లమెంట్ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అవినీతికి ఆస్కారం లేకుండా ఉండేందుకు పథకాలను ఆధార్‌కు లింక్‌చేసి అమలుచేస్తున్నదన్నారు. ఈ పథకాల ద్వారా నిజమైన పేదవారికి లబ్ధి పొందాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ఇలాంటి వాటిని అడ్డుకోవడం మంచిదికాదని హితవుపలికారు. కేంద్రప్రన్నుల్లో వాటాను జనాభా ప్రాతిపదికన 42 నుంచి 41 శాతానికి తగ్గించడం తెలంగాణకు నష్టమేనని చెప్పారు. స్పైసెస్ బోర్డు కార్యాలయంపై పీయూష్‌గోయల్ మంగళవారం చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని.. అయితే ఆ కార్యాలయాన్ని వరంగల్ నుంచి తరలిస్తే హామీ పూర్తికాదని, దాన్ని తాము కోరుకోవడం లేదని చెప్పారు.

లోకం పోకడ

ఇండ్లు కట్టిస్తాం అంతేగానీ, నన్ను మీ ఇంటివానిగా చేసుకోవడం కుదరదమ్మా!

హైదరాబాద్ మోస్ట్ డైనమిక్ సిటీ

- జేఎల్ఎల్ నివేదికే దీనికి రుజువు
- లోక్‌సభలో టీఆర్ఎస్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

**హైదరాబాద్, నమస్త

బుధవారం రాత్రి భక్తులతో కిక్కిరిసిన గద్దెల ప్రాంతం

బుధవారం భక్తులతో జనసంద్రమైన మేడారంలోని జంపన్న వాగు ప్రాంతం

భక్తజన పరవళ్లు

జనంలోకి కన్నెపల్లి వెన్నెలమ్మ.. గద్దెకుచేరిన సారలమ్మ ■ కొలువైన పగిడిద్దరాజు, గోవిందరాజులు

స్వాగతం పలికిన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్ ■ జాతరలో తొలిఘట్టం పూర్తి.. నేడు సమ్మక్క రాక

మేడారం నుంచి వరంగల్ ప్రధాన ప్రతినిధి/ములుగు జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ: మేడారం జాతరలో తొలి అంకం సారలమ్మ తల్లి గద్దెకుచేరడంతో మొదలైంది. జంపన్న వాగు భక్తజన సందోహంతో పరవళ్లు తొక్కిం ది. బుధవారం రాత్రి కన్నెపల్లి నుంచి సార లమ్మ మేడా రం గద్దెకు చేరుకోవడంతో జాతరలో తొలిఘట్టం పూర్తయింది. మరోవైపు పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవింద రాజు తరలివచ్చి మేడారం గుడి వద్ద సారలమ్మకు స్వాగతం పలికారు. ముగ్గురు దేవతల రాకతో జాతర ప్రాంతం సంబురంతో తొణికిసలాడింది. వనదేవతల దర్శనానికి జనం ప్రవాహంలా తర లివచ్చారు. రెండేండ్ల తర్వాత సారలమ్మ గద్దెకు చేరుకోవడంతో ఒక్కసారిగా భక్తకోటి పరవశిం చిపోయింది. వనమంతా జనమై తల్లికి నమస్కరించింది. గురువారం తల్లి సమ్మక్కను చిలుకలగుట్ట నుంచి గద్దెపైకి స్వాగతించేందుకు మేడారం ఒళ్లంతా కండ్లు చేసుకొని ఎదురు చూస్తున్నది.

సారలమ్మ గద్దెకు చేరిందిలా..

తెల్లవారుజాము నుంచే సారలమ్మ రాక కోసం కన్నెపల్లికి భక్తజన ప్రవాహం మొదలైంది. సారలమ్మను తోడ్కొని వచ్చే ప్రధాన వడ్డె (పూజారి) కాక సారయ్య సహా అయ నను అనుసరించే ఇతర వడ్డెలు గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అదే సమయంలో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీ, కోయ గిరిజనుల పూజలతో కన్నెపల్లి మార్మోగింది. అనంతరం కన్నెపల్లి నుంచి 16 మంది ఆడబిడ్డలు సంప్రదాయం ప్రకారం డోలీ విన్యాసాలతో తరలివచ్చి సమ్మక్క– సారలమ్మ కొలు వుదీరే గద్దెలపై ముగ్గులు పెట్టి కంకవనానికి కంకణాలు కట్టారు. మధ్యాహ్నం 3 గంటల నుంచే కన్నెపల్లి సార లమ్మ గుడి వద్ద డోలీ విన్యాసాలు, తుడుం దెబ్బ, ఆది వాసీ విద్యార్థి పరిషత్, సారలమ్మ యువజన సంఘం బృందాల సారథ్యంలో కళాబృందాల ధూంధాం నాలుగు గంటలపాటు సాగింది. సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య సహా ఇతర పూజారులు సారలమ్మ గుడిలో ఆచార సంప్రదాయాలను ఆచరించారు. సాయంత్రం 6.50 గంటలకు జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికా రులు కన్నెపల్లి సారలమ్మను గుడి నుంచి తోడ్కొని మేడా రంలోని గద్దెకు బయలుదేరారు. కన్నెపల్లిలో ఇల్లిల్లూ తమ ఇంటి ఆడబిడ్డకు నీళ్లారగించి, చీరె సారె పెట్టి, కొబ్బ రికాయలు కొడుతూ మంగళహారతులు పట్టారు. సారల మ్మను కన్నెపల్లి ఊరు రాత్రి 7.27 గంటలకు సాగనం పింది. 7.50 గంటలకు అమ్మవారు జంపన్న వాగుకు చేరుకున్నారు. జంపన్న తన అక్క సారలమ్మ కాళ్లుకడిగి (జంపన్నవాగు మీద జంట వంతెనలున్నా సంప్రదాయం ప్రకారం వాగులోంచే సారలమ్మను తీసుకురావడం ఆన వాయితీ) మేడారానికి సాగనంపారు. జంపన్నవాగు నుంచి బయలుదేరిన సారలమ్మ అప్పటికే పూనుగొండ్ల నుంచి వచ్చిన పగిడిద్దరాజు, కొండాయి నుంచి వచ్చిన గోవిందరాజుల వడ్డెలు మేడారంలోని సమ్మక్క గుడిలో సారలమ్మకు ఘనస్వాగతం పలికారు. అక్కడ ముగ్గురు దేవతల ప్రతినిధులు వారివారి సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజలుచేశారు. డోలీ విన్యాసాలు, కొమ్ముబూర లతో మేడారం మార్మోగింది. ప్రత్యేక పూజలు ముగిసిన తర్వాత ముగ్గురు కలిసి మేడారం గద్దెల ప్రాంగణానికి బయలుదేరారు. సరిగ్గా అర్ధరాత్రి 12.23 గంటలకు సార లమ్మను గద్దెపై ప్రతిష్ఠించారు. పగిడిద్దరాజు, గోవిందరా జులు కూడా వారివారి గద్దెలపై ఆసీనులయ్యారు. సారల మ్మకు మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్ స్వాగతం పలికారు. అంతకుముందు సారలమ్మ రాక విష యంలో ఆదివాసి సంప్రదాయాలకు విఘాతం కలిగిం దని, పూజాక్రతువుల విషయంలో తమకు అవమానం జరిగిందని, అందుకు పోలీసుల అత్యుత్సాహమే కారణ మని పూజారులు కొద్దిసేపు అలకబూనారు. మరోవైపు పగిడిద్దరాజు రాక కూడా ఆలస్యమైంది. సారలమ్మ మేడా రానికి బయలుదేరిందన్న సమాచారం తెలియగానే జాతర ప్రాంగణం నుంచి భక్తులు తండోపతండాలుగా కన్నెపల్లికి పరుగులు తీశారు. కన్నెపల్లి నుంచి మేడారానికి దాదాపు మూడు కిలోమీటర్ల పొడవునా దారికి ఇరువై పులా భక్తులు పోటెత్తారు. శివసత్తుల పూనకాలతో జాతర మార్మోగింది. ఎదురుకోళ్లు సమర్పిస్తూ ఒడిబియ్యం చల్లుతూ, కొబ్బరికాయలు కొడుతూ భక్తులు సారలమ్మకు నీరాజనం పలికారు. తుడుందెబ్బ సహా పలు ఆదివాసీ సంఘాలు త్రివలయ విధానంతో సారలమ్మకు రక్షణగా నిలిచారు. పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేశారు.

కన్నెపల్లిలోని గుడి నుంచి సారలమ్మను మేడారంలోని గద్దెకు చేర్చేందుకు బయలుదేరిన వడ్డెలు

సమ్మక్క గద్దెకు మొక్కుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నేడు చిలుకలగుట్ట నుంచి సమ్మక్క రాక

జాతరలో అత్యంత కీలక ఘట్టం సమ్మక్క రాక. గురు వారం చిలుకలగుట్ట నుంచి సమ్మక్క తల్లి దిగివచ్చి గద్దెపై ఆసీనురాలై భక్తుల మొక్కులు అందుకోనున్నారు. సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య సమ్మక్క తల్లిని గద్దెలపై ప్రతిష్ఠించనున్నారు.

మంత్రులు, అధికారుల పర్యవేక్షణ

మేడారం జాతరకు వీఐపీలు తరలివచ్చారు. మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే సీతక్క జాత రలోనే ఉంటూ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే హరిప్రియ, ఏపీలోని పోల వరం ఎమ్మెల్యే బాలరాజు వన దేవతలను దర్శించుకొ న్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, డీజీపీ మహేందర్‌రెడ్డి ఏర్పాట్లపై సమీక్షించారు.

వైద్య సేవలపై మంత్రి ఈటల ఆరా

జాతరకు వస్తున్న భక్తులకు వైద్య సేవలు అందించేం దుకు ప్రత్యేక ఏర్పాట్లుచేశారు. భక్తులకు కల్పిస్తున్న వైద్య సేవలపై వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ ఆరా తీశారు. జాతర వద్ద వైద్య సేవలను పర్యవేక్షిస్తున్న ప్రజా రోగ్యశాఖ డైరెక్టర్ శ్రీనివాసరావుతో మాట్లాడారు.

భక్తులకు శుభాకాంక్షలు

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మేడారం జాతరను పురస్కరించుకొని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ట్విట్టర్ వేదికగా ఆయన సందేశాన్ని తెలియజేశారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, ఆదివాసీ కుంభమేళాగా ప్రఖ్యాతి గాంచిందని పేర్కొన్నారు. రెండేండ్లకోసారి ములుగు జిల్లా మేడారంలో జరిగే సమ్మక్క, సారలమ్మ జాతర బుధవారం ప్రారంభమవుతున్న సందర్భంగా తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

'మేడారం' విశిష్టత విశ్వవ్యాప్తం

- 'వికీ లవ్స్ జానపదాలు' పేరుతో ఫొటోల చిత్రీకరణపై పోటీ
- విజేతలకు నగదు బహుమతులు
- ఫిబ్రవరి 29 వరకు ఫొటోలు పంపేందుకు గడువు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఆసియా లోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం జాతర విశిష్టతను ప్రపంచానికి తెలియజేసేందుకు వికీమీడియా కృషిచేస్తు న్నది. ఇందులో భాగంగా మేడారం జాతర ఫొటోల చిత్రీకరణపై 'వికీ లవ్స్ జానప దాలు' పేరుతో పోటీ నిర్వహిస్తున్నది. పోటీల్లో పాల్గొనాలనుకొనేవారు ఫిబ్రవరి 29లోగా ఫొటోలు పంపించాలని వికీమీ డియా అనుబంధసంస్థ 'తెలుగువికీ' పిలు పునిచ్చింది. ప్రతి ఏడాది ఫిబ్రవరిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీల్లో ఉత్తమ చిత్రాలు, వీడియోలు పంపించినవారికి నగదు బహుమతులు అందజేయనున్నారు. మొదటి బహుమతిగా రూ.28 వేలు, రెండో బహుమతిగా రూ. 21 వేలు, మూడో బహు మతిగా రూ. 7 వేలు, మొదటి 15 మందికి ప్రోత్సాహక బహుమతులుగా రూ. 700, మొదటి 500 అప్‌లోడర్లకు వికీ లవ్స్ పోస్ట్ కార్డులు, తెలుగు వికీపీడియా టీ–షర్టులు, ధ్రువపత్రాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 14న విజేతలను ప్రకటిస్తారు.

మేడారం జాతరలో గద్దెల ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్

బుధవారం అర్ధరాత్రి పగిడిద్ద రాజును ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

[A HISTORICAL VICTORY]
IN CA Results Declared on FEB 3rd 2020
All India Rank 18 K. AKHILA HT NO:636880
All India Rank 28 B. ERESH HT NO:134268
All India Rank 34 CH. ANURADHA HT NO:138563
All India Rank 35 G. SUNIL HT NO:632693
All India Rank 38 R. THARUN NAIDU HT NO:133791
All India Rank 40 R. ANUSHA HT NO:134588
All India Rank 41 SH. ISMAIL HT NO:133209
All India Rank 43 K. VENKATA SAI HT NO:133884
All India Rank 43 P. PRAMANTH HT NO:134320
All India Rank 45 T. HARI KRISHNA HT NO:133666
All India Rank 45 P. PRANATHI REDDY HT NO:138707
All India Rank 49 D. VINAY HT NO:134419
All India Rank 49 G. VISWANATH HT NO:134456
All India Rank 50 J. REDDY BHAVANI HT NO:133438
All India Rank 50 K. HARI PRIYA HT NO:133401
All India Rank 50 K. HARSHA VARDHAN HT NO:134209
All India Rank 50 M. TRIVENI HT NO:134251
All India Rank 50 B. GANGADHAR REDDY HT NO:133335
CA FOUNDATION, CA INTER, CA IPCC & CA FINAL ADMISSIONS FOR MAY 2020 & NOV 2020 EXAMS ARE GOING ON
MASTER MINDS
CA • CMA • CS • MEC • CEC
Ameerpet | Dilshukhnagar | L.B. Nagar
Vanasthalipuram | Nizampet 'X' road
Dilshukhnagar, L.B. Nagar, Ameerpet, Nizampet 'X' Road, Vanasthalipuram.
CELL : 92487 333 61/62
ఈ ప్రకటనలో ఏవైనా ముద్రణాదోషాలుంటే సవ్యాదయంతో మార్చుకోగలరు. తీసుకురాగలరు.

కేసీఆర్ కిట్ల పంపిణీకి రూ.105.13 కోట్లు విడుదల

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి పథకం కింద ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కేసీఆర్ కిట్ల పంపిణీకి రూ.105.13 కోట్లను విడుదలచేసింది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏ శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. 2019–20 బడ్జెట్‌లో అమ్మఒడికి రూ.420.50 కోట్లు కేటాయించగా.. ఇప్పటికే రూ.315.37 కోట్లు మంజూరుచేశారు. మిగిలిన రూ.105.13 కోట్ల నిధులను ఇప్పుడు విడుదలచేశారు.

నేడే హాజీపూర్ కేసులో కోర్టు తీర్పు

రామగిరి: యాదాద్రి భువనగిరి జిల్లా హాజీపూర్‌లో జరిగిన వరుస హత్యల కేసులో గురువారం నల్లగొండ జిల్లాకోర్టు తీర్పు వెలువడనున్నది. ప్రధాన నిందితుడైన మర్రి శ్రీనివాసరెడ్డికి శిక్ష ఖరారు కానున్నది.

ఏఐసీటీఈ నిబంధనల విడుదల

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) అనుమతుల ప్రక్రియకు నిబంధనలను బుధవారం విడుదలచేసింది. జాతీయ ప్రణాళిక ప్రకారం ఇప్పటికే ఉన్న ఇన్‌స్టిట్యూట్లలోని ఎమర్జింగ్ ఏరియాల్లో కొత్త కోర్సులకు అనుమతిస్తున్నట్టు స్పష్టం చేసింది. దరఖాస్తు రుసుంను రూ.15 వేలకు తగ్గించింది.

అమ్మాయిని ఎరగా వేసి చంపేశారు

- ఆభరణాలు, డబ్బు కోసమే చేపల వ్యాపారి దారుణహత్య
- 24 గంటల్లో నిందితుడి పట్టివేత
- శవాన్ని దగ్గర పెట్టుకొని రూ.90 లక్షలు అడిగిన నిందితుడు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: హైదరాబాద్‌లో చేపల వ్యాపారి రమేశ్ దారుణహత్యను నగర పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. తన ఆర్థిక సమస్యల పరిష్కారానికి వ్యాపారి ఆభరణాలు, డబ్బుపై కన్నేసిన దుండగుడు.. అమ్మాయి ఫొటోను ఎరగా వేశాడు. సదరు వ్యాపారి తన గదికి రాగానే పూటుగా మద్యం తాగించి సుత్తితో కొట్టి స్పృహతప్పగానే ఒంటిపై ఉన్న బంగారాన్ని లాక్కొన్నాడు. కిడ్నాప్ కథ అల్లి మృతుడి కుటుంబసభ్యుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్‌చేశాడు. వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, ఎస్సార్‌నగర్, జూబ్లీహిల్స్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకొన్నారు. తదుపరి విచారణ కోసం ఎస్సార్‌నగర్ పోలీసులు కేసు నమోదుచేసి నిందితుడినుంచి విషయాలు రాబడుతున్నట్టు సమాచారం. ఏజీ కాలనీలోని వికాస్‌పురికి చెందిన చేపల వ్యాపారి రమేశ్ (55) ఈ నెల ఒకటో తేదీన ఇంటినుంచి బయటకు వెళ్లాడు. మరుసటిరోజు ఉదయం మద్యం ఎక్కువగా తాగడం వల్ల వాంతి చేసుకొన్నాడని, నిద్ర లేవగానే తీసుకొచ్చి ఇంటి వద్ద దింపుతామని రమేశ్ మేనకోడలు ఫోన్‌కు మెసేజ్‌లు వచ్చాయి. అనంతరం ఫోన్ అందుబాటులో లేకుండాపోయింది. రమేశ్ కుటుంబసభ్యులు మరుసటిరోజున ఎస్సార్‌నగర్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. 3వ తేదీన రమేశ్‌ను కిడ్నాప్ చేశామని, రూ.90 లక్షలు ఇస్తే విడిచిపెడతామంటూ మెసేజ్‌లు వచ్చాయి. కిడ్నాప్‌నకు గురయ్యాడని నిర్ధారణకు వచ్చిన పోలీసులు.. రమేశ్‌ను విడిపించేపనిలో పడ్డారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ జవహర్‌నగర్‌లోని ఓ ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటాన్ని గుర్తించిన స్థానికులు విషయాన్ని పోలీసులకు చేరవేశారు. ఇంట్లో మృతదేహాన్ని పరిశీలించి.. చనిపోయింది చేపల వ్యాపారి రమేశ్‌గా నిర్ధారించారు. ఆ ఇంట్లో కిరాయికి ఉండే వ్యక్తి పరారైనట్టు గుర్తించారు.

రమేశ్ మృతదేహాన్ని తరలించేందుకు బైక్‌పై ప్లాస్టిక్ కవర్లను తీసుకెళ్తూ సీసీ కెమెరాలకు చిక్కిన నిందితుడు, (ఇన్‌సెట్)లో రమేశ్ (ఫైల్)

హత్య కోసమే కిరాయికి గది

రమేశ్ ఇంట్లో మల్కాజిగిరికి చెందిన రాజూనాయక్ అలియాస్ శ్రీనివాస్ ఐదేండ్లు అద్దెకున్నాడు. స్విగ్గి డెలివరీ బాయ్‌గా పనిచేసే రాజూనాయక్‌కు ఇద్దరు భార్యలు. రమేశ్‌తో సన్నిహితంగా ఉంటూ అన్ని విషయాలు పంచుకొనేవాడు. ఆరునెలలక్రితం ఆ ఇంటిని ఖాళీచేసిన రాజునాయక్.. తిరిగి మల్కాజిగిరికి వెళ్లిపోయాడు. రమేశ్‌తో స్నేహం కొనసాగిస్తున్నాడు. రాజూనాయక్‌కు ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో రమేశ్‌నుంచి డబ్బులాగాలని పథకం వేశాడు. ఇందులో భాగంగా నెలక్రితం జూబ్లీహిల్స్ జవహర్‌నగర్‌లో ఒక గదిని అద్దెకు తీసుకొన్నాడు. ఈ నెల 1న ఒక అమ్మాయి ఫొటోను రమేశ్ మొబైల్‌కు పంపి తన గదికి రావాలని పిలిచాడు. అక్కడికి రాగానే రమేశ్‌కు ఎక్కువ మద్యం తాగించి మత్తులోకి జారుకొనేలా చేశాడు. తర్వా త ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను తీసుకొ న్న రాజు.. సుత్తితో తలపై కొట్టి స్పృహకోల్పేయేలా చేశాడు. ఆ రాత్రి మల్కాజిగిరికి వెళ్లిపోయి మరుసటిరోజు బంగారాన్ని ముత్తూట్ ఫైనాన్స్‌లో తనఖాపెట్టి రూ.1.50 లక్షలు తీసుకొని కొంత డబ్బు భార్యకు ఇచ్చాడు. మరుసటిరోజు సాయంత్రం జవహర్‌నగర్‌కు వెళ్లి చూడగా స్పృహతప్పి పడిపోయిన రమేశ్ చనిపోయి కనిపించాడు.

కిడ్నాప్ డ్రామా షురూ!

రమేశ్ మృతదేహాన్ని అక్కడినుంచి తరలించేందుకు ప్లాన్ సిద్ధంచేసిన రాజూనాయక్.. మృతదేహాన్ని ముక్కలుగా నరికి డంపింగ్ యార్డ్‌కు తరలించాలనుకొన్నాడు. సికింద్రాబాద్‌లో కత్తి, చెత్తవేసే పెద్ద కవర్లను కొనుగోలు చేశాడు. అనంతరం ఒక మహిళతో కలిసి జవహర్‌నగర్ వచ్చి రమేశ్ మృతదేహం చేతులు కోశాడు. కాళ్లు కోయడం చేతకాకపోవడంతో సగంలో వదిలేశాడు. దగ్గర్లోని చెత్తకుండీలో వేయాలకున్నా అక్కడ కుక్కలు ఉండటంతో ప్రయత్నం విరమించుకొన్నాడు. మృతదేహం కుళ్లిపోకుండా, వాసనరాకుండా గులాబీ నీళ్లు, అత్తర్లు చల్లి, కిటికీలు, వెంటిలేటర్లను థర్మకోల్‌తో మూసేశాడు. రూ.90 లక్షలు ఇస్తే వదిలేస్తానంటూ మరుసటిరోజు రమేశ్ కుటుంబసభ్యులకు రాజూనాయక్ వాట్సాప్ మేసేజ్‌లు పంపించాడు. 4వ తేదీన రమేశ్ కుటుంబసభ్యులు ఎస్సార్‌నగర్ పోలీసులను ఆశ్రయించారు. ఒక కేసులో రికవరీచేసిన డబ్బును వీడియో తీసి కుటుంబసభ్యుల ద్వారా డబ్బు సిద్ధంచేశామనే సమాచారం పంపి కిడ్నాపర్‌ను పట్టుకొనేందుకు పోలీసులు ప్లాన్ చేశారు. రేపు వచ్చి తీసుకొంటానని రాజు చెప్పగా.. అదేరోజు రమేశ్ హత్య వెలుగులోకి వచ్చింది. రాజూనాయక్ కుటుంబ సమేతంగా గుంటూరుకు పారిపోవాలని స్కెచ్‌వేశారు. పోలీసులు వారిని పట్టుకొని విచారిస్తున్నారు.

JSL JINDAL STAINLESS
CAUTION NOTICE
TO WHOMSOEVER IT MAY CONCERN
This caution notice is being addressed on behalf of our client Jindal Stainless (Hisar) Ltd. (hereinafter JSHL) having its registered office at O.P. Jindal Marg, Hisar, Haryana 125005.
The general public is hereby cautioned that in the recent past, certain individuals and agencies have been trying to mislead the public by wrongfully claiming to be associated with JSHL and sourcing stainless steel from JSHL by embossing JSHL's well known JINDAL brand on such products. To counter such illegal acts, JSHL has recently entered into a co branding scheme ("Scheme") with Pipes and Tubes (P&T) manufacturers, whereby such manufacturers earn clear cut distinction from other P&T manufacturers. An illustrative example of a co-branded product under the Scheme is given:
Jindal Saathi Seal
Please be advised that any person willingly corresponding with such individuals and agencies who are misrepresenting to be associated with JSHL in any manner whatsoever will be doing so at their own risk, as to costs and consequences. We strongly recommend that no one should respond to such solicitations. JSHL will not accept any liability whatsoever for any loss that the general public or traders may incur owing to transactions made with such unknown individuals and agencies making such false claims. In case you come across any such fraudulent activity, you may kindly contact us at Ph. +91.120.4059300 and/ or email us at email@anandandanand.com so that appropriate action may be taken.
Anand and Anand Advocates
For Jindal Stainless (Hisar) Ltd., B - 41, Nizamuddin East, New Delhi – 110 013

ఢిల్లీలో నిర్వహించిన 71వ గణతంత్ర దినోత్సవ క్యాంపులో పాల్గొని పలు విభాగాల్లో సత్తాచాటిన ఏపీ, తెలంగాణ ఎన్సీసీ డైరెక్టరేట్‌కు చెందిన 121 క్యాడెట్లను గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ అభినందించారు. మంగళ వారం రాత్రి రాజ్‌భవన్‌లో క్యాడెట్ల కోసం ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించారు. - హైదరాబాద్, నమస్తే తెలంగాణ

ప్రముఖకవి, గాయకుడు జయరాజ్ రచించిన 'అవని' పుస్తకాన్ని హైదరాబాద్‌లోని మంత్రుల సముదాయంలో ఆవిష్కరిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యేలు అబ్రహం, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, జైపాల్‌యాదవ్, రాజేందర్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ బాబ్మి శివకుమార్ తదితరులు ఉన్నారు.

నిబంధనలు ఉల్లంఘించే కాలేజీలపై చర్యలు

సమగ్ర వివరాలతో 15 రోజుల్లో నివేదికలివ్వండి :ఉన్నత విద్యామండలి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా ఇతర రాష్ట్ర, డీమ్డ్, ప్రైవేటువర్సిటీల స్టడీసెంటర్లను నిర్వహించే కాలేజీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యదర్శి రిజిస్ట్రార్లను ఆదేశించారు. ఈ మేరకు ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, మహాత్మాగాంధీ, జేఎన్టీయూ రిజిస్ట్రార్లకు బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. నిబంధనలు పాటించని కాలేజీలపై తీసుకొన్న చర్యలకు సంబంధించిన సమగ్ర వివరాలతో 15 రోజుల్లో నివేదికలు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. యూజీసీ నిబంధనలకు వ్యతిరేకంగా కొన్ని కాలేజీలు వ్యవహరిస్తున్నాయంటూ విద్యామండలికి అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఇతర రాష్ట్ర, డీమ్డ్, ప్రైవేటు యూనివర్సిటీల స్టడీ సెంటర్లను అనుమతించవద్దని, తమ పరిధిలోని గుర్తింపు కాలేజీలకు సూచించాలని రిజిస్ట్రార్లను ఆదేశించారు.

సీఐటీడీలో ఎస్సీ, ఎస్టీలకు వసతి

- ఉత్తర్వులు జారీచేసిన ఎస్సీ అభివృద్ధి సంస్థ
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్ చొరవతో ప్రయోజనం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ బాలానగర్‌లోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ)లో నైపుణ్య శిక్షణ పొందే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు వసతిసౌకర్యం కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వపరంగా భరించేందుకు అనుమతినిస్తూ ఎస్సీ అభివృద్ధి సంస్థ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు సీఐటీడీ డైరెక్టర్‌కు ఎస్సీ అభివృద్ధి సంస్థ ఎండీ లచ్చిరాం భూక్య లేఖ రాశారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్, మల్కాజిగిరి నియోజకవర్గం టీఆర్ఎస్ ఇంచార్జీ మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి డిసెంబర్ 23న సీఐటీడీని సందర్శించిన సందర్భంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం వచ్చే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు వసతిసౌకర్యం లేని విషయాన్ని గమనించి విషయాన్ని సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు విన్నవించారు. దీనిపై స్పందించిన మంత్రి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దాంతో వసతిసౌకర్యాలు కల్పించేందుకు అయ్యే ఖర్చును ప్రభుత్వం చెల్లిస్తుందని ఎస్సీ అభివృద్ధి సంస్థ ఉత్తర్వులు జారీచేసింది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్ సూచన వల్ల ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఎంతో మేలు జరిగిందని మర్రి రాజశేఖర్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు.

అడవుల్లో నిర్లక్ష్యపు మంటలు

- అపారవన సంపద బుగ్గిపాలు
- అగ్నిప్రమాదాల నివారణకు అటవీశాఖ యాక్షన్‌ప్లాన్
- రంగంలో క్విక్ రెస్పాన్స్ బృందం

నల్లమల అడవుల్లో చెలరేగుతున్న మంటలు

ప్రత్యేకప్రతినిధి, నమస్తే తెలంగాణ: ఎండలు తీవ్రమైన కొద్దీ అడవుల్లో మంటలు చెలరేగడం సహజమే కానీ ఈ ఏడాది వేసవి రాకముందే అడవితల్లి గుండెల్లో మంటలు ఎగిసిపడుతున్నాయి. నల్లమల అటవీ ప్రాంతంలో కొన్నిరోజులుగా అక్కడక్కడా చోటుచేసుకొంటున్న అగ్నిప్రమాదాలు కలకలం రేపుతున్నాయి. మానవనిర్లక్ష్యంతో అమూల్యమైన అటవీసంపద బుగ్గిపాలవుతున్నది. తెలంగాణ అమెజాన్‌గా ప్రసిద్ధి చెందిన నల్లమలకు మానవతప్పిదాలు శాపంగా మారుతున్నాయి. అడవుల్లో తరుచూ మంటలు చెలరేగుతుండటంతో అటవీ యంత్రాంగం అప్రమత్తమైంది. ఉపగ్రహ చిత్రాల ద్వారా అగ్నిప్రమాదాలను గుర్తించి మంటలను ఆర్పడంతో కొంతమేర నివారణ జరిగింది. అడవుల్లో వంటలు చేసుకోవడం.. బీడీ, సిగరేట్లు కాల్చి ఆర్పేయకపోవడం, తునికాకుసేకరణ, ఇప్పపువ్వుల సేకరణకు వెళ్లేవారు నేలపై ఉన్నగడ్డికి, ఆకులకు నిప్పుపెట్టడంతో 90శాతం ప్రమాదాలు జరుగుతున్నట్టు అధికారుల గుర్తించారు. శ్రీశైలం వెళ్లే యాత్రికులు నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని మన్ననూరు, వటవర్లపల్లి దారిలో అడవిలో వంటలు చేసుకోవడానికి మంటలు పెట్టడం సమస్యగా మారింది. కొందరు తునికాకు కాంట్రాక్టర్లు పెద్ద సైజులో నాణ్యమైన తునికాకు రావడానికి గ్రౌండ్‌ఫైర్ పెడుతున్నారు. అటవీశాఖ అధికారులు ఎప్పటికప్పుడు వారిస్తూ జరిమానాలు విధిస్తున్నా అక్కడక్కడా అవాంఛనీయ ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. వటవర్లపల్లి తదితర ప్రాంతాల్లో కొందరు కబ్జాదారులు కావాలనే అడవుల్లో పథకం ప్రకారం నిప్పు పెడుతున్నట్టు అనుమానాలున్నాయి.

రంగంలోకి ప్రత్యేక బృందాలు

అటవీశాఖ శాటిలైట్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ ద్వారా అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని గుర్తించి మంటలను ఆర్పేందుకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నది. అడవులను సున్నిత, అతి సున్నిత, సమస్యాత్యక ప్రాంతాలుగా విభజించారు. క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను రంగంలోకి దింపుతున్నారు. అటవీశాఖ పీసీసీఎఫ్ ఆర్ శోభ ఎప్పటికప్పుడు అరణ్యభవన్‌లో అధికారులతో సమీక్షిస్తున్నారు. అటవీ సంరక్షణలో అప్రమత్తంగా ఉండాలని ఆమె అధికారులను ఆదేశించారు. మొత్తం 9,771 కంపార్ట్‌మెంట్లకు 43 అటవీరేంజ్‌ల్లో 1,106 ప్రాంతాలను అగ్ని ప్రమాదాలకు జరిగే ఆస్కారం ఉన్న వాటిగా గుర్తించారు. అన్ని కంపార్ట్‌మెంట్లలో ఫైర్‌లైన్లను ఏర్పాటుచేసి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 11,700 పేర్లు, నంబర్లు ఇందుకోసం రిజిస్టర్ చేసినట్టు అధికారులు వెల్లడించారు.

తమిళ నటుడు విజయ్ ఇంట్లో ఐటీ సోదాలు

చెన్నై, ఫిబ్రవరి 5: ప్రముఖ తమిళ నటుడు విజయ్ ఇంట్లో ఐటీసిబ్బంది బుధవారం సోదాలు జరిపారు. ఓ సినీ నిర్మాణ సంస్థ కార్యాలయం, ఫైనాన్సర్, డిస్ట్రిబ్యూటర్ల ఇండ్లపై కూడా ఐటీ దాడులు జరిగాయి. ఈ సోదాల్లో ఫైనాన్సియర్ ఇంటి నుంచి ఐటీ సిబ్బంది రూ.25 కోట్లు స్వాధీనం చేసుకున్నట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. సోదాలు జరిగిన సమయంలో విజయ్ కడలూరులో సినిమా షూటింగ్‌లో ఉన్నారని, విషయం తెలియగానే ఇంటికి బయలుదేరారని ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి.

8న జాతీయ లోక్‌అదాలత్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సుప్రీం కోర్టు నుంచి దిగువస్థాయి కోర్టుల వరకు ఈ నెల 8న లోక్‌అదాలత్ నిర్వహించాలని జాతీయ న్యాయసేవల అథారిటీ నిర్ణయించింది. హైకోర్టు చీఫ్ జస్టిస్, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్యాట్రన్ ఇన్‌చీఫ్ ఆర్ఎస్ చౌహాన్ ఆధ్వర్యంలో వీటిని నిర్వహించనున్నట్టు రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యకార్యదర్శి జీవీ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ లోక్‌అదాలత్‌లో సివిల్ కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులకు పరిష్కారం చూపనున్నట్టు పేర్కొన్నారు.ఎలాంటి కోర్టు ఫీజులు ఉండవని, ఇంతకుముందు చెల్లించిన ఫీజులను కూడా తిరిగి ఇచ్చేస్తామని చెప్పారు. పరిష్కారమైన కేసులపై అప్పీల్ ఉండదని స్పష్టంచేశారు. గతేడాది 3,081 న్యాయ సాక్షరత శిబిరాలను నిర్వహించినట్టు రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ తన నివేదికలో పేర్కొన్నది.

చెన్నైకి మూడు టీఎంసీలు ఇవ్వండి

- తాగునీటి కోసం తమిళనాడు సర్కార్ ప్రతిపాదన
- తుది నిర్ణయం లేకుండానే ముగిసిన కృష్ణాబోర్డు సమావేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వేసవి సమీపిస్తుండటంతో తమిళనాడు ప్రభుత్వం చెన్నై తాగునీటి అవసరాల కోసం కృష్ణాజలాలను సమీకరించే ప్రయత్నాన్ని ముమ్మరం చేసింది. కేంద్రంపై తీసుకువచ్చిన ఒత్తిడి మేరకు కృష్ణా యాజమాన్యబోర్డు హైదరాబాద్‌లో బేసిన్ పరిధిలోని రాష్ట్రాలతో భేటీ ఏర్పాటుచేసింది. అయితే, ఈ సమావేశానికి కీలకమైన మహారాష్ట్ర, కర్ణాటక అధికారులు హాజరుకాలేదు. జలసౌధలో కృష్ణాబోర్డు చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి తెలంగాణ ఈఎన్సీ మురళీధర్‌రావు, తమిళనాడు ఈఎన్సీ కే రామమూర్తి, ఏపీ నుంచి తెలుగుగంగ ప్రాజెక్టు సీఈ శ్రీనివాస్‌రెడ్డి, కేంద్ర జలసంఘం డైరెక్టర్ విమల్‌కుమార్ హాజరయ్యారు. చెన్నై తాగునీటి అవసరాలకు ఏటా 15 టీఎంసీల కృష్ణా జలాలు కేటాయించాలని బచావత్ ట్రిబ్యునల్‌లో ఉన్నప్పటికీ తమకు ఏనాడూ సరైన కేటాయింపులు రాలేదని తమిళనాడు అధికారులు ప్రస్తావించారు. గతేడాది మాదిరిగా చెన్నై తాగునీటి సంక్షోభంలో చిక్కుకోకుండా కండలేరు జలాశయం నుంచి కనీసం మూడు టీఎంసీలు విడుదలచేయాలని కోరారు. కానీ, ఏపీ అధికారులు అందుకు అంగీకరించలేదు. బోర్డు చైర్మన్ అయ్యర్ జోక్యం చేసుకుంటూ.. ప్రస్తుతం కండలేరులో 38, సోమశిలలో 40 టీఎంసీల వరకు నీటినిల్వలు ఉన్నాయని.. కనీసం రెండు టీఎంసీలనైనా విడుదలచేయాలని సూచించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని, ఇప్పటికిప్పుడు ఎలాంటి హామీఇవ్వలేమని ఏపీ స్పష్టంచేసింది. దీంతో నీటి విడుదలపై ఎలాంటి స్పష్టత రాకుండానే సమావేశం ముగిసింది.

వైష్ణవి ఎండీ ఆత్మహత్య కేసు దర్యాప్తు ముమ్మరం

ఆధారాల సేకరణలో పోలీసులు.. నిందితుల అరెస్టుకు రంగంసిద్ధం!

మన్సూరాబాద్: దవాఖానను ఖాళీచేయాలని మానసికంగా వేధించడంతో ఆత్మహత్యకు పాల్పడిన ఎల్బీనగర్‌లోని వైష్ణవి దవాఖాన ఎండీ కర్నాల అజయ్‌కుమార్ కేసు దర్యాప్తును ఎల్బీనగర్ పోలీసులు ముమ్మరం చేశారు. విజయ్‌కుమార్ రాసిన సూసైడ్ నోట్‌తోపాటు ఆయన భార్య శ్వేత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నికోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం దవాఖానలోని సీసీటీవీ పుటేజీలను పరిశీలించిన పోలీసులు.. సిబ్బందితోపాటు కుటుంబసభ్యులతో మాట్లాడి పలు ఆధారాలు సేకరించినట్టు సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని ఏటిగడ్డ శాఖాపురం గ్రామానికి చెందిన అజయ్‌కుమార్.. తల్లిదండ్రులు, సోదరుడు, భార్య శ్వేతతో కలిసి బీఎన్‌రెడ్డికాలనీలో ఉంటున్నారు. మూడేండ్ల కిందట టీ కరుణారెడ్డి అనే వ్యక్తి హస్తినాపురం ఓంకార్‌నగర్ బస్టాప్ వెనుక ఉన్న సరస్వతీనగర్ కాలనీలో భవనాన్ని నిర్మిస్తున్నాడు. భవనం స్లాబ్ వేస్తుండగానే దవాఖాన నెలకొల్పేందుకు అజయ్‌కుమార్.. భవన యజమాని కరుణారెడ్డికి రూ.10 లక్షలు చెల్లించి అగ్రిమెంట్ చేసుకున్నాడు. అప్పట్లోనే దవాఖానకు సరిపోయే విధంగా భవనాన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నారు. కానీ, ఒప్పందం ప్రకారం భవన నిర్మా ణం చేపట్టలేదు. దీంతో అజయ్‌కుమార్ తన సొంత డబ్బుతో దవాఖాన కోసం భవనాన్ని నిర్మించారు. అప్పటికే రూ.10లక్షలు అడ్వాన్స్ తీసుకున్న కరుణారెడ్డి కొన్నాళ్ల నుంచి అజయ్‌కుమార్‌ను అద్దె కోసం వేధించడం మొదలుపెట్టాడు. గట్టిగా ప్రశ్నించడంతో భవనాన్ని ఖాళీ చేయాలని కరుణారెడ్డి కోర్టుకెక్కాడు. అంతటితో ఆగకుండా తుర్కయంజాల మాజీ సర్పంచ్ భర్త కొత్తకుర్మ శివకుమార్, సరస్వతి నగర్‌కాలనీ అధ్యక్షుడు మెగారెడ్డి, డాక్టర్ రమేశ్, కొండల్‌రెడ్డి, శివారెడ్డి, చలమల యాదగిరిరెడ్డితో కలిసి దవాఖాన ఎండీ అజయ్‌కుమార్‌ను మానసికంగా వేధించారు. కరుణారెడ్డికి వరుసకు బావమరిది అయిన కొండల్‌రెడ్డి కొన్నిరోజుల కిందట మధ్యరాత్రి సమయంలో దవాఖానకు కరెంటు కట్‌చేసి భవనాన్ని ఖాళీ చేసి వెళ్లాలని సిబ్బందిని బెదిరించాడు. వారి వేధింపులకు కుంగిపోయిన అజయ్‌కుమార్ సోమవారం రాత్రి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆత్మహత్యకు కారకులైనవారిని రెండ్రోజుల్లో అరెస్టు చేయనున్నట్టు సమాచారం.

విత్తనాభివృద్ధికి తెలంగాణ విధానాలు భేష్

మొదటిపేజీ తరువాయి...

తెలంగాణ విత్తన పరిశ్రమ, విత్తనరంగ అభివృద్ధి, రాష్ట్రాన్ని అంతర్జాతీయ విత్తన భాండాగారంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం తీసుకొంటున్న విధానాలు, విత్తనపరిశ్రమ సామర్థ్యాన్ని, నాణ్యమైన విత్తనోత్పత్తికి తెలంగాణలో ఉన్న వాతావరణ పరిస్థితులను ప్రెజేంటేషన్ ద్వారా కేశవులు వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో బుకార్ టిజానీ, చికెలుబా మాట్లాడుతూ.. ఎఫ్ఏవో ముఖ్య నినాదమైన 'అందరికీ ఆహారం' నెరవేరాలంటే వ్యవసాయరంగంలో ఆహార ఉత్పత్తులు పెంచాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఇందులో నాణ్యమైన విత్తనం కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. ఆహార ఉత్పత్తులు గణనీయంగా పెరిగి ఆహార భద్రత కల్పించాలంటే వ్యవసాయరంగంలో ఉత్పత్తుల పరిమాణాన్ని పెంచాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. విత్తనరంగ అభివృద్ధికి తెలంగాణ చేపడుతున్న సీడ్ బౌల్ కార్యక్రమాలను ఆసియా, ఆఫ్రికా దేశాల్లో అమలుచేసి, ఇరు ప్రాంతాల్లో విత్తనరంగాన్ని పటిష్ట పరుస్తామని తెలిపారు. ఆఫ్రికా దేశాల ప్రతినిధులకు నాణ్యమైన విత్తనోత్పత్తి, విత్తన ఎగుమతులపై హైదరాబాద్‌లో వర్క్‌షాప్ నిర్వహించినందుకు ఎఫ్ఏవో ప్రశంసించింది. తెలంగాణను అంతర్జాతీయ విత్తన భాండాగారంగా తీర్చిదిద్దడానికి సంబంధితమంత్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్టు ప్రకటించింది. విత్తనరంగ అభివృద్ధికి మూడేండ్ల భవిష్యత్తు ప్రణాళికను రూపొందించి, విత్తనరంగంలో స్టేక్‌హోల్డర్స్‌కు నాణ్యమైన విత్తనోత్పత్తి, మార్కెటింగ్ అవకాశాలపై ప్రత్యేక శిక్షణ, అవగాహన కార్యక్రమాలు ఎఫ్ఏవో సహకారంతో నిర్వహిస్తామని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి నాణ్యమైన విత్తనోత్పత్తిలో ఉన్న అవకాశాలు, మౌలిక సదుపాయాలను, విత్తన పరిశ్రమ సామర్థ్యాన్ని, అభివృద్ధిని ఐక్యరాజ్యసమితి ఆహార- వ్యవసాయ సంస్థ గుర్తించిందని ఎఫ్ఏవో వ్యవసాయ విభాగం ప్రతినిధి బీ రాజేందర్ చెప్పారు.

రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ కేశవులుతో సమావేశమైన ఎఫ్ఏవో అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బుకార్ టిజానీ, విత్తన విభాగం ప్రతినిధి చికెలుబా తదితరులు

కొత్త చట్టాలతో మరింత బాధ్యత

మేయర్లకు శిక్షణ కార్యక్రమంలో ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశంగౌడ్

మున్సిపల్ కార్పొరేషన్ల నూతన మేయర్లతో రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశంగౌడ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో స్థానికసంస్థలను బలోపేతంచేసేందుకు సీఎం కేసీఆర్ నూతన చట్టాలను రూపొందించి అమలు చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశంగౌడ్ అన్నారు. కొత్త చట్టాలతో ప్రజాప్రతినిధులపై బాధ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన కార్పొరేషన్ మేయర్లకు ఫైనాన్స్ కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ హరితప్లాజాలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కొత్తచట్టంతో సామాన్యులకు లాభం కలుగుతుందని చెప్పారు. సీఎం కేసీఆర్ నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రజాప్రతినిధులు సేవచేయాలని కోరారు. కొత్త చట్టంలో సూచించినట్టు నిధులను సమీకరించుకొని మెరుగైన పాలనచేయాలని సూచించారు. పచ్చదనం, పరిశుభ్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని, వాటి అమల్లో కార్పొరేషన్ల మేయర్లు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్లకు గురువారం ఖైరతాబాద్‌లోని ఇంజినీర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్టు రాజేశంగౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు చెన్నయ్య తదతరులు పాల్గొన్నారు. ఆయా కార్పొరేషన్లలో ఇప్పటివరకు గుర్తించిన సమస్యలను మేయర్లు వివరించారు. వాటిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని రాజేశంగౌడ్ హామీఇచ్చారు. మరోవైపు.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆయన మండిపడ్డారు. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొన్ని రాష్ట్రాలకు రూ.వేల కోట్లు కేటాయించారని, తెలంగాణలోని పట్టణ సంస్థలకు రూపాయి ఇవ్వకపోవడం బాధాకరమని రాజేశంగౌడ్ ఆవేదన వ్యక్తంచేశారు.

దక్షిణ మధ్య రైల్వేకు 6846 కోట్లు

మొదటిపేజీ తరువాయి...

మార్గాలకు రూ.2,856 కోట్లు, డబ్లింగ్ పనులకు రూ.3,836 కోట్లు, ట్రాఫిక్ వసతులకు రూ.154 కోట్లు, ప్రయాణికుల వసతులకు రూ.672 కోట్లు కేటాయించినట్టు జీఎం గజానన్ మాల్యా తెలిపారు. భద్రత సంబంధ పనుల్లో భాగంగా ఆర్వోబీ/ఆర్‌యూబీ పనులకు రూ.584 కోట్లు, రైలు పట్టాల పునరుద్ధరణకు రూ.900 కోట్లు, వివిధ మార్గాల్లో ట్రైన్ కొలిజన్ అవాయిడెన్స్ సిస్టమ్ ప్రాజెక్టు కోసం రూ.100 కోట్లు ఇచ్చినట్టు చెప్పారు. నిర్మాణం చివరిదశలో ఉన్న రైల్వే ప్రాజెక్టుల్లో భాగంగా అక్కన్నపేట-మెదక్ మధ్య కొత్తలైన్‌కు రూ.54 కోట్లు, ముద్ఖేడ్-పర్భని డబ్లింగ్‌కు రూ.75 కోట్లు, ఎంఎంటీఎస్ ఫేజ్-2 ప్రాజెక్టుకు రూ.40 కోట్లు కేటాయించినట్టు ఆయన వివరించారు. సమావేశంలో ఏజీఎం బీబీ సింగ్, సీపీఆర్వో సీహెచ్ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీఆర్‌లో కొనసాగుతున్న ప్రధాన ప్రాజెక్టులు

- మనోహరాబాద్-కొత్తపల్లి మధ్య కొత్తలైనుకు రూ.235 కోట్లు
- మునీరాబాద్-మహబూబ్‌నగర్ మధ్య కొత్తలైనుకు రూ.240 కోట్లు
- భద్రాచలం-సత్తుపల్లి మధ్య కొత్తలైనుకు రూ.520 కోట్లు
- కాజీపేట-బల్లార్షా మూడోలైను నిర్మాణానికి రూ.483 కోట్లు
- నడికుడి-శ్రీకాళహస్తి మధ్య కొత్తలైనుకు రూ.1,198 కోట్లు
- గుంటూరు-గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ.294 కోట్లు
- విజయవాడ-గుడివాడ/మచిలీపట్నం-భీమవరం/నర్సాపూర్-నిడదవోలు డబ్లింగ్, ఎలక్ట్రిఫికేషన్ పనుల కోసం రూ.1,158 కోట్లు
- కోటిపల్లి-నర్సాపూర్ మధ్య కొత్తలైను ప్రాజెక్టుకు రూ.551 కోట్లు
- సికింద్రాబాబ్-మహబూబ్‌నగర్ డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ.185 కోట్లు
- గుత్తి-ధర్మవరం డబ్లింగ్‌కు రూ.135 కోట్లు
- కాజీపేట-విజయవాడ మూడోలైను ప్రాజెక్టుకు రూ.404 కోట్లు
- విజయవాడ-గూడూరు మూడోలైను ప్రాజెక్టుకు రూ.664 కోట్లు
- ఘట్‌కేసర్-యాదాద్రి ఎంఎంటీఎస్ ఫేజ్-2 పొడిగింపునకు రూ.10 లక్షలు
- బైపాస్ లైన్ల నిర్మాణం కోసం రూ.222 కోట్లు కేటాయింపు

ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టులు..

- మన్మాడ్-ముద్ఖేడ్-డోన్ సెక్షన్ ప్రాజెక్టుకు రూ.50 కోట్లు
- ధర్మవరం-పాకాల ప్రాజెక్టుకు రూ.25 కోట్లు
- నంద్యాల-ఎర్రగుంట్ల ప్రాజెక్టుకు రూ.18 కోట్లు
- లింగంపేట జగిత్యాల-నిజామాబాద్ ప్రాజెక్టుకు రూ.15 కోట్లు
- పర్లి వైజ్‌నాథ్-వికారాబాద్ ప్రాజెక్టుకు రూ.20 కోట్లు
- పిపల్‌కుట్టి-ముద్ఖేడ్, పర్భని-పర్లి వైజ్‌నాథ్ సెక్షన్ ప్రాజెక్టుకు రూ.20 కోట్లు
- పూర్ణ-అకోలా ప్రాజెక్టుకు రూ.20 కోట్లు
- గద్వాల్-రాయ్‌చూర్ ప్రాజెక్టుకు రూ.10 కోట్లు

ఇతర ప్రాజెక్టులకు

- చర్లపల్లి స్టేషన్ వద్ద శాటిలైట్ టర్మినల్ అభివృద్ధి కోసం రూ.5 కోట్లు
- కర్నూలు వద్ద మిడ్‌లైఫ్ రిహాబిలిటేషన్ ఫ్యాక్టరీ కోసం రూ.30 కోట్లు
- తిరుపతి రైల్వేస్టేషన్ వద్ద రెండో ప్రవేశం అభివృద్ధి కోసం రూ.6 కోట్లు
- తిరుచానూర్ రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం రూ.11 కోట్లు

తెలంగాణకు అన్యాయం

ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని రాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. తెలంగాణకు కొత్తగా రైల్వేలైన్లుగానీ, రైళ్లుగానీ కేటాయించలేదని తెలిపారు. నిజామాబాద్-జగిత్యాల-కరీంనగర్-హుజూరాబాద్- ఖాజీపేటలైన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడపాలనే ప్రతిపాదన చాలాకాలంగా ఉన్నా.. ఈ బడ్జెట్‌లో ఆ ఊసేలేదని విమర్శించారు. కరీంనగర్- మానకొండూరు- హుజూరాబాద్- ఖాజీపేట లైన్‌కు సంబంధించి 2017-18 బడ్జెట్‌లో సర్వేకోసం రూ.2 కోట్లు కేటాయించారని.. కానీ ఇప్పటివరకు ఆ ప్రాజెక్టు అతీగతీలేకుండా పోయిందన్నారు. ఈ బడ్జెట్‌లోనూ ఆ లైన్‌కు సంబంధించి ప్రస్తావనే లేదని చెప్పారు. ఏ కోణంలోచూసినా దక్షిణమధ్య రైల్వే నుంచే దేశంలో ఎక్కువ ఆదాయం వస్తుందని.. కానీ కేంద్రప్రభుత్వం ఆ మేరకు కేటాయింపులు చేపట్టకుండా తీవ్రఅన్యాయం చేస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.

కొలిక్కి రానున్న 'పోలీస్' విభజన

- సీనియార్టీపై ఏకాభిప్రాయానికి వచ్చిన ఇరు రాష్ట్రాలు
- 650 డీఎస్పీ, ఏఎస్పీ, నాన్‌క్యాడర్ ఎస్పీ పోస్టులపై రానున్న స్పష్టత

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఎస్పీ, అదనపు ఎస్పీ, నాన్‌క్యాడర్ ఎస్పీల కామన్ సీనియార్టీ వివాదానికి త్వరలో తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. సిబ్బంది విభజనలో చిక్కుముడిగా మారిన సీనియార్టీ అంశంలో రెండురాష్ట్రాలు ఏకాభిప్రాయానికి వచ్చినట్టు తెలిసింది. మొదట్నుంచి తెలంగాణ వినిపిస్తున్న వాదనే సరైందన్న అంగీకారానికి వచ్చిన ఏపీ సర్కార్.. ఇటీవల తెలంగాణ హైకోర్టుకు సైతం తెలిపినట్టు సమాచారం. ఫలితంగా త్వరలోనే డీఎస్పీ, ఏఎస్పీ, నాన్‌క్యాడర్ ఎస్పీ కలిపి 650 పోస్టులపై స్పష్టత రానున్నది. ఉమ్మడి ఏపీలో ఫ్రీజోన్‌గా ఉన్న హైదరాబాద్‌లో ఇతర జోన్లకు చెందిన అధికారులు డిప్యుటేషన్‌పై వచ్చారు. వారు ఇదే జోన్‌లో పదోన్నతి పొందారు. దాంతో హైదరాబాద్ జోన్‌లో ఎంపికైన వారికి పదోన్నతుల్లో అన్యాయం జరిగింది. డీఎస్పీ పదోన్నతుల్లో ఈ సమస్య మరింత జటిలంగా మారింది. ఈలోపు రాష్ట్ర విభజన జరిగి సమస్య అపరిష్కృతంగా ఉండిపోయింది. దాంతో కామన్ సీనియార్టీ తయారుచేసి, అధికారుల విభజన చేపట్టాలని నిర్ణయించారు. ఈ బాధ్యతను ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించారు. అయితే ముందస్తుగా నిర్

భారతీయ ముస్లింలకు ముప్పు లేదు

నష్టమే ఉంటే నేనే ముందుండి పోరాడుతా: రజినీకాంత్

చెన్నై: పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై సూపర్‌స్టార్ రజినీకాంత్ తొలిసారి స్పందించారు. ఈ చట్టంతో భారతీయులకు ఎలాంటి ముప్పులేదని బుధవారం మీడియాకు చెప్పారు. భారత్, పాక్ విడిపోయాక భారత్‌లోనే ఉండాలనుకున్న కోట్ల మంది ముస్లింలకు ఇదే జన్మభూమి అని, వారికి దేశంలో అన్నిరకాల హక్కులు ఉన్నాయన్నారు. 'ఒకవేళ సీఏఏతో సమస్యలు ఎదురైతే ముస్లింల తరుపున పోరాడేవాడిగా నేను ముందుంటా' అని రజినీ చెప్పారు. మరోవైపు పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) గురించి భయపడాల్సిన అవసరం లేదని, కానీ జాతీయ పౌర జాబితా (ఎన్నార్సీ) ప్రమాదకరమని శివసేన అధ్యక్షుడు, మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రే చెప్పారు. ప్రతిపాదిత ఎన్నార్సీని తమ ప్రభుత్వం అమలు చేయబోదన్నారు. శివసేన అధికార పత్రిక 'సామ్నా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ సంగతి చెప్పారు. మధ్యప్రదేశ్ క్యాబినెట్ సైతం సీఏఏను వ్యతిరేకిస్తూ బుధవారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

■ ముక్కలైన విమానం

టర్కీలోని ఇస్తాంబుల్ విమానాశ్రయంలో ఒక విమానం ల్యాండింగ్ సమయంలో అదుపుతప్పింది. రన్‌వే నుంచి పక్కకు ఒరిగిపోయి రెండు ముక్కలైంది. ఆ సమయంలో విమానంలో 177 మంది ప్రయాణికులు ఉన్నారు. ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని అధికారులు తెలిపారు.

టర్కీలో హిమపాతాలకు 38 మంది బలి

అంకారా: టర్కీలో హిమపాతాలకు 38 మంది మరణించారు. మంగళవారం సంభవించిన హిమపాతంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు 300 మంది గల రెస్క్యూ బృందం బుధవారం బయల్దేరింది. ఈ బృందం గాలిస్తున్నప్పుడు మరో మంచుపర్వతం కూలడంతో 33 మంది అక్కడికక్కడే మరణించారని, 55 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు.

భగీరథికి స్వీట్లు తినిపించి ఆనందం పంచుకుంటున్న కుటుంబసభ్యులు

105 ఏండ్ల బామ్మ.. నాలుగో తరగతి పాస్!

తిరువనంతపురం: చదువుకోవాలని ఉంటే వయసు అడ్డంకి కాదని కేరళకు చెందిన బామ్మ భగీరథి (105) నిరూపించారు. నాలుగో తరగతి సమాన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి.. దేశంలోనే ఈ ఘనత సాధించిన పెద్ద వయస్కురాలైన విద్యార్థిగా నిలిచారు. కేరళ స్టేట్ లిటరసీ మిషన్ గతేడాది జరిపిన పరీక్షకు భగీరథి అమ్మ హాజరయ్యారు. చిన్నప్పుడు తల్లి చనిపోవడంతో చెల్లెళ్లు, తమ్ముళ్ల కోసం ఆమె మూడో తరగతిలోనే చదువు ఆపేశారు. తన 30వ ఏట భర్త మరణించడంతో పిల్లల సంరక్షణ బాధ్యతలూ ఆమెపైనే పడ్డాయి. దీంతో చదువుకోవాలన్న ఆమె కలకలగానే మిగిలింది. మళ్లీ ఇన్నేండ్లకు ఆమె తన కోరిక నేరవేర్చుకోవడం విశేషం. వయోభారంతో మూడు ప్రశ్నపత్రాలు రాసేందుకు ఆమెకు మూడు రోజులు పట్టిందని అధికారులు తెలిపారు. 275 మార్కులకు 205 మార్కులు సాధించగా గణితంలో వందకు వంద వచ్చాయి.

రక్షణరంగంలో దూసుకెళ్దాం

వచ్చే ఐదేండ్లలో రూ.35వేల కోట్ల ఎగుమతులు లక్ష్యం

ప్రధాని మోదీ వెల్లడి.. డిఫెన్స్ ఎక్స్‌పో-2020 ప్రారంభం

భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని విదేశీ సంస్థలకు పిలుపు

డిఫెన్స్ ఎక్స్‌పోలో గన్ ఎక్కుపెట్టిన మోదీ

లక్నో: వచ్చే ఐదేండ్లలో 5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.35,000 కోట్లు) రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేయాలని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని విదేశీ రక్షణ తయారీ సంస్థలను ఆహ్వానించారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో బుధవారం ఆయన 11వ ద్వైవార్షిక 'డిఫెన్స్ ఎక్స్‌పో-2020' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. నిర్దిష్ట విధానాలు కొరవడడం వల్ల గత కొన్ని దశాబ్దాలుగా భారత్ రక్షణ ఉత్పత్తులకు అతిపెద్ద దిగుమతిదారుగా మిగిలిందని చెప్పారు. గత ఐదేండ్లలో దేశంలో రక్షణ రంగ లైసెన్సులు 210 నుంచి 460కి పెరిగినట్లు చెప్పారు. 'భారత్‌లో తయారీ.. భారత్ కోసం.. ప్రపంచం కోసం' అన్నదే తమ స్ఫూర్తిమంత్రమని పేర్కొన్నారు. 2014లో భారత రక్షణ ఎగుమతుల విలువ రూ.2వేల కోట్లు ఉండగా, గత రెండేండ్లలో అది రూ.17,000 కోట్లకు చేరుకుందని ప్రధాని తెలిపారు. వచ్చే ఐదేండ్లలో దాన్ని రూ.35,000 కోట్లకు పెంచడమే లక్ష్యమని వెల్లడించారు.

రక్షణ రంగంలో కృత్రిమ మేధ

సాంకేతికత దుర్వినియోగం, ఉగ్రవాదం, సైబర్ నేరాలు ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లని, వీటిని ఎదుర్కొనేందుకు రక్షణ బలగాలు సరికొత్త సాంకేతికతపై దృష్టి సారించాయని ప్రధాని తెలిపారు. రక్షణ రంగంలో కృత్రిమ మేధ వినియోగానికి ఇప్పటికే రోడ్‌మ్యాప్ ఖరారైందని వెల్లడించారు. రక్షణ బలగాల అధిపతితోపాటు మిలిటరీ వ్యవహారాల విభాగాన్ని ఏర్పాటుచేయడం ద్వారా రక్షణ ఉత్పాదకత పెరుగుతుందని చెప్పారు. 'మన సైనిక సన్నద్ధత.. ఏ దేశాన్నీ లక్ష్యంగా చేసుకుని కాదు. ప్రపంచ శాంతికి భారత్ తన వంతు కృషిచేస్తున్నది. మనదేశం తోపాటు సరిహద్దు దేశాల భద్రత బాధ్యత కూడా మనపై ఉన్నది' అని ప్రధాని వ్యాఖ్యానించారు.

డిఫెన్స్ ఎక్స్‌పోలో బీడీఎల్ స్టాల్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: డిఫెన్స్ ఎక్స్‌పో-2020లో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఆర్మీ చీఫ్, జనరల్ మనోజ్ ముకుంద్ నరవణె బుధవారం ప్రారంభించారు. ఈ ఎక్స్‌పోలో బీడీఎల్ తన ఉత్పత్తులను ప్రదర్శించడం ఇదే తొలిసారి. దీనిలో గైడెడ్ క్షిపణి ఆయుధాలు, సముద్రాల్లో వాడే ఆయుధాలు, గగనతలంలోని సుదూర లక్ష్యాలను చేధించే ఆయుధాలు, వాటి విడిభాగాలు ఉన్నాయి. తొలిసారిగా చాట్‌బోట్, ఇండస్ట్రీ 4.0, అమేగా-3, కృత్రిమ మేధకు చెందిన ఆయుధాలను తొలిసారిగా ప్రదర్శనకు ఉంచింది.

లక్నోలో జరుగుతున్న డిఫెన్స్ ఎక్స్‌పోలో భాగంగా తన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్న టీ-90 భీష్మ యుద్ధ ట్యాంకర్

వాళ్లను ఒకేసారి ఉరితీయాలి

దోషులకు మరణశిక్షను వేర్వేరుగా అమలు చేయరాదు

న్యాయపరమైన అవకాశాలను దోషులు వారం రోజుల్లో ఉపయోగించుకోవాలి

నిర్భయ కేసులో ఢిల్లీ హైకోర్టు తీర్పు

డెత్ వారంట్ కోరకుండా అధికారులు నిద్రపోయారన్న జడ్జి

అక్షయ్ క్షమాభిక్షను తిరస్కరించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: నిర్భయ కేసులో దోషులందరినీ ఒకేసారి ఉరితీయాలని, వేర్వేరుగా ఉరి తీయడం కుదరదని ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. దోషులకు మరణశిక్ష అమలుపై ట్రయల్ కోర్టు విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. దోషులు నలుగురు తమకున్న న్యాయపరమైన అవకాశాలన్నింటినీ వారం రోజుల్లోగా ఉపయోగించుకోవాలని ఆదేశించింది. ఢిల్లీ హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. దోషులు నలుగురు భయానకమైన, క్రూరమైన నేరానికి పాల్పడ్డారనడంపై ఎటువంటి వివాదం లేదని బుధవారం విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేశ్‌కుమార్ పేర్కొన్నారు. దోషుల్లో ఒకడు వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు 2017లో తిరస్కరించిన వెంటనే అధికారులు మరణశిక్ష అమలుకు అవసరమైన డెత్ వారంట్ జారీ కోసం చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పుపట్టారు. అధికారులందరూ నిద్రపోయారని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. తమకు విధించిన మరణశిక్షను సమీక్షించాలని కోరుతూ దోషుల్లో ఒకడైన అక్షయ్ గతేడాది డిసెంబర్ 18న రివ్యూ పిటిషన్ దాఖలు చేసేవరకూ ఎదురుచూశారని మండిపడ్డారు. దోషులకు మరణశిక్ష అమలు చేసేందుకు డెత్ వారంట్ జారీ చేయాలని ఢిల్లీ ప్రభుత్వం 2019, డిసెంబర్ 18న ట్రయల్ కోర్టును కోరిన సంగతి తెలిసిందే. తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యేవరకూ నలుగురు దోషులు ముఖేశ్‌కుమార్ సింగ్ (32), పవన్ గుప్తా (25), వినయ్‌కుమార్ శర్మ (26), అక్షయ్‌కుమార్ (31)ని ఉరి తీయరాదని పేర్కొంటూ ట్రయల్ కోర్టు జనవరి 31న జారీ చేసిన ఆదేశాలను కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం హైకోర్టులో సవాలు చేశాయి. ఈ పిటిషన్లపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని నిర్భయ తల్లిదండ్రులు కూడా హైకోర్టును కోరారు. సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకుంటామని జస్టిస్ సురేశ్‌కుమార్ పేర్కొన్నారు. తీహార్ జైలులో ఉన్న నలుగురు దోషులను జనవరి 22న ఉదయం ఏడు గంటలకు ఉరి తీయాలని పేర్కొంటూ ట్రయల్ కోర్టు జనవరి 7న డెత్ వారంట్లు జారీ చేసింది. అయితే దోషుల్లో ఒకడి దయాభిక్ష పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున వారికి శిక్ష అమలు కాలేదు. దీంతో ట్రయల్ కోర్టు వారిని ఫిబ్రవరి 1న ఉదయం ఆరు గంటలకు ఉరి తీయాలని పేర్కొంటూ జనవరి 17న మరోసారి డెత్ వారంట్లు జారీ చేసింది. దోషులు న్యాయపరమైన అవకాశాలు ఇంకా ఉపయోగించుకోలేదని, అందువల్ల వారికి విధించిన శిక్ష అమలును నిరవధికంగా వాయిదా వేయాలని కోరుతూ పవన్, వినయ్, అక్షయ్ తరపు న్యాయవాది కోర్టును కోరారు. దీంతో శిక్ష అమలుపై నిరవధిక స్టే విధిస్తూ ట్రయల్ కోర్టు జనవరి 31న ఆదేశాలు జారీ చేసింది. ముకేశ్, వినయ్ పెట్టుకున్న క్షమాభిక్ష పిటిషన్లను రాష్ట్రపతి ఇప్పటికే తిరస్కరించారు. కాగా ఈ నెల ఒకటిన అక్షయ్ పెట్టుకున్న క్షమాభిక్షను రాష్ట్రపతి బుధవారం తిరస్కరించారు. కాగా పవన్ ఇంకా క్షమాభిక్ష కోరలేదు.

సుప్రీంకోర్టులో పిటిషన్

తమ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసిన కొద్ది గంటలకే కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. దోషుల్లో ఒకడైన ముఖేశ్ తనకున్న న్యాయపరమైన అవకాశాలన్నీ ఉపయోగించుకున్నాడని, అందువల్ల దోషులను వేర్వేరుగా ఉరితీసేందుకు అనుమతించాలని కోరాయి. దోషులకు ఉరిశిక్ష అమలైన రోజునే తాము సంతోషిస్తామని నిర్భయ తల్లి ఆశాదేవి పేర్కొన్నారు. దోషులు నలుగురు తమకున్న న్యాయపరమైన అవకాశాలను వారంలోగా ఉపయోగించుకోవాలని హైకోర్టు పేర్కొనడంపట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.

త్వరలోనే వారిని ఉరితీస్తాం: రవిశంకర్ ప్రసాద్

నిర్భయ కేసులో దోషులకు త్వరలోనే మరణశిక్షను అమలు చేస్తామని న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ లోక్‌సభలో చెప్పారు. దోషులు తమకు పడిన శిక్షను జాప్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో మహిళలపై జరుగుతున్న దాడుల ఘటనలను పార్టీలకతీతంగా పలువురు మహిళా ఎంపీలు బుధవారం లోక్‌సభలో లేవనెత్తారు. దీనిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన మంత్రి నిర్భయ కేసులో సుప్రీంకోర్టు దోషులకు ఎప్పుడో మరణశిక్ష విధించిందని, త్వరలోనే నిర్భయకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

65వేల కోట్లతో ఓడరేవు

- మహారాష్ట్రలో నిర్మాణం
- సహకార బ్యాంకుల్లోనూ ఆర్బీఐ మార్గదర్శకాలు
- కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు

న్యూఢిల్లీ: మహారాష్ట్రలోని దహాను పట్టణ సమీపంలో ఉన్న వధావన్ వద్ద రూ.65,544.54 కోట్ల వ్యయంతో భారీ ఓడరేవు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ఈ మేరకు ఆమోదం తెలిపింది. సమావేశం అనంతరం కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ మీడియాకు వివరాలు వెల్లడించారు. ల్యాండ్‌లార్డ్ విధానంలో ఈ ఓడరేవును నిర్మించనున్నారు.

సహకార బ్యాంకుల బలోపేతం

పీఎంసీ బ్యాంకు తరహా సంక్షోభం పునరావృతం కాకుండా చూసేందుకు, డిపాజిటర్ల ప్రయోజనాలకు రక్షణ కల్పించేందుకు, సహకార బ్యాంకులను మరింత బలోపేతం చేసేలా బ్యాంకింగ్ నియంత్రణ చట్ట సవరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని ప్రకారం సహకార బ్యాంకుల్లోనూ ఆర్బీఐ మార్గదర్శకాలను అమలుచేయనున్నారు. అయితే పరిపాలనా అంశాలను మాత్రం 'రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్' పర్యవేక్షించనున్నారు. సూరత్, భోపాల్, భగల్‌పూర్, అగర్తల, రాయచూర్ ట్రిపుల్ ఐటీలకు ఐఎన్ఐ (జాతీయ ప్రాధాన్య సంస్థ) హోదా కల్పించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

అమిత్‌షాతో చర్చకు సిద్ధం

బీజేపీకి కేజ్రీవాల్ సవాల్.. షాహీన్‌బాగ్‌పై దుష్ట రాజకీయాలు చేస్తున్నారని ధ్వజం

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో రాష్ట్ర సీఎం, ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ దూకుడు పెంచారు. ఏ అంశంపైనైనా కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో బహిరంగ చర్చకు తాను సిద్ధమేనని సవాల్ చేశారు. చర్చాగోష్ఠి కోసం వేదిక, సమయం నిర్ణయం అమిత్‌షాకే వదిలేస్తున్నానని బుధవారం మీడియాతో చెప్పారు. బీజేపీని గెలిపిస్తే ఢిల్లీ సీఎంను తాను నిర్ణయిస్తానని అమిత్‌షా ప్రజలను ఓటడుతున్నారని కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. 'మీకు ఢిల్లీ ప్రజలు బ్లాంక్ చెక్ ఎలా ఇస్తారు? వారు అవివేకులేం కాదు' అని వ్యాఖ్యానించారు. 'ఒకవేళ బీజేపీ సీఎం అభ్యర్థిని ప్రకటించలేకపోతే కనీసం ఆ పదవి కోసం అర్హులైన నేతల పేర్లు చెప్పండి. స్మృతి ఇరానీ, మనోజ్ తివారీ, విజయ్ గోయల్, హర్దీప్ సింగ్ పురి సీఎం అభ్యర్థులా?' అని ప్రశ్నించారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)కు వ్యతిరేకంగా దాదాపు రెండు నెలలుగా ఢిల్లీలోని షాహీన్ బాగ్ రోడ్లపై ఆందోళన చేస్తున్న వారిని కేంద్ర ప్రభుత్వం తొలిగించకపోవడం తనకు ఆశ్చర్యంగా ఉందన్నారు. దీన్ని అస్త్రంగా చేసుకుని బీజేపీ 'దుష్ట రాజకీయాలు' చేస్తున్నదని మండిపడ్డారు.

మా పార్టీ కార్యకర్త అయితే రెట్టింపు శిక్ష వేయండి

షాహీన్‌బాగ్ ఆందోళనకారులపై బహిరంగ కాల్పులు జరిపిన వ్యక్తి తమ పార్టీ కార్యకర్త అయితే రెట్టింపు శిక్ష విధించాలని కేజ్రీవాల్ పేర్కొన్నారు. జాతి భద్రతతో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. 'కపిల్ బైసాలా అనే వ్యక్తి ఒకవేళ మా పార్టీ కార్యకర్త అయితే.. చట్టప్రకారం 10 ఏండ్ల జైలుశిక్ష పడితే అతడికి 20 జైలు శిక్ష పడాలి' అని అన్నారు.

శ్రీనగర్‌లో ఇద్దరు మిలిటెంట్ల హతం

ఒక సీఆర్పీఎఫ్ జవాన్ వీర మరణం

జవాన్ రమేశ్ రంజన్ (ఫైల్)

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్ నగర శివార్లలో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక సీఆర్పీఎఫ్ జవాన్ ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారని పోలీసులు తెలిపారు. పరంపొరాలోని షాల్టెంగ్ వద్ద తనిఖీ చేస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లపై 3 మోటారు సైకిళ్లపై వచ్చిన మిలిటెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో జవాన్ రమేశ్ రంజన్ మరణించాడని సీఆర్పీఎఫ్ ప్రతినిధి చెప్పారు. తర్వాత భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారన్నారు. తీవ్రంగా గాయపడి పారిపోవడానికి ప్రయత్నిస్తున్న మరో మిలిటెంట్‌ను పట్టుకున్నట్లు ఐజీపీ విజయ్‌కుమార్ తెలిపారు. పట్టుబడిన మిలిటెంట్ ఇస్లామిక్ స్టేట్ జమ్ముకశ్మీర్ కార్యకర్త ఉమర్ ఫయాజ్ అని చెప్పారు. మృతులిద్దరు లష్కరే తాయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లకు చెందిన వారన్నారు.

అందనంత దూరంలో 'పీఎం కిసాన్' సాయం!

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఐదుకోట్లకుపైగా రైతులకు ఇంకా 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన' (పీఎం-కిసాన్) మూడో విడుత సాయం అందలేదని కేంద్రం తెలిపింది. ఈ పథకం 2018 డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చింది. అయితే ఏడాది గడిచినా ఇప్పటికీ కనీసం ఒక్కసారి కూడా తొమ్మిది కోట్ల మందిలో అందరికీ చెల్లింపులు జరిగిన పరిస్థితి లేదని వెల్లడైంది. పీఎం-కిసాన్ చెల్లింపుల వివరాల కోసం పీటీఐ వార్తాసంస్థ విలేకరి ఆర్టీఐ కింద దరఖాస్తు చేయగా కేంద్ర వ్యవసాయ శాఖ బదులిచ్చింది. దీని ప్రకారం 7.62 కోట్ల మంది రైతులకు (84శాతం) మొదటి విడుత, 6.5 కోట్ల మందికి రెండో విడుత, 3.85 కోట్ల మందికి మూడో విడుత చెల్లింపులు జరిపారు.

గృహనిర్బంధం నుంచి సజ్జాద్ లోన్ విడుదల

శ్రీనగర్/న్యూఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లో నిర్బంధంలో ఉన్న నేతల విడుదల కొనసాగుతున్నది. బుధవారం పీపుల్స్ కాన్ఫరెన్స్ చైర్మన్ సజ్జాద్ లోన్, పీడీపీ నేత వహీద్ పర్రాను అధికారులు విడుదల చేశారు. జమ్ముకశ్మీర్‌కు స్వయంప్రతిపత్తినిచ్చే ఆర్టికల్ 370ని కేంద్రం రద్దు చేయడంతో పలువురు కీలక నేతలు గృహనిర్బంధంలో ఉన్న విషయం తెలిసిందే. శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నందున దశల వారీగా నేతలను విడుదల చేస్తున్నారు. తాజాగా సజ్జాద్ లోన్, వహీద్ పర్రాను విడుదల చేశారు. ఇంకా నేషనల్ కాన్ఫరెన్స్ నేతలు ఫరూఖ్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా, పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ నిర్బంధంలోనే ఉన్నారు.

చైనాలో తగ్గుతున్న కరోనా కేసులు

బీజింగ్: చైనాతోపాటు ప్రపంచ దేశాలను వణికిస్తున్న ప్రాణాంతక వ్యాధి 'కరోనా' క్రమంగా తగ్గుముఖం పడుతున్నది. గత రెండు రోజులతో పోలిస్తే మంగళవారం కొత్తగా నమోదైన 'కరోనా' కేసులు తక్కువగా ఉన్నాయని చైనా తెలిపింది. మంగళవారం 3971 నూతన కేసులు నమోదయ్యాయని చైనా జాతీయ ఆరోగ్య కమిషన్ తెలిపింది. ఆదివారం 5,173 కేసులు, సోమవారం 5,072 నూతన కేసులు నమోదయ్యాయి. వుహాన్‌లో మరిన్ని ప్రత్యేక దవాఖానలను ఏర్పాటు చేయడంతో కరోనా కేసులు తగ్గుముఖం పడుతున్నాయని చైనా అధికారులు తెలిపారు. మరోవైపు మంగళవారంకల్లా 'కరోనా' వైరస్‌తో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 491 మందికి చేరుకున్నది. వ్యాధి సోకిన వారి సంఖ్య 24,324 మందికి చేరింది. వివిధ దేశాల్లో కరోనా వ్యాధి కేసులు 182కి పెరిగాయి. ఫిలిప్పైన్స్‌లో తొలి మరణం నమోదైంది.

ఢిల్లీని తగులబెడతారా?

కేజ్రీవాల్‌ను నిలదీసిన బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడినకొద్దీ ప్రత్యర్థుల మధ్య మాటల యుద్ధం మరింత తీవ్రమవుతున్నది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలను ఓడించడానికి ఢిల్లీని తగులబెడుతారా? అని ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా నిలదీశారు. 'కేజ్రీవాల్ జీ! మీ వల్లే ఢిల్లీలో పరిస్థితి ఇలా ఉంది. ఇంతకు ముందు జామియా, శీలంపూర్‌లలో మీరు మూకలను ప్రేరేపించారు. న్యూఫ్రెండ్స్ కాలనీలో, షాహీన్‌బాగ్ ధర్నాలో ఆస్తులను దహనం చేసేలా, రాళ్లు రువ్వేలా ప్రోత్సహించారు. తర్వాత వారి (నిరసనకారులపై) పై మీ పార్టీ కార్యకర్తతో కాల్పులు జరిపించారు. మోదీ-షాలను ఓడించేందుకు ఢిల్లీని తగులబెడతారా?' అని బుధవారం హిందీలో ట్వీట్ చేశారు. గతవారం షాహీన్ బాగ్ నిరసన ప్రాంతం వద్ద కాల్పులు జరిపిన కపిల్ బైసాలా.. ఆప్ కార్యకర్త అని మంగళవారం పోలీసులు వెల్లడించిన విషయం తెలిసిందే.

నిరసనల్లో పిల్లలు వద్దు

సీజేఐకి సాహస బాలిక లేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: నిరసన ప్రదర్శనల్లో పిల్లలు పాల్గొనకుండా అడ్డుకోవాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి (సీజేఐ) 'జాతీయ సాహస పురస్కారం' పొందిన జెన్ గున్‌రతన్ సదావర్తె అనే 12 ఏండ్ల విద్యార్థిని లేఖ రాసింది. ఢిల్లీలోని షాహీన్ బాగ్‌లో సీఏఏ వ్యతిరేక నిరసనల సందర్భంగా చలికి తాళలేక నాలుగు నెలల పసికందు ఇటీవల ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో సీజేఐకి సదావర్తే లేఖ రాసింది. ఆ పసికందు హక్కులను పరిరక్షించడంలో నిర్వాహకులు విఫలమయ్యారని, ఫలితంగా ఆ శిశువు ప్రాణాలు కోల్పోయాడని ఆమె లేఖలో పేర్కొంది. ఇది క్రూరత్వంతో సమానమని చెప్పింది.

రామాలయ నిర్మాణానికి ట్రస్టు

మొదటిపేజీ తరువాయి...

ఆటంకం కాదని, తమ నుంచి అనుమతి తీసుకోవాల్సిన అవసరంలేదని తెలిపింది.

130 కోట్ల మందికి సెల్యూట్ చేస్తున్నా..

ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన క్యాబినెట్ భేటీలో ట్రస్ట్ ఏర్పాటుకు ఆమోదముద్ర వేశారు. అనంతరం లోక్‌సభలో మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర పేరుతో ట్రస్ట్ ఏర్పాటుచేసినట్టు ప్రకటించారు. 67.703 ఎకరాల భూమిని ఈ ట్రస్ట్‌కు బదిలీ చేస్తున్నట్టు చెప్పారు. ఈ ట్రస్ట్ పూర్తి స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్నారు. రామజన్మభూమి-బాబ్రీ మసీదు కేసులో సుప్రీంకోర్టు తుది తీర్పు వెలువరించిన తర్వాత దేశ ప్రజలు చారిత్రాత్మక రీతిలో స్పందించారని, ప్రజాస్వామ్య విధానాలపై విశ్వాసం ప్రకటించారని కొనియాడారు. ఈ నేపథ్యంలో 130 కోట్ల మంది భారతీయులకు సెల్యూట్ చేస్తున్నట్టు చెప్పారు. అదేవిధంగా మందిర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సభ్యులందరినీ కోరారు. ఈ సందర్భంగా అధికార పక్ష సభ్యులు 'జై శ్రీరాం' నినాదాలు చేశారు. 'హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, బౌద్ధులు ఇలా ప్రతి ఒక్కరూ దేశంలో భాగమే. మనది చాలాపెద్ద కుటుంబం. మన సంస్కృతి, సంప్రదాయాలు వసుధైక కుటుంబం, సర్వేజనా సుఖినోభవంతు వంటి విలువలను ఉద్బోధించాయి. మా ప్రభుత్వం వాటి స్ఫూర్తిగా ముందుకుసాగుతున్నది. సమాజంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందేలా పథకాలు రూపొందిస్తున్నది' అని మోదీ పేర్కొన్నారు.

లోక్‌సభలో మాట్లాడుతున్న మోదీ

దళితులకు శాశ్వత సభ్యత్వం

శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌లో 15 మంది సభ్యులు ఉంటారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. ప్రధాని ప్రకటన అనంతరం అమిత్ షా ఒక ప్రకటన విడుదల చేశారు. ట్రస్ట్‌లో దళిత సామాజిక వర్గం నుంచి కచ్చితంగా ఒకరికి ప్రాతినిధ్యం ఉంటుందని స్పష్టం చేశారు. దళితులకు శాశ్వత సభ్యత్వం కల్పించినందుకు ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. ఇది సామాజిక సామరస్యాన్ని మరింత పెంచుతుందని హర్షం వ్యక్తం చేశారు. దేశ పౌరులంతా గర్వంగా ప్రకటించుకునే రోజు ఇదంటూ కొనియాడారు. ట్రస్ట్ పూర్తి స్వతంత్రంగా వ్యవహరిస్తుందని, మందిర నిర్మాణానికి సంబంధించిన ఎలాంటి నిర్ణయమైనా సొంతంగా తీసుకుంటుందన్నారు. 'లక్షల మంది ప్రజలు శతాబ్దాలుగా ఎదురుచూస్తున్న కల త్వరలో నిజమవుతుందని నాకు సంపూర్ణ విశ్వాసం ఉన్నది. వారు త్వరలోనే రామజన్మభూమిలో నిర్మించిన భారీ మందిరంలో శ్రీరాముడికి పూజలు చేస్తారు' అని అమిత్ షా పేర్కొన్నారు. మరోవైపు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యాలయాన్ని ఢిల్లీలోని గ్రేటర్ కైలాశ్ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నట్టు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తెలిపింది.

**మసీదు నిర్మాణానికి స్థలం కేట

గత ఐదేండ్లలో ఏడు ప్రభుత్వరంగ సంస్థల్లో 3.5 కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయారు. ప్రధాని ప్రజల ముందుకు వచ్చినప్పుడు ఆ విషయాలను ప్రస్తావించరు. ఉద్యోగాలు పోవటం కాకతాళీయం అంటారా, అదీ ఒక ప్రయోగం అంటారా?

ప్రియాంకా గాంధీ వాద్రా, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి

సీఏఏతో ముస్లింలకు ప్రమాదం ఏమీ లేదు. వారికి దాంతో నష్టం, కష్టం వస్తే దానికి వ్యతిరేకంగా మాట్లాడేవారిలో మొదటి వ్యక్తిగా నిలబడుతా. సీఏఏను వ్యతిరేకించే పార్టీలన్నీ స్వప్రయోజనాల కోసమే విమర్శిస్తున్నాయి.

రజనీకాంత్, సినీ నటుడు



చరిత్రలో నేడు

1819

బ్రిటన్ వ్యాపారకేంద్రంగా సింగపూర్‌ను ప్రకటించిన స్టామ్‌ఫోర్డ్ రాఫెల్స్.

1921

చార్లీ చాప్లిన్ నటించిన 'ది కిడ్' సినిమా విడుదల.

1952

గ్రేట్ బ్రిటన్ రాణిగా ఎలిజబెత్-II

దేశద్రోహం, జాతి వ్యతిరేకి అనే వాటిని విచక్షణారహితంగా ప్రయోగించరాదని సుప్రీంకోర్టు చెప్పిన కొన్నిరోజులకే కర్ణాటక పోలీసుల మితిమీరిన ప్రవర్తన వెలుగులోకి వచ్చింది. కర్ణాటకలోని బీదర్‌లో ఒక పాఠశాల ఉపాధ్యాయుడు, విద్యార్థి తల్లిపై దేశద్రోహ నేరం కేసు పెట్టడం అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటకంలో ప్రధానిపై అభ్యంతరకరమైన విమర్శలు చేశారని ఆరోపిస్తూ కొందరు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో పోలీసులు వారిని అరెస్టు చేయటం గమనార్హం.

ది హిందూ

ఢిల్లీ ఎన్నికల్లో ఆప్, బీజేపీ నువ్వా నేనా అన్న చందంగా పోరాడుతున్నాయి. ఆప్ నేత కేజ్రీవాల్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత కేంద్రంలోని బీజేపీతో నిరంతర ఘర్షణ పడ్డారు. ఆ తర్వాత కొంత వెనక్కి తగ్గి పాలనపై దృష్టిసారించారు. విద్య, వైద్యం, మంచినీరు సరఫరాలో గత పాలనాకాలం కన్నా మెరుగైన సేవలు అందించే ప్రయత్నం చేశారు. బీజేపీ కూడా సమస్యలపై కాకుండా షాహీన్‌బాగ్ నిరసన ఉద్యమాన్నే ప్రధాన ప్రచారాస్త్రంగా చేసుకొని ముందుకుపోతున్నది. పాలనావిధానాలు, ప్రజా సమస్యలు ప్రచార నినాదాలు కాకపో వటం గమనించదగినది.

ది టైమ్స్ ఆఫ్ ఇండియా

గాంధీ మార్గం

కర్ణాటకలోని బీజేపీ నాయకుడు, పార్లమెంటు సభ్యుడు, అనంత్‌కుమార్ హెగ్డేకు రక్తం మరుగుతున్నది! గాంధీ మహాత్ముడెట్లా అవుతాడనేది ఆయన ఆగ్రహం. బ్రిటిష్‌వారు గాంధీ సత్యాగ్రహానికి భయపడి వెళ్లిపోలేదు, విరక్తి పుట్టి విడిచి వెళ్ళారనేది ఆయన చెబుతున్న చరిత్ర. హెగ్డే దృష్టిలో గాంధీ నడిపింది స్వాతంత్ర్య పోరాటమే కాదు. బ్రిటిష్‌వారితో కలిసి ఆడిన నాటకమది. ఈ కాలపు పిల్లల భాషలో చెప్పాలంటే అదొక 'ట్వంటీ ట్వంటీ మ్యాచ్'! వక్రీకరించిన చరిత్రనే ఇప్పుడు మనం చదువుతున్నామనేది ఆయన బాధ. ఈయన మాటలకు దేశమంతా గగ్గోలు పుట్టడంతో ఆయన సంజాయిషీ ఇచ్చుకున్నారు. తాను గాంధీ పేరే వాడలేదని అంటున్నారు. నిజమే గాంధీ పేరు వాడకపోవచ్చు. కానీ ఆయన మాటలన్నీ వింటే గాంధీని, మహాత్ముడి సారథ్యంలో ఈ దేశ ప్రజలు సాగించిన అహింసాయుత స్వాతంత్ర్య పోరాటాన్ని కించపరిచారనేది స్పష్టంగా తెలుస్తూనే ఉన్నది. ఆమరణ ఉపవాస దీక్షలను, సత్యాగ్రహాన్ని అపహాస్యం చేస్తూ తాను గాంధీని అనలేదనడం అర్థం లేని వాదన. హెగ్డే తమ ప్రసంగంలో చెప్పినట్టు– స్వాతంత్ర్య పోరాటం జరిపిన వారిలో భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి విప్లవకారులు ఉన్నమాట వాస్తవం. వీరు సాయుధ మార్గాన్ని నమ్మారు. వారి త్యాగనిరతిని ఎవరూ తప్పుపట్టడం లేదు. హరిహర, బుక్కారాయలకు మార్గనిర్దేశనం చేసిన విద్యారణ్యుడి వంటివారిని కూడా హెగ్డే రెండవ రకం దేశభక్తులుగా పేర్కొన్నారు. చరిత్రలో ఎవరి స్థానం వారిది. ఎవరి పోరాట పంథా వారిది. ఒకరిని ప్రశంసించడం కోసం మిగతావారిని తూలనాడవలసిన అవసరం లేదు. స్వాతంత్ర్యోద్యమకారులు ఒక్కలాఠీ దెబ్బను తినలేదని, గాంధీ అహింసాయుత పోరాటాన్ని బ్రిటిష్‌వారితో లాలూచీ పడి నడిపారని చెప్పడమే అభ్యంతరకరం.

గాంధీ అనుసరించిన మతం కొత్తదేమీ కాదు. కోట్లాది భారతీయులు వేలాది ఏండ్లుగా అచరిస్తున్నదే. దానినే గాంధీ అనుసరించారు. అందుకనే ప్రజలు మహాత్ముడిలో తమను చూసుకున్నారు, ఆయనను అనుసరించారు. గాంధీని విమర్శిస్తే ఈ దేశ ప్రజలు మూకదాడులు చేయరు. పిస్తోలు పట్టుకొని బెదిరించరు. కానీ గాంధీని విమర్శించిన వారే తమ మాటలను వెనుకకు తీసుకుంటారు, సంజాయిషీ ఇచ్చుకుంటారు. ఇదే గాంధీకి, ఈ దేశ ప్రజలకున్న నైతిక బలం- అహింసాయుధం, సత్యాగ్రహం.

హెగ్డే మాటలపై దుమారం చెలరేగడంతో బీజేపీ పెద్దలు ఈ వ్యాఖ్యలను ఖండించేపనిలో పడ్డారు. ఆరెస్సెస్ మహాత్మాగాంధీని గౌరవంగా చూస్తుందని, ఇటువంటి చౌకబారు వ్యాఖ్యలను ఆమోదించదని కర్ణాటక బీజేపీ అధికార ప్రతినిధి అన్నారు. హెగ్డేకు తాఖీదు ఇచ్చినట్టు కూడా కేంద్ర నాయకులు చెబుతున్నారు. కానీ బీజేపీ నాయకుడు హెగ్డే నోటివెంట మహాత్మా గాంధీని, స్వాతంత్ర్య పోరాటాన్ని అవహేళన చేసే మాటలు రావడం యాదృచ్ఛికం కాదు. సంఘ పరివార్ ఆలోచనా విధానమే వారి నోటి వెంట ఇటువంటి మాటలను పలికిస్తున్నదనే అనుమానం కలుగుతున్నది. ఇదే హెగ్డే మూడేండ్ల కింద– రాజ్యాంగాన్ని సవరించి 'లౌకికత్వం' అనే పదాన్ని తొలిగిస్తామని అన్నారు. బీజేపీ నాయకులు తరచు గాడ్సేను కీర్తిస్తూ, రాజ్యాంగ విలువలను తృణీకరిస్తూ మాట్లాడుతూనే ఉన్నారు. గతంలో భోపాల్ ఎంపీ, ప్రజ్ఞాసింగ్‌ఠాకూర్ గాడ్సేను ప్రశంసిస్తూ మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌కు చెంది న బీజేపీ ఎంపీ సాక్షి మహరాజ్ కూడా గాడ్సేను దేశభక్తునిగా అభివర్ణించారు. హర్యానాకు చెందిన ఒక మంత్రి అనిల్ విజ్ కరెన్సీ నోట్లపై గాంధీ చిత్రాన్ని తొలిగించి మోదీ బొమ్మ పెడుతామన్నారు. హర్యానాలోని ఒక ప్రభుత్వశాఖ ఖాదీని ప్రచారం చేసే సందర్భంలో గాంధీ స్థానంలో మోదీ బొమ్మను ఇప్పటికే పెట్టింది. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి పలు ఉద్యమ ఘట్టాలలో ప్రజలతో పాటు పాల్గొనకుండా బ్రిటిష్ పక్షం వహించిన వారే స్వాంత్ర్యపోరాటాన్ని తప్పుపట్టడం ఆశ్చర్యకరం. గాంధీ నాయకత్వంలో దేశ ప్రజలు ఉద్యమిస్తున్నప్పుడు, బ్రిటిష్ వారి 'విభజించి పాలించు' విధానంలో పాచికగా మారి ముస్లింలీగ్‌తో చేతులు కలిపిన ఈ మతవాదుల వారసులే ఇప్పుడు గాంధీని, స్వాతంత్ర్య పోరాటాన్ని తప్పుపడుతున్నారు.

భిన్న మతభావనలు, సిద్ధాంతాలు గలవారు నిర్భయంగా వ్యక్తపరిచే, జీవించే లౌకిక ప్రజాస్వామ్యాన్ని నిర్మించాలనే నాటి స్వాతంత్ర్యోద్యమకారులు కోరుకున్నారు. మతవాదులు కూడా తమ సిద్ధాంతాలను చెప్పుకునే అవకాశాన్ని ఈ ప్రజాస్వామ్య దేశం కల్పించింది. కానీ వాస్తవాలను వక్రీకరించడమే అభ్యంతరకరం. గాంధీకి రహస్య అజెండాలు లేవు. తాను నమ్మినదే బోధించారు. తాను చెప్పినదే ఆచరించారు. ఆచరించినదే చెప్పారు. గాంధీ తనను ఏనాడూ పరిపూర్ణుడిగా భావించుకోలేదు. తాను నమ్మినదే పరమ సత్యమని చెప్పలేదు. ఆయన ఆత్మకథలో చెప్పిన అనుభవాలను, కార్యాచరణను సత్యంతో ప్రయోగాలుగా అభివర్ణించుకున్నారు. అనేకసార్లు ఆత్మవిమర్శ చేసుకునేవారు. గాంధీ అహింసను బోధించారు. కానీ ఏనాడు అధికారానికి తలవంచలేదు. హింసను ఎదుర్కొనే సాహసాన్ని ఆయన బోధించారు. గాంధీ తన దైవభక్తిని ఏనాడూ దాచుకోలేదు. అట్లాగని మత రాజకీయాలను ఏనాడూ ఆమోదించలేదు. గాంధీ అనుసరించిన మతం కొత్తదేమీ కాదు. కోట్లాది భారతీయులు వేలాది ఏండ్లుగా అచరిస్తున్నదే. దానినే గాంధీ అనుసరించారు. అందుకనే ప్రజలు మహాత్ముడిలో తమను చూసుకున్నారు, ఆయనను అనుసరించారు. గాంధీని విమర్శిస్తే ఈ దేశ ప్రజలు మూకదాడులు చేయరు. పిస్తోలు పట్టుకొని బెదిరించరు. కానీ గాంధీని విమర్శించిన వారే తమ మాటలను వెనుకకు తీసుకుంటారు, సంజాయిషీ ఇచ్చుకుంటారు. ఇదే గాంధీకి, ఈ దేశ ప్రజలకున్న నైతిక బలం- అహింసాయుధం, సత్యాగ్రహం.

జనగళం

ఆత్మగౌరవ ప్రతీక

మాఘ పున్నమున మేఘం మెరిసెను
ఆదివాసుల భక్తి పొంగెను
జన సముద్రం అడవికొచ్చెను
జే గంటల నాదం మోగెను
సమ్మక్కా.. సమ్మక్కా..!

పచ్చటి అడవులు వన్యప్రాణులు
ఆభరణాలు తల్లీ నీకు
తల్లి చేతితో నాటువైద్యం
గూడెం ప్రజల ఆయువు పెంచెను
శత్రువులను క్రూర మృగాలను
ధైర్యముతోటి ఎదురించే
యుద్ధవిద్యలు ప్రజలకు నేర్పేను
సమ్మక్కా.. సమ్మక్కా..!

కరువుతో ప్రజలు తల్లడిల్లితే
కప్పం కట్టబోమని తెగించి చెప్పె
వీర వణితలు రౌద్రం చూపె
కదం తొక్కి మరి యుద్ధం చేసె
పోరులో వీర మరణం పొందె
సమ్మక్కా.. సమ్మక్కా..!

చిలుకల గుట్టపై కుంకుమభరిణె
మళ్లీ పుట్టెను సమ్మక్క
తల్లి బాటలో నడిచిన పిల్లలు
ఎక్కుపెట్టిన బాణాలైరి
గూడెం కోసం కొడుకు త్యాగం
జంపన్నవాగుకు జీవమాయె
త్యాగాల బాటలో స్వేచ్ఛను వెతికినవమ్మా
సమ్మక్కా.. సమ్మక్కా..!

ఆదివాసుల పవిత్ర పూజలు
నైవేద్యంగా బెల్లం బుట్టలు
ఎల్ల లోకాలలో ఏడ చూడము
కుంభమేళాగా నీ జాతర జరుగు
నీ జాతరకొచ్చి మొక్కులు తీర్చితే
మాకు జన్మజన్మల పుణ్యం కలుగు
సమ్మక్కా.. సమ్మక్కా..!!

– వేల్పుల రాజు, 97019 33704

ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7.8.9. కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@ntnews.com Fax-040-23291118

ఆలోకన

టంకశాల అశోక్

మేధావులు కళ్ళు తెరుస్తారా?

ఐక్యరాజ్యసమితికి చెందిన యూఎన్‌డీపీ, తెలంగాణ రాష్ట్రానికి సుస్థిరాభివృద్ధి సాధనలో మొత్తం దేశంలోనే మొదటి ర్యాంకును ప్రకటించిందంటే మనకు అంతకన్న గర్వించదగింది, సంతోషించవలసింది ఉండదు. రాష్ట్ర ప్రభుత్వానికి అది అన్నింటికి మించిన కిరీటమవుతుంది. ఇది టీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకునేందుకు తనకుతాను ప్రకటించుకున్నది కాదు. ఈ ర్యాంకు ప్రకటన తర్వాతైనా ప్రతిపక్షాలు, అంతకన్నా ముఖ్యంగా కొందరు సినికల్ దివాంధ మేధావులు కళ్ళు తెరుస్తారా?

యూఎన్‌డీపీ (యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం) చేసిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (సస్టేనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్) సర్వే నివేదిక గత నెల 29న వెలువడింది. ఆ సర్వేకు సంబంధించి ముందుగా గుర్తించవలసిన విషయం ఒకటున్నది. ఇది రొటీన్‌గా జరిగే కేవలం ఆర్థికాభివృద్ధి సర్వే కాదు. అటువంటి సర్వేలలోనూ తెలంగాణ అగ్రగామిగా ఉంటున్నదనేది సరే. కానీ అందుకు భిన్నంగా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఆర్థికాభివృద్ధితో పాటు మానవాభివృద్ధి అంశాలు కూడా కొన్ని కలిసి ఉన్నాయి. ఇది గమనార్హమైన విషయం. ఒక దేశం లేదా రాష్ట్రం అభివృద్ధిని జీడీపీ శాతాలలో, తలసరి ఆదాయం అంకెలలో కొలిచి చూడటం ప్రభుత్వాలకు, సర్వే సంస్థలకు మొదటినుంచి ఆనవాయితీ అయిన పద్ధతి. కానీ ఆర్థికాభివృద్ధి ఎంత గొప్పగా ఉన్నా పేదరికం, పేదల సంఖ్య తగ్గకపోవడం, కొన్ని సందర్భాల్లో మరింత పెరుగుతుండటంతో జీడీపీ లెక్కలు అర్థరహితమనే విమర్శలు వచ్చాయి. దాంతో సుమారు మూడు దశాబ్దాల కిందటే ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి సూచికల పద్ధతిని ముందుకు తెచ్చింది. అందుకు పొడిగింపు అన్నట్లు ఈ 21వ శతాబ్దం ఆరంభంలో 'మిల్లెన్నియల్ డెవలప్‌మెంట్', 'సస్టేనబుల్ డెవలప్‌మెంట్' వంటి కొత్త ఆలోచనలు చేసింది. ఇటువంటివన్నీ ప్రధానంగా పేద దేశాలు, అక్కడి పేదల అభివృద్ధికి, సమతులనాభివృద్ధికి, సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేసేవి, అద్దం పట్టేవి. ఈ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ఐక్యరాజ్యసమితి అన్ని దేశాలకు సిఫార్సు చేసింది. ఆ మేరకు లక్ష్యాల సాధన ఏ విధంగా సాగుతున్నదో సంవత్సరాల వారీగా సర్వేలు చేస్తుంటారు.

ఇందులో తెలంగాణ వంటి ఒక కొత్త రాష్ట్రం, ఆరేండ్లయినా ఇంకా పూర్తిగా నిండని రాష్ట్రం, ఈ తరహా అభివృద్ధులకు ఇప్పటికే పేరు పడిన తమిళనాడు, కేరళ, కర్ణాటకలను సైతం మించిపోయి ఈసారి మొదటి స్థానాన్ని సాధించగలగటం నమ్మశక్యం కాని విషయమే. అయినప్పటికీ అది జరిగిందంటే, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన ప్రభుత్వం మొదటి నుంచి రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, సామాజికాభివృద్ధి గురించి స్పష్టమైన దార్శనికతతో, పట్టుదలతో పనిచేస్తూ వస్తున్నదాని ఫలితమేనని అంగీకరించకతప్పదు. ఆర్థికాభివృద్ధితోపాటు సుస్థిరాభివృద్ధి, మానవాభివృద్ధి ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రానికి ఒక తప్పనిసరి అవసరం. దేశ స్వాతంత్ర్యానికి పూర్వకాలపు బ్రిటిష్ వలస దోపిడీ దేశమంతా అనుభవించిన స్థితి కాగా, తెలంగాణ ఆ తర్వాత కాలంలోనూ సీమాంధ్ర ధనికులకు ఒక అంతర్గత వలసగా మారి దోపిడీకి గురైంది. ఇటువంటి స్థితి నుంచి రాష్ట్రాన్ని, ప్రజలను బయటకు తీసుకురావాలంటే కేవలం ఆర్థికాభివృద్ధి చాలదు. అందుకు పరిమితమైతే భారతదేశం ప్రపంచంలోని పది అతిపెద్ద ఆర్థికవ్యవస్థలలో ఒకటి అయి మానవాభివృద్ధిలో మాత్రం 129వ స్థానంలో ఉన్నట్లు, తెలంగాణలోనూ ఇదే వ్యత్యాసాల పరిస్థితి తయారయ్యేది. అట్లా జరుగటం లేదని ఇప్పుడు యూఎన్‌డీపీ నివేదిక చెబుతున్నది. వాస్తవానికి సుస్థిరాభివృద్ధి సూచికలలో తెలంగాణ ప్రగతి ఇంతకుముందు సంవత్సరాలలోనూ సంతృప్తికరంగానే ఉంది. ఈ సారి అది అన్ని రాష్ట్రాలను మించిపోయింది. ఈ ర్యాంకు రాగల సంవత్సరాలలో ఇదేస్థాయిలో ఉంటుందా లేక కొద్దిగా అటు ఇటు అవుతుందా అని విచారించనక్కరలేదు. ప్రధానమైన విషయం ప్రభుత్వానికి ఆ దృష్టి ఉండటం, ఆ దిశలో నిరంతర ప్రయాణం తెలంగాణ నేలకు, ప్రజలకు కావలసింది ఇది.

యూఎన్‌డీపీ పేర్కొన్న అంశాలను చూస్తే.. ఆ నివేదిక ప్రకారం ఆర్థికవృద్ధిలో 82 పాయింట్లతో తెలంగాణ మొదటి స్థానాన్ని ఆక్రమించింది. ఆర్థికమాంద్యం, జీఎస్టీ వసూళ్ల తగ్గుదల వల్ల ఆదాయం కొంత తగ్గటం వంటివి జరిగినా సొంత రాబడులు, సంపదలో వృద్ధిరేటు సుస్థిరంగా ఉన్నదని ఆ నివేదిక ప్రశంసించింది. ఇందులో తెలంగాణ పాయింట్లు నిరుడు 75 కాగా ఈసారి ప్రతికూల పరిస్థితులలోనూ 82కు పెరుగటం మామూలు కాదు. అదేవిధంగా రిజర్వ్ బ్యాంక్ నిబంధనలైన ఎఫ్ఆర్‌బీఎం (ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్) కింద జీఎస్‌డీపీ (గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడ్యూస్ లేదా రాష్ట్ర స్థూల ఉత్పత్తి)లో 25 శాతం వరకు రుణాలు తీసుకునేందుకు అనుమతి ఉండగా, తెలంగాణ అంతకన్న ఎనిమిది శాతం తక్కువగా 17 శాతమే తీసుకున్నది. ఈ విషయంలో మహారాష్ట్ర (16.9) తర్వాత అతిస్వల్పమైన తేడాతో రెండవ స్థానంలో ఉన్నది. రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి లేదని, ఆర్థికవ్యవస్థ కుప్పగూలుతున్నదని, కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని నిరంతరం ఆరోపణలు చేసే ప్రతిపక్షాలు, మేధావులు ఈ వాస్తవాలను తెలుసుకోవటం మంచిది. వాస్తవానికి రాష్ట్రానికి ఆర్థిక విషయాలలో ఇటువంటి ర్యాంకులు తరచూ వస్తున్నాయి. కానీ ఈ సినిక్స్ వాటిని చదువరో లేక రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ఈ గోబెల్స్ ప్రచారాలు సాగిస్తుంటారో వారికే తెలియాలి.

ఆర్థికరంగానికి కీలకమైన మరొక అంశాన్ని చూస్తే.. నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయటంలో తెలంగాణ మార్కులు నిరుడు 63 కాగా, ఈసారి 93కు పెరిగాయి. 2014లో రాష్ట్రం ఏర్పడినపుడు విద్యుచ్ఛక్తి పరిస్థితి ఏమిటో ఇప్పుడు ఏ విధంగా ఉందో అందరికీ అనుభవంలోని విషయమే. రాష్ట్రావతరణ తర్వాత ప్రభుత్వం వెంటనే దృష్టి కేంద్రీకరించిన రంగాలు మూడు కాగా వాటిలో విద్యుత్తు ఒకటి. తక్కిన రెండు నీటి పారుదల, సామాజిక సంక్షేమం. వీటిలో విద్యుత్తు గృహావసరాలకే గాక సమస్త అభివృద్ధి రంగాలకు తప్పనిసరి అయింది. చూస్తుండగానే చక్కబడిన మొదటి రంగం కూడా ఇదే. ఈ విషయమై రాష్ట్రంలోని అన్ని వర్గాల నుంచి, జాతీయంగా కూడా ప్రశంసలు వస్తున్న సమయంలో కూడా మన ప్రతిపక్షాలు, కొందరు మేధావులు ఈ వాస్తవాన్ని గుర్తించనిరాకరించటం ఆశ్చర్యం.

పైన అనుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం సాధిస్తూ వస్తున్న ఇటువంటి అభివృద్ధికి రాష్ట్రంలో అంతర్గతంగానే గాక జాతీయస్థాయిలో, తరచు అంతర్జాతీయంగానూ వస్తుండిన ప్రశంసల నుంచి కళ్లు, చెవులు మూసుకున్న మన ప్రతిపక్షాలు, ఈ తరహా మేధావులు, అటువంటి సర్టిఫికెట్లు డబ్బిచ్చి కొనుక్కున్నవంటూ తమ వికృత ఆలోచనను బయటపెట్టుకున్నారు. వామపక్షాల వారు 'అంతా శూన్యం' అంటూ శూన్య గీతాలాపనలు చేశారు. ప్రస్తుతం సుస్థిరాభివృద్ధిలో లభించిన మొదటి ర్యాంకు ఐరాసకు చెందిన యూఎన్‌డీపీ నుంచి అయినందున, కనీసం ఈ సారైనా అదే వికృతత్వం ప్రదర్శించరని ఆశించాలి. వారు ఇప్పటికైనా అభివృద్ధిని గుర్తించి తమ ధోరణిని మార్చుకోవటం వాంఛనీయం. అటువంటి మార్పు ప్రజల దృష్టిలో తమ విశ్వసనీయతను కూడా పెంచగలదు. లోపాలను ఎత్తిచూపటంతో పాటు జరిగే మంచిని గుర్తించినప్పుడే అది నిర్మాణాత్మకత అయి తమకు విశ్వసనీయత ఏర్పడగలదని వారు ఇప్పుడైనా అర్థం చేసుకోవాలి.

ఆర్థికాభివృద్ధితో పాటు సామాజిక అభివృద్ధి కూడా జరిగినట్లయితేనే అది నిజమైన అర్థంలో అభివృద్ధి అవుతుంది. ఈ దృక్పథం సీఎం కేసీఆర్‌కు మొదటినుంచి స్పష్టంగా ఉంది. అందువల్లనే 'సంక్షేమం–అభివృద్ధి' తమ విధానమంటూ పరిపాలనా రథానికి వాటిని రెండు చక్రాలుగా మార్చుకున్నారు. అది యూఎన్‌డీపీ వారి 'సుస్థిరాభివృద్ధి లక్ష్యాల' సర్వే నివేదికలోనూ ప్రతిఫలించింది. ఉదాహరణకు, 'భూమి ఆధారంగా జీవితం'అనే అంశంతో ముడిపడింది వ్యవసాయం, నీటిపారుదల, రైతులు, కూలీలు, గ్రామీణ ఆర్థికవ్యవస్థ కాగా ఇందులో రాష్ట్రం గెలుచుకున్న పాయింట్లు 88. ప్రజాజీవనానికి, సామాజిక అభివృద్ధికి ఇదేవిధంగా కీలకమైన స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్యంలో వచ్చినవి 84 పాయింట్లు. శాంతిభద్రతలు, న్యాయంలో 77 పాయింట్లు. ఈ విధంగా వివిధ రంగాల అభివృద్ధి సుస్థిరంగానే గాక, ప్రజల మధ్య అంతరాలను తగ్గిస్తూ సమ్మిళితమైన రీతిలో సాగుతున్నదని యూఎన్‌డీపీ అభిప్రాయపడటం రాష్ట్రం గర్వించదగిన విషయం.

దీనంతటిని బట్టి ఈ రోజున దేశంలో వాంఛనీయమైన అభివృద్ధి నమూనాకు రూపకల్పన చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని చెప్పవచ్చు. దాని అర్థం జరుగవలసినవన్నీ జరిగిపోయాయని కాదు, ఉదాహరణకు– విద్య, ఆరోగ్యరంగాల్లో జరుగవలసింది ఇంకా ఉన్నది. ఈ విషయమై ప్రభుత్వం దృష్టిసారించటం మొదలైంది. అయితే, ఇందులోని పలు అంశాల్లో పౌర స్పృహ, భాగస్వామ్యం అవసరమనే గుర్తింపు, కార్యాచరణ ప్రజల వైపు నుంచి చాలా అవసరం. అప్పుడే సమగ్రాభివృద్ధి సత్వరం, సంపూర్ణం అవుతుంది.

ఆర్థికాభివృద్ధితో పాటు సామాజిక అభివృద్ధి కూడా జరిగినట్లయితేనే అది నిజమైన అర్థంలో అభివృద్ధి అవుతుంది. ఈ దృక్పథం సీఎం కేసీఆర్‌కు మొదటినుంచి స్పష్టంగా ఉంది. అందువల్లనే 'సంక్షేమం–అభివృద్ధి' తమ విధానమంటూ పరిపాలనా రథానికి వాటిని రెండు చక్రాలుగా మార్చుకున్నారు. అది యూఎన్‌డీపీ వారి 'సుస్థిరాభివృద్ధి లక్ష్యాల' సర్వే నివేదికలోనూ ప్రతిఫలించింది. ఉదాహరణకు, 'భూమి ఆధారంగా జీవితం'అనే అంశంతో ముడిపడింది వ్యవసాయం, నీటిపారుదల, రైతులు, కూలీలు, గ్రామీణ ఆర్థికవ్యవస్థ కాగా ఇందులో రాష్ట్రం గెలుచుకున్న పాయింట్లు 88. ప్రజాజీవనానికి, సామాజిక అభివృద్ధికి ఇదేవిధంగా కీలకమైన స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్యంలో వచ్చినవి 84 పాయింట్లు. శాంతిభద్రతలు, న్యాయంలో 77 పాయింట్లు. ఈ విధంగా వివిధ రంగాల అభివృద్ధి సుస్థిరంగానే గాక, ప్రజల మధ్య అంతరాలను తగ్గిస్తూ సమ్మిళితమైన రీతిలో సాగుతున్నదని యూఎన్‌డీపీ అభిప్రాయపడటం రాష్ట్రం గర్వించదగిన విషయం.

సంస్కృతి

రాజేష్ ఓస

ఆదివాసీల ఆత్మగౌరవ పండుగ

మేడారం సమ్మక్క–సారలమ్మ వన దేవతల జనజాతర ఆదివాసీలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే అడవి పండుగ. గిరిజనుల సంస్కృతి–సంప్రదాయాలకు, జీవన విధానానికి, వీరత్వానికి, కట్టుబాట్లకు, ఆత్మగౌరవానికి ప్రతీకలుగా వీరవనితలై నిలిచిన సమ్మక్క–సారలమ్మ చరిత్రను నేటికీ గిరిజనులు తమ మదిలో సజీవంగా నిలుపుకొని స్మరించుకుంటున్నారు. కాలక్రమేణా ఇది సకలజనుల పండుగగా మారింది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం జాతర. భారతదేశంలో కుంభమేళా తర్వాత అత్యధికులు హాజరయ్యే పండుగ ఇదే. అందుకే దీన్ని తెలంగాణ కుంభమేళా అంటారు. నాలుగురోజుల్లోనే దేశం నలుమూలల నుంచి కోటిన్నర మంది హాజరయ్యే అద్భుత అభయారణ్యంలో జరిగే జనజాతర ఇది. దీన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నది. మేడారం పూర్వపు వరంగల్ జిల్లా, నేటి ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం అనే గ్రామంలో జరుగుతున్నది.

మేడారం జాతరపై అనేక కథనాలున్నాయి. కానీ ఆదివాసి గిరిజన పూజారుల మౌఖికాధారాల ప్రకారం అధిక ప్రాచుర్యంలో ఉన్న కథ.. క్రీ.శ.–1158 నుంచి 1195 వరకు ఓరుగల్లు కేంద్రంగా కాకతీయ రాజు మొదటి ప్రతాపరుద్రుడు పాలించినట్టు చరిత్ర చెబుతున్నది. అప్పటి కాకతీయ సామ్రాజ్యంలో నేటి కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాంతంలోని పొలవాసను పాలించే గిరిజన దొర మేడరాజు, తన ఏకైక కుమార్తె సమ్మక్కను, అతని మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజుకిచ్చి వివాహం చేశాడు. సమ్మక్క–పగిడిద్దరాజు దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు సంతానం కలిగారు. రాజ్య విస్తరణ కాంక్షతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తాడు. ఆ దాడిని తట్టుకోలేక మేడరాజు, మేడారం పారిపోయి అజ్ఞాతవాసం గడుపుతుంటాడు. అయితే, మేడారాన్ని పాలించే కోయరాజు పగిడిద్దరాజు కాకతీయుల సామంతునిగా ఉన్నాడు. కరువు కాటకాల కారణంగా కప్పం కట్టలేకపోతాడు. కప్పం కట్టకపోవడమేగాక, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం కాకతీయ రాజుకు కన్నెర్ర అయ్యింది. సార్వభౌమునికి వ్యతిరేకంగా కోయల్లో తిరుగుబాటు భావాలు నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణంతో పగిడిద్దరాజుపై ప్రతాపరుద్రుడికి కోపమొచ్చింది. పగిడిద్దరాజును అణిచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో సహా మాఘశుద్ధ పౌర్ణమి రోజున మేడారంపై దండెత్తాడు.

సామంతుడైన పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క, నాగమ్మ, జంపన్న, గోవిందరాజులు వేర్వేరు ప్రాంతాల నుంచి ఆదివాసీ సంప్రదాయ ఆయుధాలతో వీరోచితంగా పోరాటం చేస్తారు. కానీ, సుశిక్షితులైన కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక మేడరాజు, పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజులు యుద్ధంలో మరణిస్తారు. ఓటమి వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడుతాడు. అప్పటినుంచి సంపెంగవాగు జంపన్నవాగుగా ప్రసిద్ధి చెందింది.

వీరోచిత పోరాటం–సమ్మక్క అదృశ్యం: యుద్ధంలో కాకలుదీరిన కాకతీయుల సైన్యాన్ని సమ్మక్క ముప్పుతిప్పలు పెట్టింది. వీరోచితంగా పోరాడింది. గిరిజన మహిళ

ఘనంగా ధ్వజారోహణం

యాదాద్రిభువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ: యాదాద్రి పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ధ్వజారోహణను వైభవంగా నిర్వహించారు. భేరిపూజ, గరుత్మంతుడితో దేవతా హ్వానం తంతును సంప్రదాయబద్ధంగా చేపట్టారు. శుక్రవారం నిర్వహించే కల్యాణోత్సవానికి సంబంధించి గురువారం శ్రీవారు పెండ్లికొడుకుగా ముస్తాబు కానున్నారు. ఈ సందర్భంగా ఎదుర్కోలు ఉత్సవం, వివాహ నిశ్చయ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను ఉదయం పంచామృతాలతో ముస్తాబు చేసి పుష్పాలతో అలంకరించారు. ఈ వేడుకలో ఆలయ ఈవో ఎన్ గీత, అనువంశిక ధర్మకర్త బీ నర్సింహమూర్తి, ఏఈవో దోర్బల భాస్కర్‌శర్మ, మేడి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి పాతగుట్టలో గరుత్మంతుడికి పూజలు చేస్తున్న అర్చకులు

మహబూబ్‌నగర్ జిల్లా మన్యంకొండ శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలో గ్రామోత్సవం కనులపండువగా సాగింది. లక్ష్మీదేవి సహిత వేంకటేశ్వరుడి ఉత్సవ విగ్రహాలను పట్టణంలో ఊరేగించారు. వేదమంత్రాలు, సన్నాయి వాయిద్యాలు, భక్తుల మధ్య స్వామి వారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. - మహబూబ్‌నగర్ రూరల్

పల్లెల్లో ట్రాక్టర్ల పరుగులు

పారిశుద్ధ్య పనులకు వినియోగం
ఇప్పటికే 6,017 పంచాయతీలకు చేరిన ట్రాక్టర్లు
మూణ్నాలుగు రోజుల్లో మరో 4,534 గ్రామాలకు..
ట్రాక్టర్‌తోపాటు రెండు అరలతో ట్రాలీ
హరితహారం మొక్కల సంరక్షణకు ట్యాంకర్
గుంతల చదును, పిచ్చిమొక్కల తొలగింపునకు బ్లేడ్
గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు

హైదరాబాద్, నమస్తేతెలంగాణ:

పారిశుద్ధ్య పనుల నిర్వహణకు పల్లెల్లో ట్రాక్టర్లు పరుగులు తీస్తున్నాయి. ప్రతి గ్రామానికి ఓ ట్రాక్టర్ ఉండాలని సీఎం కేసీఆర్ ఆదేశించడంతో ఇప్పటికే 6,017 ట్రాక్టర్లు ఆయా పంచాయతీలకు చేరగా, మరో మూడు, నాలుగు రోజుల్లో 4,534 ట్రాక్టర్లు పంపిణీ చేయనున్నారు. వీటి నిర్వహణకు గాను మల్టీ పర్పస్ ఉద్యోగులను సైతం నియమించారు. పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఇప్పటికే రెండు విడుతల్లో పల్లె ప్రగతి ప్రణాళికను అమలు చేయగా.. అదే స్ఫూర్తి నిరంతరం కొనసాగాలని ప్రభుత్వం భావిస్తున్నది. ప్రధానంగా పరిశుభ్రత, హరితహారం కోసం ప్రతి పంచాయతీకి ట్రాక్టర్‌తోపాటు పలు యంత్రాలను తీసుకోవాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. పంచాయతీలకు ప్రతినెలా విడుదల చేసే రూ.339 కోట్ల నిధుల నుంచి ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది నియామకంలో ట్రాక్టర్ డ్రైవింగ్ వచ్చిన వారు కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు.

6,017 ట్రాక్టర్లు పంపిణీ

ప్రస్తుత నివేదికల ప్రకారం రాష్ట్రంలో 6,017 ట్రాక్టర్లను కొనుగోలు చేసి ఇటీవల పంచాయతీలకు అప్పగించారు. గ్రామ పంచాయతీ పరిధిలో జనాభాను పరిగణలోకి తీసుకొని ట్రాక్టర్ల కొనుగోలు చేశారు. 500 లోపు జనాభా గల గ్రామ పంచాయతీకి 15 హెచ్‌పీ, 501 నుంచి 3 వేలలోపు జనాభా ఉన్న గ్రామ పంచాయతీకి 20, 21 హెచ్‌పీ, 3 వేలకుపైగా జనాభా కలిగిన గ్రామ పంచాయతీకి 35 హెచ్‌పీ నుంచి ఆపై కెపాసిటీ గల ట్రాక్టర్ కొన్నారు. ట్రాక్టర్ల కొనుగోలులో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించింది. దీనికోసం ప్రత్యేకంగా జిల్లాస్థాయి కమిటీ ఏర్పాటు చేయగా, ఈ కమిటీకి కలెక్టర్ ప్రాతినిధ్యం వహించారు. ఈ కమిటీకి జిల్లా పంచాయతీ అధికారి కన్వీనర్‌గా ఉండగా డీఆర్‌డీవో, జిల్లా పరిశ్రమల అధికారి, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి సభ్యులుగా ఉండి ట్రాక్టర్లను కొనుగోలు చేశారు.

ట్రాక్టర్‌తోపాటుగా ట్రాలీలు...

ప్రతి పంచాయతీకి ట్రాక్టర్‌తోపాటు ట్రాలీని అందజేస్తున్నారు. ఈ ట్రాలీలో తడి,పొడి చెత్త సేకరణకు వీలుగా రెండు అరలు ఉండేలా డిజైన్ చేశారు. అదే విధంగా గ్రామాల్లో హరితహారం కార్యక్రమంలో విరివిగా మొక్కలు నాటిన నేపథ్యంలో వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. దీని కోసం వాటర్ ట్యాంకర్‌ను కూడా కొన్నారు. ఉదయం ట్రాక్టర్‌తో చెత్త సేకరణ చేసి, డంపింగ్‌యార్డుల్లో వేసి మధ్యాహ్నం ట్యాంకర్‌తో మొక్కలను నీటిని పట్టించే పనులు చేస్తున్నారు. అదేవిధంగా గ్రామంలో గుంతలు చదును చేయడం, పిచ్చి మొక్కలను తొలగించడం వంటి పనుల కోసం ట్రాక్టర్ బ్లేడ్ అందజేశారు. ఆయా గ్రామాలకు ట్రాక్టర్లు, ట్యాంకర్లు అందుబాటులోకి రావడంతో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్‌కు మంజూరైన ట్రాక్టర్‌ను నడుపుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి(ఫైల్)

మరో 4,534 ట్రాక్టర్లు రెడీ

రాష్ట్రంలో మొత్తం 12,751 గ్రామ పంచాయతీలు ఉండగా.. 14 గ్రామాల్లో ట్రాక్టర్లు, ట్రాలీలను విరాళంగా ఇచ్చారు. అదేవిధంగా 2,186 గ్రామ పంచాయతీలకు ఇప్పటికే ట్రాక్టర్లు ఉన్నాయి. మిగిలిన 10,551 పంచాయతీలకు ట్రాక్టర్లు కొనాల్సి ఉండగా.. 6,017 పంచాయతీలకు పంపిణీ చేశారు. మిగిలిన 4,534 పంచాయతీలకు ట్రాక్టర్ల కొనుగోళ్లు పూర్తి చేశారు. ఆయా కంపెనీలకు ఆర్డర్లు ఇవ్వడంతో దాదాపుగా వాటిని అందుబాటులోకి తెచ్చారు. వీటిని మూణ్నాలుగు రోజుల్లో పంపిణీ చేయనున్నట్టు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ రఘునందన్ రావు తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

కాంగ్రెస్, బీజేపీ అడ్రస్ గల్లంతు

విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

మోత్కూరు/తిరుమలగిరి: ప్రజాసంక్షేమాన్ని, అభివృద్ధిని పట్టించుకోని జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలను మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బొంద పెట్టారని.. రాష్ట్రంలో ఆ పార్టీల అడ్రస్ గల్లంతయ్యిందని విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు, చౌటుప్పల్, సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ పాలకవర్గాల పదవీ స్వీకారోత్సవ కార్యక్రమాలకు ఎమ్మెల్యే గాదరి కిశోర్, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి మంత్రి హాజరయ్యారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. దేశాన్ని డెబ్బై యేండ్లు పాలించిన ఏ జాతీయ పార్టీ ప్రభుత్వం చేయని గొప్ప సంక్షేమ పథకాలను తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. టీఆర్ఎస్ సర్కార్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు ప్రతి ఎన్నికలోనూ టీఆర్ఎస్‌కు అండగా నిలుస్తున్నారన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు తమకు కావాలని గుజరాత్, కర్నాటక ప్రజలు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా తీపిరెడ్డి సావిత్ర, తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని, వైస్‌చైర్మన్ రఘునందన్‌రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ వెన్‌రెడ్డి రాజుతో మంత్రి ప్రమాణం చేయించారు. అనంతరం మోత్కూరులో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ చింతల వరలక్ష్మి, విజయభాస్కర్‌రెడ్డి వంద మంది అనుచరులతో మంత్రి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. అర్వపల్లి మండలం తిమ్మాపురంలో కాంగ్రెస్ నాయకులు కారెక్కారు.

తెలంగాణ ప్రభుత్వం
సాగునీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
పర్యవేక్షక ఇంజినీరు వారి కార్యాలయం, నీటిపారుదల శాఖ సర్కిల్, వరంగల్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు సంఖ్య 46 నుండి 53/2019-20 తేది: 28-01-2020 మరియు 63/2019-20, తేది: 03-02-2020 (9 చెక్ డ్యాం పనులు)
వరంగల్ జిల్లాలో 9 చెక్ డ్యాంల నిర్మాణ పనుల కొరకు తేది: 05-02-2020 నుండి 12-02-2020 వరకు బిడ్లను ఆహ్వానించడమైనది. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ http://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.
సం/- పర్యవేక్షక ఇంజనీరు, ఐ అండ్ సి ఎసిడి, నీటిపారుదల శాఖ సర్కిల్, వరంగల్ ఫోన్: 0870-2577221
DIPR R.O.No. 648 PP/CL/Advt/1/2019-20 తేది: 05-02-2020

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడ:
రాజన్న సిరిసిల్ల జిల్లా.
Rc No. HS/51/2020, సంక్షిప్త టెండరు ప్రకటన తేది: 04-02-2020
మహాశివరాత్రి జాతర-2020కి సంబంధించి 19-02-2020 నుండి 23-02-2020 వరకు ఐదు(5) రోజుల కాలవ్యవధి కొరకు దేవస్థానానికి అవసరమైన స్వీపర్లు, స్కావెంజర్లు & శానిటరీ సూపర్‌వైజర్ల సరఫరా కొరకు ఇ-టెండర్లు కోరబడుతున్నవి. ఇ-టెండర్లలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు https://tender.telangana.gov.inకు లాగాన్ కావల్సిందిగా కోరబడుచున్నారు. సంప్రదించు నెంబర్లు: 94905 25578, 81212 69879 & 99636 07403.
DIPR RO.No. 646-PP/CL/ADVT/1/2019-20, Dt: 05-02-2020 సం/- ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (F.A.C.)

తెలంగాణ ప్రభుత్వము
సాగునీటి పారుదల వలయము, నిజామాబాద్ జిల్లా
టెండరు ప్రకటన
టెండర్ నోటీసు నంబర్ 09/2019-20 తేది: 01-02-2020 పనులకు గాను రూ. 295.58 లక్షలకు లభ్యమగు తేది: 04-02-2020 నుండి 11-02-2020 వరకు టెండర్లు ఆహ్వానించనైనది. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in లో చూడగలరు. పర్యవేక్షక అభియంత, సాగునీటి పారుదల వలయము, నిజామాబాద్ జిల్లా
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, I & CADD., (FAC) ఇరిగేషన్ సర్కిల్, నిజామాబాద్ జిల్లా
DIPR R.O.No. 652 PP/CL/Advt/1/2019-20 తేది: 06-02-2020

తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ హౌసింగ్ బోర్డ్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
No. 02/CE/AE1/THB/2019-20 తేది: 03-02-2020
దిగువ పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై తెలంగాణ హౌసింగ్ బోర్డ్ టెండర్లు కోరుతోంది. (1) హైదరాబాద్, ఎం.జె.రోడ్డు వద్ద గల మనోరంజన్ కాంప్లెక్స్, బ్లాక్ నం. ఎం4, గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రత్యేక మరమ్మతులు, బాయిలెట్లు నవీకరణ, అంతర్గత పెయింటింగ్ ఏర్పాటు మరియు ప్రత్యేక మరమ్మతు పనులు. **అంచనా వ్యయం: రూ. 10.30 లక్షలు.** (2) హైదరాబాద్ సర్కిల్-I మరియు హైదరాబాద్ సర్కిల్-II అధికార పరిధి క్రింద గల డివిజన్స్‌లోని తెలంగాణ హౌసింగ్ బోర్డ్ యొక్క బహిరంగ ఖాళీ భూముల కాపలాకు సెక్యూరిటీ గార్డులు ఏర్పాటు చేయుట. **అంచనా వ్యయం: రూ. 132.00 లక్షలు.** (3) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కూకట్‌పల్లి, కెపిహెచ్‌బి కాలనీ వద్దగల 270 HIG (సంపూర్ణం) ఫ్లాట్స్, వెంచర్-III, ఫేజ్-XVలలో సదుపాయ నిర్వహణ సేవలు కల్పించుట. **అంచనా వ్యయం: రూ 45.50 లక్షలు.** (4) హైదరాబాద్, నాంపల్లి, ఎం.జె.రోడ్డు, గగన్‌విహార్ బిల్డింగ్ వద్ద ప్రహరీ గోడపై కన్కార్డిన కాయిల్ ఫెన్సింగ్, CCTV కెమెరాలు, లైటింగ్ సిస్టమ్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్స్ ఏర్పాటుచేయుట. **అంచనా వ్యయం: రూ. 5.60 లక్షలు** (5) హైదరాబాద్, ఎం.జె.రోడ్డు, గృహకల్ప ఆవరణ, బ్లాక్ నం.7లోని 2వ & 3వ అంతస్తుల కోసం ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ఎలివేటర్ ఏర్పాటు చేయుట. **అంచనా వ్యయం: రూ 13.13 లక్షలు.** (6) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ (మం) గాజుల రామారం (గ్రా) వద్ద సర్వే నం. 49/6 నుండి 49/9లో DILL భూమి వద్ద ప్రీ ఫ్యాబ్రికేటెడ్ ప్రహరీ గోడ ఏర్పాటుచేయుట. **అంచనా వ్యయం: రూ. 23.65 లక్షలు. క్ర.సం. 1 నుండి 3 వరకు గల పనుల కోసం: బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ, సమయం:** 11-02-2020న సా. 6.00 గం. **బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది, సమయం:** 28-02-2020న సా. 4.00 గం. **క్ర.సం. 4 నుండి 6 వరకు గల పనుల కోసం: బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది, సమయం:** 18-02-2020న సా. 6.00 గం., **బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది, సమయం:** 06-03-2020న సా. 4.00 గం. గమనిక: వివరాలు, నియమ నిబంధనలు, సవరణ మొదలగునవి https://tender.telangana.gov.in వద్ద గల ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
సం/- (కె. శ్రీనివాస్) చీఫ్ ఇంజినీర్, THB, హైదరాబాద్
DIPR R.O.No. 644 PP/CL/Advt/1/2019-20 తేది: 05-02-2020

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర
నీటి సరఫరా & మురుగునీటి పారుదల మండలి
చీఫ్ జనరల్ మేనేజర్ (Engg) కార్యాలయం, రెవెన్యూ సర్కిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-04.
టెండరు ప్రకటన
పని పేరు: 5 సంవత్సరాల లోపు మీటర్ల యొక్క డేటా నిర్వహణ మరియు O&M, మీటర్ల నుండి డేటా ఆటోమేటిక్ సేకరణ నిమిత్తం HMWSSB అధికార పరిధిలో (మీటర్లు IP 68 యొక్క రక్షిత తరగతి మరియు FCRI (ఫ్లూయిడ్ కంట్రోల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) నుండి చెల్లుబాటగు లైఫ్ సైకిల్ టెస్ట్ సర్టిఫికేట్‌తో BIS/OIM L-R49/CE/MID (మెజరింగ్ ఇన్‌స్ట్రుమెంట్స్ డిరెక్టివ్)-2014/32/EU సర్టిఫికేషన్ మార్క్‌తో ఇటీవలి సవరణలతో ISO 4064:2005కు అనుగుణంగా వుండాలి) 25mm దయా మరియు ఆపైగల సైజుల కోసం గృహేతర మరియు అత్యధికంగా వినియోగించే వినియోగదార్ల కోసం LoRaWAN ఉపయోగిస్తూ ఆటోమేటిక్ మీటర్ రీడింగ్‌తో స్మార్ట్ మీటర్లు-అల్ట్రాసోనిక్ టైప్ మీటర్ల తయారీ, సరఫరా, బట్వాడా, స్థాపన, యాక్టివేషన్ మరియు పనిచేయించుట.

క్రమ	ఇ' టెండరు నెం. & తేది	ECV మొత్తం రూ.లలో
1	EP No: 129 / CGM(E) / RC / స్మార్ట్ మీటరింగ్ ప్రాజెక్ట్ /2019-20, Date: 05.02.2020	రూ.1,73,69,321.00
2	EP No:130 / CGM(E) / RC / స్మార్ట్ మీటరింగ్ ప్రాజెక్ట్ /2019-20, Date: 05.02.2020	రూ.1,73,14,998.00
3	EP No: 131 / CGM(E) / RC / స్మార్ట్ మీటరింగ్ ప్రాజెక్ట్ /2019-20, Date: 05.02.2020	రూ.1,42,35,721.00
4	EP No: 132 / CGM(E) / RC / స్మార్ట్ మీటరింగ్ ప్రాజెక్ట్ /2019-20, Date: 05.02 -2020	రూ.1,60,70,586.00
5	EP No: 133 / CGM(E) / RC / స్మార్ట్ మీటరింగ్ ప్రాజెక్ట్ /2019-20, Date: 05.02.2020	రూ.1,76,12,597.00
6	EP No: 134 / CGM(E) / RC / స్మార్ట్ మీటరింగ్ ప్రాజెక్ట్ /2019-20, Date: 05.02.2020	రూ.1,30,45,360.00
7	EP No: 135/ CGM(E) / RC / స్మార్ట్ మీటరింగ్ ప్రాజెక్ట్ /2019-20, Date: 05.02.2020	రూ.1,63,34,962.00
8	EP No: 136/ CGM(E) / RC / స్మార్ట్ మీటరింగ్ ప్రాజెక్ట్ /2019-20, Date: 05.02.2020	రూ.1,70,25,395.00
9	EP No: 137/ CGM(E) / RC / స్మార్ట్ మీటరింగ్ ప్రాజెక్ట్ /2019-20, Date: 05.02.2020	రూ.1,41,02,668.00

1. బిడ్ వివరాలు & డాక్యుమెంట్ ఆన్‌లైన్ ద్వారా 08-02-2020న ఉ॥ 10.30 గం. నుండి లభిస్తాయి. బిడ్ దాఖలు ముగింపు తేది: 22-02-2020న మ॥ 3.00 గం.కు & ప్రీ-బిడ్ సమావేశం 12-02-2020న మ॥ 12.00 గం.కు జరుగుతుంది.
2. టెండరు కోరే అధికారి పేరు & చిరునామా: చీఫ్ జనరల్ మేనేజర్ (E), HMWSSB, రెవెన్యూ సర్కిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-04. ఫోన్ నెం: 040-23433933, Ext: 617.
సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (Engg.), రెవెన్యూ సర్కిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-500 004.

నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ సొసైటీ మాజీ చైర్మన్, మండలంలోని మోతె గ్రామానికి చెందిన సామ గంగారెడ్డి బుధవారం వేల్పూర్‌లో గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. - వేల్పూర్

రాష్ట్రంలో కరోనా వైరస్ లేదు

- గాంధీ దవాఖానలో ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు
- వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్

హుజూరాబాద్ నమస్తేతెలంగాణ: రాష్ట్రంలో కరోనా వైరస్ ప్రభావం లేదని, అనుమానితులకు పరీక్షలు చేసినా నిర్ధారణ కాలేదని వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టంచేశారు. బుధవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఈటల మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కరోనా వైరస్ గురించి భయపడాల్సిన అవసరం లేదన్నారు. జలుబు, దగ్గుతో ప్రారంభమై జ్వరం వస్తుందని, అనుమానం కలిగితే దవాఖానకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. చైనా నుంచి రాష్ట్రానికి వచ్చే వారికి గాంధీ దవాఖానలో అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 52 మంది నమూనాలను పరీక్షల కోసం పంపించగా అందులో 21 మందికి కరోనా లక్షణాలు లేవని తేలగా.. మిగతా వారి నివేదికలు రావాల్సి ఉన్నదని చెప్పారు. సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

ట్రిపుల్ ఐటీ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

సంజయ్(ఫైల్)

బాసర: హాస్టల్ భవనం పైనుంచి దూకి విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో బుధవారం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం కొలిప్యాక గ్రామానికి చెందిన బోన్ల సంజయ్ కళాశాలలో పీయూసీ-1 చదువుతున్నాడు. మంగళవారం రాత్రి సంజయ్ తన స్నేహితుడితో కలిసి సాయివరణ్ అనే విద్యార్థి ఉండే హాస్టల్ గదికి వెళ్లి ఓ అమ్మాయి విషయంలో గొడవపడ్డాడు. దీనిపై సాయివరుణ్ అధికారులకు ఫిర్యాదుచేయగా.. వారి తల్లిదండ్రులకు సమాచారమిచ్చి ఇద్దరినీ రాత్రంతా కంట్రోల్‌రూంలోనే ఉంచారు. బుధవారం ఉదయం 11 గంటల సమయంలో తాను మరుగుదొడ్డికి వెళ్లి వస్తానని చెప్పి సంజయ్ హాస్టల్ భవనం నాలుగో అంతస్తు పైనుంచి దూకాడు. గమనించిన విద్యార్థులు అధికారులకు చెప్పగా.. నిజామాబాద్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతున్నాడు.

ప్రేమజంట బలవన్మరణం

కులకచర్ల: తమ ప్రేమను పెద్దలు అంగీకరించరేమోనని భావించిన ఓ జంట ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం కామునిపల్లిలో బుధవారం చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం ప్రకారం.. కామునిపల్లికి చెందిన మమత(20), ప్రశాంత్(19) ప్రేమించుకున్నారు. వీరిద్దరు వరుసకు అక్కాతమ్ముడు కావడంతో పెద్దలకు విషయం తెలిస్తే ఏమవుతుందోనని భయపడ్డారు. బుధవారం ఉదయం ప్రశాంత్ ఇంట్లో ఇద్దరు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

సాగర్ ఎడమ కాల్వలో యువకుడి గల్లంతు

వేములపల్లి: నాగార్జునసాగర్ ఎడమ కాల్వ లో ప్రమాదవశాత్తు జారిపడి యువకుడు గల్లంతైన ఘటన బుధవారం నల్లగొండ జిల్లా వేములపల్లిలో చోటుచేసుకున్నది. ఎస్సై సుధీర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన కొత్వాల్ రాజు (27) మిర్యాలగూడకు వెళ్లి తిరుగు ప్రయాణమయ్యాడు. మార్గమధ్యంలో వేములపల్లి వద్ద సాగర్ ఎడమ కాల్వ కట్టపై బైక్ నిలిపి కాళ్లు కడుక్కోవడానికి నీటిలోకి దిగాడు. కాలు జారి పడిపోగా.. ప్రవాహానికి కొట్టుకుపోయాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు.

రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రూ.5 కే అందించే అన్నపూర్ణ భోజన పథకాన్ని ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు బుధవారం ప్రారంభించారు. అనంతరం క్యూలైన్‌లో నిల్చుని ప్రజలతో కలిసి భోజనం చేశారు. - వేములవాడ, నమస్తేతెలంగాణ

అదృశ్యమైన షాకీర్, సబేర్, సమీర్, నజరీన్

ఒకే కుటుంబానికి చెందిన
నలుగురు చిన్నారుల అదృశ్యం

మెదక్ జిల్లా తూప్రాన్‌లో ఘటన

తూప్రాన్ రూరల్:

మెదక్ జిల్లా తూప్రాన్‌లో నివాసం ఉంటున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చిన్నారులు బుధవారం అదృశ్యమయ్యారు. తూప్రాన్ ఎస్సై సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌కు చెందిన నస్రీన్ బాను తన భర్త జకీర్‌తో నెల రోజుల క్రితం గొడవపడింది. ఈ క్రమంలో తన పిల్లలు షాకీర్(10), సబేరా(8), నజరీన్(6), సమీర్(4)లను తీసుకొని మెదక్ జిల్లా తూప్రాన్‌లో ఉంటున్న అక్క పర్వీన్ ఇంటికి వచ్చి ఇక్కడే ఉంటున్నది. నాచారంలోని సీడ్స్ కంపెనీలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. బుధవారం ఉదయం 8గంటల ప్రాంతంలో నస్రీన్ డ్యూటీకి వెళ్లింది. అదే సమయంలో తన అక్కాబావ మెదక్ వెళ్లి మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో తిరిగొచ్చారు. డ్యూటీ ముగించుకొని సాయంత్రం ఇంటికి చేరుకున్న నస్రీన్ తన పిల్లలెక్కడ అంటూ అక్కాబావలను ప్రశ్నించింది. ఆడుకుంటామని చెప్పి వెళ్లారని వారు సమాధానమిచ్చారు. ఇరుగుపొరుగు వారిని ప్రశ్నించగా ఆచూకీ తెలియకపోవడంతో రాత్రి తూప్రాన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట

సమాచారమిస్తే బహుమతి
జిల్లాకో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
పకడ్బందీగా కొత్త మున్సిపల్ చట్టం

హైదరాబాద్, నమస్తేతెలంగాణ: పుట్టగొడుగుల్లా చేపడుతున్న అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. అనుమతుల్లేకుండా ఇండ్లు నిర్మిస్తే నోటీసుల్లేకుండానే కూల్చివేసేలా నిబంధనలు కఠినతరం చేసింది. మున్సిపల్ చట్టాన్ని పకడ్బందీగా రూపొందించింది. స్థానిక సంస్థల నుంచి అనుమతి లేకుండా ఇల్లు కడుతున్నా, నిబంధనలు అతిక్రమించి అదనపు అంతస్థులు వేస్తున్నా.. వాటి సమాచారాన్ని అందజేసేవారికి ప్రత్యేక బహుమతిని అందజేసేలా కొత్త చట్టంలో నిబంధన పొందుపర్చారు. సమాచారం ఇచ్చినవారి వివరాలను అధికారులు గోప్యంగా ఉంచుతారు. అనుమతుల్లేకుండా ఇల్లు కడుతున్నారని ఎవరైనా ఫిర్యాదుచేస్తే, వారం రోజుల్లో అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలని చట్టంలో స్పష్టం చేశారు. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, కొత్త మున్సిపాలిటీల పరిధిలోని పలు ప్రాంతాల్లో నేటికీ అక్రమ నిర్మాణాల తంతు కొనసాగుతూనే ఉన్నది. నిజాంపేట, ప్రగతినగర్, బాచుపల్లి, కూకట్‌పల్లి, భాగ్యనగర్‌కాలనీ, జయానగర్, బీరంగూడ, పటాన్‌చెరు, మేడ్చల్, షాద్‌నగర్, మణికొండ, అల్కాపురి, నెక్నాంపూర్, నార్సింగి, హయత్‌నగర్, బోడుప్పల్, ఘట్‌కేసర్ వంటి ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. కొందరు అక్రమార్కులు 300 గజాల్లో ఐదంతస్థులు కడుతుంటే

సెన్సెక్స్	నిఫ్టీ
41,143	12,089
↗ 353	↗ 109

ముడి చమురు (బ్రెంట్) ↗ 56.02 డాలర్లు

తీరొక్క కారు!

రెండేండ్లకొకసారి జరిగే వాహన పండుగ కొత్త కార్లతో కళకళలాడింది. దేశీయ, అంతర్జాతీయ వాహన తయారీ సంస్థలు తమ నూతన కార్లను గ్రేటర్ నోయిడా లోని ఆటో మొబైల్ ఎక్స్‌పో వేదికగా ప్రదర్శించాయి. కరోనా వైరస్ దెబ్బకు చైనాకు చెందిన కీలక ఆటోమొబైల్ సంస్థలు వెనుకడుగు వేయగా..మిగతా కంపెనీలు మాత్రం జోష్ పెంచాయి. చైనాకు చెందిన గ్రేట్ వాల్ మోటార్..భారత్‌లో బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించడం విశేషం. ఈ ఆటో ఎక్స్‌పోలో మారుతి, హ్యుందాయ్, టాటా మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, రెనో, మెర్సిడెజ్-బెంజ్, ఫోక్స్‌వ్యాగెన్, స్కోడా, కియా, హెక్టార్‌లు తమ నూతన కార్లను ప్రదర్శించాయి. వీటిలో అత్యధికంగా విద్యుత్‌తో నడిచే కార్లు ఉన్నాయి. కరోనా వైరస్ ధాటికి అత్యధిక మంది మాస్క్‌లు ధరించి పాల్గొనడం విశేషం.

భారత్‌లో ఎంజీ రెండో ప్లాంట్

భారత్‌లో మరో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ ఎంజీ మోటార్ ఇండియా. ఇప్పటికే గుజరాత్‌లోని హలోల్‌లో జనరల్ మోటార్స్‌కు ఉన్న ప్లాంట్‌ను కొనుగోలు చేసిన సంస్థ..మరో యూనిట్‌ను నెలకొల్పే అవకాశాలున్నాయని కంపెనీ ఇండియా ప్రెసిడెంట్, ఎండీ రాజీవ్ చాబా తెలిపారు. ఈ యూనిట్‌లో ఏడాదికి లక్ష కార్లు ఉత్పత్తి అవుతుండగా, 2022 నాటికి ఉత్పత్తి సామర్థ్యాన్ని 2 లక్షలకు పెంచుకోనున్నట్లు ప్రకటించారు. నూతన ప్లాంట్‌కు సంబంధించి వచ్చే మూడు నుంచి నాలుగు నెలల్లో కొలిక్కి రానున్నట్లు చెప్పారు.

బెంజ్ నుంచి సరికొత్త కౌప్

జర్మనీకి చెందిన విలాసవంతమైన కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్..దేశీయ మార్కెట్లోకి రూ.2.42 కోట్ల విలువైన ఏఎంజీ జీటీ 63ఎస్ 4 మ్యాటిక్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. గంటకు 315 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు కేవలం ఐదు సెకండ్లలో 100 వేగాన్ని అందుకోనున్నది. నాలుగు డోర్లు కలిగిన ఈ కారును నోయిడాలో జరుగుతున్న ఆటో ఎక్స్‌పోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏప్రిల్‌లో దేశీయ విపణిలోకి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఈక్యూసీని విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది కూడా.

కియా నుంచి కార్నివాల్

దక్షిణకొరియాకు చెందిన వాహన తయారీ సంస్థ కియా మోటర్స్..బుధవారం ప్రీమియం మల్టీ పర్పస్ వాహనమైన కార్నివాల్‌ను విడుదల చేసింది. మూడు రకాల్లో లభించనున్న ఈ కారు రూ.24.95 లక్షలు మొదలుకొని రూ.33.95 లక్షల లోపు ధరను నిర్ణయించింది సంస్థ. ప్రస్తుత సంవత్సరం రెండో అర్ధభాగంలో విడుదల చేయనున్న సోనెట్ కాన్సెప్ట్ కారును సైతం ఆటోమొబైల్ ఎక్స్‌పోలో ప్రదర్శించింది. సెల్టాస్‌తో దేశీయ ఆటోమొబైల్ రంగంలోకి ప్రవేశించిన కియాకు కొనుగోలుదారుల నుంచి అనూహ్య స్పందన లభించింది.

ఎక్స్‌పో ఆకట్టుకున్న ద్విచక్ర వాహనం వెస్పా

10 లక్షల కాలుష్య రహిత కార్లు విక్రయిస్తాం: మారుతి

కాలుష్య రహిత వాహనాలపై మారుతి సుజుకీ దృష్టి సారించింది. వచ్చే కొన్నేండ్లలో పది లక్షల యూనిట్లను భారత్‌లో విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. వీటిలో సీఎన్‌జీ, స్మార్ట్ హైబ్రిడ్, విద్యుత్‌తో నడిచే వాహనాలు ఉన్నాయని మారుతి ఎండీ, సీఈవో కెనిచి అయుకవా తెలిపారు. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న విద్యుత్‌తో నడిచే వాహనాలపై విధించే కస్టమ్స్ డ్యూటీని పెంచడమేంటని మారుతి సుజుకీ ప్రశ్నించింది. సుంకం పెంచడం వల్ల దేశీయంగా విద్యుత్‌తో నడిచే కార్లను తయారు చేయడం అంత సులభతరం కాదని మారుతి ఎండీ, సీఈవో కెనిచి అయుకవా వ్యాఖ్యానించారు. కమర్షియల్ ఈవీలపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 40 శాతానికి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

8.25 లక్షలు

మహీంద్రా నుంచి ఈకేయూవీ 100

దేశీయ ఆటోమొబైల్ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా మార్కెట్లోకి ఎలక్ట్రిక్ కాంప్యాక్ట్ కారైన కేయూవీ100ని అందుబాటులోకి తీసుకొచ్చింది ఈ కారు ధరను రూ.8.25 లక్షలుగా నిర్ణయించింది. దేశీయంగా లభిస్తున్న అత్యంత చౌకైన ఎలక్ట్రిక్ కారు ఇదేనని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఒక్కసారి చార్జితో 145 కిలోమీటర్ల ప్రయాణించనున్న ఈ కారు కేవలం గంట వ్యవధిలో 80 శాతం బ్యాటరీ రీచార్జి కానున్నది.

రెండేండ్లలో మరో నాలుగు కార్లు: టాటా

ఆటోమొబైల్ రంగంపై మరింత పట్టు సాధించడానికి టాటా మోటర్స్ పావులు కదుపుతున్నది. వచ్చే రెండేండ్లకాలంలో దేశీయ మార్కెట్లోకి నాలుగు కార్లను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. వీటిలో ఎలక్ట్రిక్ కారుతో పాటు ఎస్‌యూవీ, విద్యుత్‌తో నడిచే బస్సు, ట్రక్కులు కూడా ఉన్నాయని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఆటో ఎక్స్‌పోలో 26 నూతన ఉత్పత్తులను ప్రదర్శించింది. వీటిలో 14 కమర్షియల్ వాహనాలు కాగా, 12 ప్యాసింజర్ వాహనాలు ఉన్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించడానికి ప్రత్యేక అవుట్‌లెట్లను ఏర్పాటు చేయబోతున్నట్లు టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ ప్రకటించారు.

23.71 లక్షలు

కోనా ధరను పెంచం: హ్యుందాయ్

ఎలక్ట్రిక్ వాహనమైన కోనా మోడల్ ధరను పెంచబోమని హ్యుందాయ్ మోటార్ ప్రకటించింది. ఎలక్ట్రిక్ వాహనాలపై దిగుమతి సుంకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికీ ఈ కారు ధరను పెంచే ఉద్దేశమేది లేదని హ్యుందాయ్ ఎండీ, సీఈవో ఎస్‌ఎస్ కిమ్ తెలిపారు. మేక్ ఇన్ ఇండియాను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. ప్రస్తుతం కోనా కారు రూ.23.71 లక్షలకు లభించనున్నది.

స్కోడా నుంచి కాన్సెప్ట్

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ స్కోడా..దేశీయ పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన మధ్యస్థాయి ఎస్‌యూవీ కాన్సెప్ట్ కారును ఆవిష్కరించింది. వచ్చే ఏడాది విడుదల చేయనున్న ఈ కారును ఇండియా 2.0 ప్రాజెక్టులో భాగంగా తయారు చేసినట్లు కంపెనీ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ జాక్ హోల్లియస్ తెలిపారు. వచ్చే మూడేండ్లకాలంలో దేశీయంగా వ్యాపారాన్ని విస్తరించడానికి 150 నగరాల్లో 200 విక్రయ, సర్వీసింగ్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం సంస్థ రూ.8 వేల కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నది.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayIndia

వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు కొరుతూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)

దిగువ పనుల కొరకు CAO (నిర్మాణం), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్ కోరుచున్నారు.

క్ర.సం. 01, **NIT No.:** 12-CAO-C-SC-2020 తేది : 03-02-2020, **పని పేరు :** విజయవాడ డివిజన్-కాజీపేట-విజయవాడ సెక్షన్-విజయవాడ-కొండపల్లి స్టేషన్ల మధ్య ప్రతిపాదిత మూడవ లైన్-కొండపల్లి నుండి విజయవాడ (రెండు యార్డులతో సహా) స్టేషన్ల మధ్య Ch.569010m నుండి 586500 (17.49 కి.మీలు) వరకు రైల్ జాయింట్స్ వెల్డింగ్ కొరకు సింగిల్ షాట్ క్రూసిబుల్ ఉపయోగించి ఆటోమెటిక్ ట్యాపింగ్ థింబుల్‌తో 60 Kg & 52 Kg 90 (UTS) రైల్ జాయింట్స్ మరియు ఇన్‌సిటు వెల్డింగ్ కొరకు AT వెల్డింగ్ పోర్షన్ సరఫరా. **అంచనా వ్యయం :** రూ. 75,78,560.00, **బయానా :** రూ. 1,51,600/-, **పూర్తి చేయు కాలం :** 06 (ఆరు నెలలు), **తెరచు తేది :** 03-03-2020న 15.00 గం.కు.

క్ర.సం. 02, **NIT No.:** 13-CAO-C-SC-2020 తేది : 03-02-2020, **పని పేరు :** సికింద్రాబాద్ డివిజన్-కాజీపేట-రాఘవాపురం సెక్షన్ - కాజీపేట-రాఘవాపురం స్టేషన్ల మధ్య మూడవ లైన్‌కు ప్రతిపాదన-కాజీపేట-రాఘవాపురం (కాజీపేట మరియు రాఘవాపురం యార్డ్‌లతో సహా) స్టేషన్ల మధ్య Ch: 366860m నుండి Ch: 283997m (82.86 కి.మీ) వరకు పాయింట్స్ మరియు క్రాసింగ్స్ పనుల కొరకు ఇన్‌సిటు రిపేర్/ ఫ్యాబ్రికేషన్‌కు ప్రతిపాదన. **అంచనా వ్యయం :** రూ. 1,15,20,000.00, **బయానా :** రూ. 2,07,600/-, **పూర్తి చేయు కాలం :** 06 (ఆరు నెలలు), **తెరచు తేది :** 03-03-2020న 15.00 గం.కు.

క్ర.సం. 03, NIT No. 14-CAO-C-SC-2020, తేది:03-02-2020, **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్-కాజీపేట-విజయవాడ సెక్షన్-కాజీపేట-కొండపల్లి స్టేషన్ల మధ్య విద్యుదీకరణతో మూడవ లైన్ ప్రతిపాదన-వరంగల్ (సహా) మరియు నెక్కొండ (సహా) స్టేషన్ల మధ్య కి.మీ. 373.00 నుండి కి.మీ. 407.00 వరకు 50mm గేజ్ స్టోన్ బల్లాస్ట్ సరఫరా మరియు డంపింగ్, రైల్స్ & స్లీపర్స్ రవాణా. **అంచనా వ్యయం:** రూ.12,15,16,540.00, **బయానా:** రూ. 7,57,600/-, **పూర్తిచేయుకాలం:** 06(ఆరు నెలలు), **తెరుచు తేది:** 03-03-2020న 15.00 గంటలకు.

క్ర.సం. 04, NIT No. 15-CAO-C-SC-2020, తేది: 03-02-2020, **పని పేరు:** విజయవాడ-విశాఖపట్నం లైన్ మరియు విజయవాడ-కాజీపేట లైన్‌కు అనుసంధానం చేసే విజయవాడ వద్ద ప్రతిపాదిత బై-పాస్ లైన్-విజయవాడ నార్త్ క్యాబిన్ మధ్య మరియు /గుడివాడ స్టేషన్ల సమీపాన మేజర్ బ్రిడ్జెస్ 7&8 మైనర్ బ్రిడ్జెస్, RUB/LHS, రిటెయినింగ్ వాల్ ఏర్పాటు చేయుట/ నిర్మాణం. **అంచనా వ్యయం:** రూ.28,92,26,984.43, **బయానా:** రూ. 15,96,100/-, **పూర్తిచేయుకాలం:** 12 (పన్నెండు నెలలు), **తెరుచు తేది:** 03-03-2020న 15.00 గంటలకు.

క్ర.సం. 05, NIT No. 16-CAO-C-SC-2020, తేది: 03-02-2020, **పని పేరు:** విజయవాడ డివిజన్-BZA-VSKPలైన్-BZA-KZJ లైన్ అను సంధానం చేసే ముస్తాబాద్ మరియు రాయనపాడు స్టేషన్స్ (బై-పాసింగ్ విజయవాడ జంక్షన్) మధ్య ముగింపుల వద్ద రైల్ ఓవర్ రైల్ (ROR) తో బై-పాస్-లైన్ ప్రతిపాదిత నిర్మాణం. VNC క్యాబిన్, గుణదల & ముస్తాబాద్ యార్డులలో స్టేషన్ బిల్డింగ్స్, రిలే, బ్యాటరీ & ఎక్విప్‌మెంట్ రూమ్స్, గూమ్‌టీస్, గేట్ లాడ్జీలు, ప్లాట్‌ఫాంలు నిర్మాణం మరియు ఇతర సంబంధిత సకల విధ పనులు **అంచనా వ్యయం:** రూ.6,83,99,837,30, **బయానా:** రూ. 4,92,000/-,**పూర్తిచేయు కాలం:**09 (తొమ్మిది నెలలు), **తెరుచు తేది:**03-03-2020న 15.00 గంటలకు.

క్ర.సం. 06, NIT No.17-CAO-C-SC-2020, తేది: 04-02-2020, **పని పేరు:** ముద్దనూరు-ముడిగుబ్బ స్టేషన్ల మధ్య (65 కి.మీ.లు) కొత్త BG లైన్ కొరకు నిఘా ఇంజినీరింగ్-కమ్-ట్రాఫిక్ సర్వే నిర్వహించుట మరియు ప్లాన్లతో రిపోర్ట్ దాఖలు మరియు సివిల్, Elec (జనరల్), Elec (TRD) మరియు ట్రాఫిక్ సర్వే అంచనాలు. **అంచనా వ్యయం:** రూ.3,46,645,00, **బయానా:** రూ. 6,900/-,**పూర్తిచేయు కాలం:** 06 (ఆరు నెలలు), **తెరుచు తేది:**03-03-2020న 15.00 గంటలకు.

క్ర.సం. 07, NIT No.18-CAO-C-SC-2020, తేది: 04-02-2020, **పని పేరు:** కాజీపేట-విజయవాడ సెక్షన్-కొండపల్లి-విజయవాడ స్టేషన్ల మధ్య ప్రతిపాదిత ప్యాచ్ ట్రిప్లింగ్-KI-RYP మధ్య Br.No. 776 ప్రతిపాదిత నిర్మాణం & మైనర్ బ్రిడ్జీల పొడిగింపు మరియు టవర్ కార్ షెడ్, అప్రోచ్ రోడ్ నిర్మాణం & ఇతర సకల విధ పనులు. **అంచనా వ్యయం:** రూ.4,56,55,634.18, **బయానా:** రూ. 3,78,300/-,**పూర్తిచేయు కాలం:**09 (తొమ్మిది నెలలు), **తెరుచు తేది:** 03-03-2020న 15.00 గంటలకు.

1. బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ **https://ireps.gov.in**కు లాగిన్ కండి.
2. బయానా మరియు టెండర్ డాక్యుమెంట్ ధర యొక్క చెల్లింపు IREPS నందు ఆన్‌లైన్‌పై ఏర్పాటు చెయ్యబడిన నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే ఫెసిలిటీల ద్వారా మాత్రమే జరుపవలెను.
3. టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజులోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
4. టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/నిర్మాణం/ సికింద్రాబాద్

ఇ-టెండరు కొరుతూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)

దిగువ తెలిపిన పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున CAO (కన్‌స్ట్రక్షన్), డ.మ. రైల్వే, సికింద్రాబాద్‌వారు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.1 NIT No: 10-CAO-C-SC-2020 తేది: 03.02.2020 **పని పేరు:** నాందేడ్ డివిజన్: 12 నెలల కాలవ్యవధి కొరకు NED డివిజన్ అధికార పరిధిలో ఎక్కడికైనా మరియు అకోలా-ఖాండ్వా మధ్య పని ప్రదేశానికి సైటు తనిఖీల కొరకు Dy.CE/C/AK యూనిట్ పరిధిలో పనిచేస్తూ XEN/C/ అకోలా కొరకు 12 నెలల కాలవ్యవధి కొరకు (1 నం. వాహనం) టాటా సుమో/ ఇన్నోవా / స్కార్పియో / జైలో/ డస్టర్/ క్వాలిస్/ఎర్టిగా వంటి ఒక నంబర్ నాలుగు చక్రాల MUV వాహనం (నాన్-AC) లేదా ఇదే రకమైన వాహనం అద్దెకు తీసుకొనుట. **అంచనా వ్యయం (రూ.):** 4,68,000/-, **బయానా (రూ.):** 9,400/-, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు (పన్నెండు నెలలు), **తెరుచు తేది:** 03.03.2020న 15.00 గం॥

క్ర.సం.2 NIT No: 11-CAO-C-SC-2020 తేది: 03.02.2020 **పని పేరు:** 9 నెలల కాలవ్యవధి కొరకు డ.మ. రైల్వే అధికార పరిధిలో ఎక్కడికైనా మరియు అక్కన్నపేట-మెదక్ మధ్య, SC-MUE-ADB సర్వే పనులకు పని ప్రదేశం తనిఖీల కొరకు Dy.CE/C/NZB @ SC యూనిట్ పరిధిలో AXEN/C/I/SC రాకపోకల కొరకు టాటా సుమో/ బొలెరో/ఇన్నోవా/స్కార్పియో/జైలో/డస్టర్/ క్వాలిస్/ఎర్టిగా వంటి ఒక నాలుగు చక్రాల బహుళ వినియోగ రోడ్డు వాహనం (MUV) (నాన్-AC) లేదా ఇదే రకమైన వాహనం అద్దెకు తీసుకొనుట. **అంచనా వ్యయం (రూ.):** 3,51,000/-, **బయానా (రూ.):** 7,000/-, **పూర్తిచేయు కాలం:** 09 నెలలు (తొమ్మిది నెలలు), **తెరుచు తేది:** 17.03.2020న 15.00 గం॥

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ **http://ireps.gov.in**కు లాగిన్ కాగలరు.
2) బయానా మరియు టెండర్ డాక్యుమెంట్ ధర యొక్క చెల్లింపు IREPS నందు ఆన్‌లైన్‌పై ఏర్పాటు చెయ్యబడిన నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే ఫెసిలిటీల ద్వారా మాత్రమే జరుపవలెను.
3) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజులోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
4) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కన్‌స్ట్రక్షన్, సికింద్రాబాద్

టెండరు నం. 57/REV/19-20/Sr.DEE/ M/HYB, Dt.31.01.2020

టెండరు నం. 57/REV/19-20/Sr.DEE/M/HYB, తేది: 31.01.2020, ముగింపు తేది: 24.02.2020న 15.00 గం॥కు సంబంధించి భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న Sr.DEE/M/HYB వారు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే తమ ఒరిజినల్/రివైజ్డ్ బిడ్లను దాఖలు చేయగలుగుతారు. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏదేని అటువంటి మాన్యువల్ ఆఫర్ స్వీకరించి నప్పటికీ తిరస్కరించబడుతుంది.

క్ర.సం. 01 పని వివరణ: టెండరు నం. 57-PA-19-20- Sr.DEE-M-HYB KRNT-PF 1 మరియు PF 2/3 పై ఒక్కొక్కదానికీ ఒక లిఫ్ట్ ఏర్పాటు చేయుట. **సుమారు వ్యయం (రూ.):** 1215304/-, **బయానా (రూ.):** 24300/-, **పూర్తిచేయు కాలం:** 3 నెలలు, **ముగింపు తేది:** 24.02.2020

వెబ్‌సైట్ వివరాలు: **www.ireps.gov.in** టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డ్ ప్రదేశం: Sr.DEE/M/HYB కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500025

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, హైదరాబాద్

A0177

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

ANDHRA BANK

ఆంధ్రా బ్యాంక్ లాభం

రూ.175 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ ఆంధ్రా బ్యాంక్ ఏకీకృత నికర లాభం ఈ ఆర్థిక సంవత్సరం (2019-20) మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో రూ.174.76 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం (2018-19) ఇదే వ్యవధిలో రూ.573.52 కోట్ల నష్టాలను చవిచూసింది. కాగా, ఆదాయం ఈసారి రూ.5,913.14 కోట్లుగా ఉంటే.. పోయినసారి రూ.5,609.43 కోట్లుగా ఉందని బుధవారం బ్యాంక్ రెగ్యులేటరీలకు తెలియజేసింది. స్టాండలోన్ ఆధారంగా రూ.162.80 కోట్ల నికర లాభాన్ని పొందింది. నిరుడు ఇది రూ.578.59 కోట్ల నష్టంగా ఉన్నది. స్థూల నిరర్థక ఆస్తులు (జీఎన్‌పీఏ) 17.26 శాతం పెరుగగా, ఎన్‌ఎన్‌పీఏ 6.36 శాతానికి తగ్గాయి. మొండి బకాయిల (ఎన్‌పీలు) కోసం కేటాయింపులు కూడా రూ.1,028.07 కోట్లకు దిగాయి. నిరుడు అక్టోబర్-డిసెంబర్‌లో రూ. 1,790.17 కోట్లుగా ఉన్నాయి.

సూరత్ డైమండ్‌కు వైరస్

8 వేల కోట్ల నష్టాల భయంలో పరిశ్రమ • హాంకాంగ్‌లో ఎమర్జన్సీయే కారణం

సూరత్, ఫిబ్రవరి 5: సూరత్ వజ్రాల పరిశ్రమ రాబోయే రెండు నెలల్లో దాదాపు రూ.8,000 కోట్ల నష్టాలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని పిస్తున్నది. ఇందుకు కారణం కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో హాంకాంగ్‌లో ప్రకటించిన అత్యవసర పరిస్థితే. సూరత్ డైమండ్ ఇండస్ట్రీ నుంచి పెద్ద మొత్తంలో ఎగుమతులు జరిగేవి హాంకాంగ్‌కే మరి. కానీ చైనాలో ప్రాణాంతక కరోనా వైరస్ విలయ తాండవం సృష్టిస్తుండటంతో హాంకాంగ్ ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలను తీసుకుంటున్నది. ప్రజలు బయటకు రాకపోవడం, అక్కడి సంస్థలు ఇంటి నుంచే పని చేయాలంటుండటంతో వీధులు బోసిపోతున్నాయి. ఫలితంగా అన్ని వ్యాపారాలపైనా ఈ ప్రభావం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. ప్రధానంగా ఇక్కడికి వచ్చే పర్యాటకులకు బ్రేక్ పడగా, వారి షాపింగ్ ఆదాయం దూరమైపోయింది. ఇప్పటికే మార్చి మొదటి వారం వరకు పాఠశాలలు, కళాశాలలకు హాంకాంగ్ సర్కారు సెలవులను ప్రకటించింది. దీంతో యువత సైతం ఇండ్లకే పరిమితం కావాల్సి వస్తున్నది. ఇది వాలెంటైన్స్ డే (ఫిబ్రవరి 14) అమ్మకాలను దెబ్బ తీస్తున్నది.

ఏటా రూ.50 వేల కోట్ల ఎగుమతులు

ఏటా హాంకాంగ్‌కు సూరత్ నుంచి సుమారు రూ.50,000 కోట్ల విలువైన సానబెట్టిన వజ్రాలు ఎగుమతి అవుతాయని రత్నాలు, ఆభరణాల ఎగుమతి ప్రోత్సాహక మండలి (జీజేఈపీసీ) ప్రాంతీయ చైర్మన్ దినేశ్ నవదియా తెలిపారు. సూరత్ వజ్రాల పరిశ్రమ మొత్తం ఎగుమతుల్లో ఇది 37 శాతమని చెప్పారు. కరోనా వైరస్ కారణంగా హాంకాంగ్‌లో నెల రోజులపాటు సెలవులను ఇచ్చారని, దీంతో అక్కడి గుజరాత్ ట్రేడర్ల కార్యాలయ సిబ్బందీ ఇప్పుడు భారత్‌కు వస్తున్నారన్నారు. ఈ విపత్కర పరిస్థితులు చక్కబడకపోతే సూరత్ డైమండ్ ఇండస్ట్రీకి చాలా పెద్ద ప్రమాదమని ఆయన ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి, మార్చి నెలలకుగాను రూ.8,000 కోట్ల నష్టాలను అంచనా వేశారు. దేశంలోకి దిగుమతయ్యే ముడి వజ్రాల్లో 99 శాతం వజ్రాలను సూరత్‌లోని సంస్థలే సానబెడుతున్నాయి. హాంకాంగ్ మార్కెట్ మీదుగానే సూరత్ సానబెట్టిన వజ్రాలు ప్రపంచ మార్కెట్‌కు వెళ్తాయని, అందుకే ఇప్పుడా దేశ ఎమర్జన్సీ మమ్మల్నీ వణికిస్తోందని వజ్రాల వ్యాపారి ప్రవీణ్ నానావతీ అన్నారు.

హ్యావెల్స్ అల్కలీన్ నీటి శుద్ధి యంత్రాలు

ప్రారంభ ధర రూ.15 వేలు

హైదరాబాద్, ఫిబ్రవరి 5: ప్రముఖ విద్యుత్ పరికరాల తయారీ సంస్థ హ్యావెల్స్..రాష్ట్ర మార్కెట్లోకి నూతన శ్రేణి నీటి శుద్ధి యంత్రాలను విడుదల చేసింది. ఈ సందర్భంగా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శశాంక్ శ్రీవాత్సవ మాట్లాడుతూ..అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన అల్కలీన్ శ్రేణి నీటి శుద్ధి యంత్రాలు రూ.15 వేలు మొదలుకొని రూ.24 వేల మధ్యలో లభించనున్నాయన్నారు. ఈ నూతన యంత్రాల ద్వారా లీటర్ నీటిలో సగం వృధా కానుండగా, మిగతా సగం శుద్ధి చేయనున్నదన్నారు. ప్రతియేటా 6 వేల లీటర్ల నీటిని శుద్ధి చేయనున్న ఈ యంత్రాల కోసం వార్షికంగా రూ.5 వేల నుంచి రూ.5,500 ఖర్చు కానున్నట్లు, అంటే లీటర్‌కు రూపాయి కంటే తక్కువ ఖర్చు అవుతుందన్నారు. ప్రస్తుతం నాలుగు రకాల అల్కలైన్ నీటి శుద్ధి యంత్రాలు మార్కెట్లో లభిస్తుండగా, త్వరలో మరో రెండు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. రూ.6 వేల కోట్ల స్థాయిలో ఉన్న నీటి శుద్ధి యంత్రాల మార్కెట్లో రూ.4,500 కోట్లు సంఘటిత రంగానికి చెందినది కాగా, మరో రూ.2 వేల కోట్లు అసంఘటిత రంగ సంస్థలదని ఆయన పేర్కొన్నారు.

కావేరి సీడ్స్ లాభంలో భారీ వృద్ధి

హైదరాబాద్, ఫిబ్రవరి 5: విత్తనాల తయారీ సంస్థ కావేరి సీడ్స్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. డిసెంబర్ 31తో ముగిసిన త్రైమాసికంలో రూ.8.53 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే సమయంలో ఆర్జించిన రూ.2.9 కోట్ల లాభంతో పోలిస్తే 193.28 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ విక్రయాలు రూ.84.77 కోట్ల నుంచి రూ.121.98 కోట్లకు చేరుకున్నాయి. నికరంగా 43.91 శాతం వృద్ధిని కనబరిచినట్లు కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది.

రూ.41 వేల దిగువకు పసిడి

రూ.396 తగ్గిన తులం ధర

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అతి విలువైన లోహాలకు దేశవ్యాప్తంగా డిమాండ్ పడిపోవడంతో బంగారం ధర ఏకంగా రూ.41 వేల దిగువకు పడిపోయింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పసిడి ధర రూ.396 తగ్గి రూ.40,871 వద్ద ముగిసింది. మంగళవారం రూ.41,267 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. పసిడితో పాటు వెండి కూడా మరింత బలహీనపడింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోవడంతో కిలో వెండి ధర రూ.179 తగ్గి రూ.46,881కి చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు తగ్గుముఖం పట్టడంతోపాటు డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ బలపడటం ధరలు తగ్గుముఖం పట్టడానికి ప్రధాన కారణమని బులియన్ వర్గాలు వెల్లడించాయి. ఈక్విటీ మార్కెట్లు వరుసగా రెండోరోజు భారీగా పుంజుకోవడంతో మదుపరులు తమ పెట్టుబడులను వీటివైపు మళ్లించడం కూడా ధరలు తగ్గడానికి మరో కారణమన్నారు. న్యూయార్క్ బులియన్ మార్

నమస్తే తెలంగాణ
జిందగీ
గురువారం 6 ఫిబ్రవరి 2020 WWW. NTNEWS.COM /nt.zindagi


సారలమ్మగద్దె ఫైల్ ఫొటో

ఈ ఇద్దరే.. మేడారం దేవదూతలు!

వనం జనమయ్యింది. జనం జాతరయ్యింది. ప్రకృతి పరవశించింది. ప్రపంచం తరించింది. నిలువెత్తు బంగారానికి నిలయమయ్యింది. మొదటిరోజు సారలమ్మ గద్దెపై కొలువుదీరి పూజలందుకుంది. జయజయధ్వానాల మధ్య జనంలోకి అడుగుపెట్టింది. నేడు సమ్మక్క రాక. దేవతలను నడిపించే.. వారితో మాట్లాడే ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. వారే కొక్కెర కృష్ణయ్య.. కాక సారయ్య. మేడారం దేవ దూతలు వీళ్లు!

గుడిలేని దేవతలకు దూతలుంటారా? పూజారులుంటారా? అనుకుంటారు కొందరు. ఒకసారి సమ్మక్క-సారలమ్మల జాతరను చూడండి. ఎంతో నిష్ఠ.. భక్తి వారిలో కనిపిస్తాయి. మొత్తం జాతరలో వీరే ప్రత్యేక ఆకర్షణ. ఒకరు సారలమ్మను తీసుకొస్తారు. ఇంకొకరు సమ్మక్కను తీసుకొస్తారు. ఇంతకూ వీరెవరు? వారికి అంత శక్తి ఉంటుందా? దేవతలు వారితో మాట్లాడతారా? తెలుసుకోవాల్సిన సందర్భమిదే.

కొక్కెర కృష్ణయ్య.. కాక సారయ్య వీళ్లే ఆ పుణ్యపురుషులు. అందరిలాగే మామూలు మనుషులు. కానీ రెండేళ్లకోసారి మహాశక్తి సంపన్నులు అవుతారు. వారి ఆజ్ఞ కోసం కోయజాతి సమస్తం ఎదురుచూస్తుంది. తల్లుల్ని తీసుకొచ్చే తనయులు వీళ్లు. ప్రకృతితో సంభాషించే అపురూప మహిమాన్వితులు.. దేవదూతలు. ప్రకృతిలోకి పరకాయ ప్రవేశం చేసి ప్రపంచ ప్రతినిధులుగా విశ్వజనావళి శ్రేయస్సు కోసం దైవంతో సంభాషించే అపురూప అసమాన్యులు. 'తల్లీ మిమ్ములను చేబూనే వరం మాకిచ్చావు. మాజాతిని కాపాడు' అని ప్రాధేయపడతారు. సామాన్యులే కావచ్చు. కానీ వీళ్లు చెప్పినట్టే దేవతలు వింటారు. దేవతలు చెప్పినట్టే వాళ్లు నడుచుకుంటారు. లోకాన్ని నడిపించమని వేడుకుంటారు.

కన్నెపల్లి నుంచి చిలుకలగుట్ట

ఇది మేడారం సందర్భం. పరమ పవిత్రంగా ప్రకృతికి ప్రణమిల్లే మేడారం. మేడారానికి ఈశాన్య దిక్కున ఉన్న చిలుకలగుట్ట నుంచి సమ్మక్కను గద్దెమీదికి తీసుకొచ్చేది కొక్కెర కృష్ణయ్య. మేడారానికి సమీపం మూడు కిలోమీటర్ల దూరంలో ఉండే కన్నెపల్లి నుంచి సారలమ్మను మేడారం తోడ్కొని వచ్చేది కాక సారయ్య. దైవ భాష తెలిసిన మనుషులు. ఇంతకీ మేడారంలో ఏముంది? ఏ శక్తి ప్రపంచం అంతా మేడారం వైపు అడుగులు వేసేలా చేస్తుంది. మేడారం సమ్మక్క-సారలమ్మలను కొలిచేందుకు ప్రతీ రెండేళ్లకోసారి మనుషులు చీమల పుట్టల్లోంచి దారులు తీస్తూ బారులు తీరుతారు. రెండేళ్ల కోసారి మనుషులు అసంఖ్యాకంగా తమ తమ భోగాలను మరచి, భాగ్యాలను విడిచి దండకారణ్యపు దారులకు దండం పెట్టేందుకు ఆసక్తి చూపిస్తుంటారు.

ప్రత్యేక జీవనశైలి

కొక్కెర కృష్ణయ్య, కాక సారయ్యలు మేడారం ప్రధాన వడ్డెలు. మండమెలిగే నుంచి తిరుగువారం దాకా పదిహేను రోజులపాటు వారి జీవన శైలి ప్రత్యేకం. రెండేళ్ల వీరిజీవితాల్లో నాలుగు రోజులు సకల ప్రపంచం వీరినే ఆచరిస్తుంది. వీరి మాటే వింటుంది. వీరు నడిచిన బాట లోనే అడుగులో అడుగేసి అలయ్ బలయ్ తీసుకుంటుంది. మేడారం పూజారులు అనగానే బయట ప్రపంచం ప్రచారం వేరు. ఈ నాలుగు రోజులు వారి ఆచరణ వేరు. ప్రచారానికి ఆచరణకు నడుమ భూమికి ఆకాశానికి ఉన్నంత తేడా ఉంది. మేడారం జాతర అంకురార్పణ మండమెలిగెతో మొదలవుతుంది. ఆ రోజు నుంచి తిరుగువారం దాకా ఆ ఇద్దరి వ్యవహార సరళి వైవిధ్యభరితమైంది. పదిహేను రోజులు ఉదయం, సాయంత్రం కోయగిరిజన సంప్రదాయాల్లో పూజలు నిర్వహిస్తారు.

కదిలొచ్చిన సారలమ్మ

నిన్న (ఫిబ్రవరి 5) సారలమ్మను కన్నెపల్లి నుంచి కాక సారయ్య గద్దెపైకి తీసుకొచ్చారు. ఈ ఘట్టం పూర్తికాగానే భక్తులు జంపన్నవాగులో స్నానం చేసి తడిబట్టలతో సారలమ్మకు సాష్టాంగ నమస్కారాలు చేశారు. దేవతా రూపాన్ని చేతబట్టుకొని కాక సారయ్య భక్తుల పైనుంచి నడిచి వెళ్లగా.. సారలమ్మే తమపైనుంచి వెళ్తున్న అనుభూతితో భక్తులు తరించిపోయారు. నేడు (ఫిబ్రవరి 6) ప్రధాన దేవత సమ్మక్క గద్దెపైకి వస్తారు. కొక్కెర కృష్ణయ్య ఒక్కరే చిన్న కాలిబాటన నడుచుకుంటూ చిలుకలగుట్టపైకి వెళ్లి అక్కడ రహస్య ప్రదేశంలో నిక్షిప్తమై ఉన్న సమ్మక్క వద్ద సుమారు మూడుగంటలపాటు అతిరహస్యంగా పూజలు నిర్వహించి దేవత పూనగా కుంకుమభరిణె తీసుకుని కిందకు దిగుతాడు.

విలక్షణ ఆచరణ

మేడారం పూజారులకు ఇతర పూజారులకు మధ్య పోలిక ఉండదు. ములుగుజిల్లా తాడ్వాయి మండలం కన్నెపల్లి కాక సారయ్యది. మేడారం కొక్కెర కృష్ణయ్యది. సాధారణ రైతులు. అసాధారణ శక్తిసంపన్నులు. సాధారణ జీవితం నుంచి అసాధారణ శక్తిస్వరూపులుగా మారడానికి ప్రధాన నేపథ్యం మేడారం జాతర అంతా వీరి కనుసన్నల్లోనే సాగుతుంది. తల్లీబిడ్డలైన తల్లులిద్దరినీ జన ప్రవేశం చేయించి వన ప్రవేశం చేయించే దాకా అంతా వీరిచుట్టే. మేడారం జాతర నిర్వహణలో ప్రధాన భూమిక పోషించే ఈ ఇద్దరు పూజారులు పదిహేను రోజులపాటు ఉపవాస దీక్షలతో తల్లీబిడ్డలైన తల్లుల్ని కొలుస్తారు.

అత్యంత నిష్ఠగా..

మేడారం పూజారులు అనగానే తాగి ఊగిపోతారనే ప్రచారం బయట. కానీ అది అసత్యమని వారి ఆచరణ తేల్చిచెబుతుంది. మేడారం జాతరలో మండమెలిగె పండుగ నుంచి తిరుగువారం చేసే ఆదిమ గిరిజన సాంస్కృతిక ఆచారాలు నిష్ఠగా ఆచరించడమే వారి జీవన విధానం. నిజానికి తిరుగువారం మొదలైనప్పటి నుంచి మద్యం.. మాంసం ముట్టరు. పదిహేను రోజులపాటు తమవైన ప్రత్యేక ఆచార సంప్రదాయాలను ఆచరిస్తారు. తల్లుల్ని తీసుకొచ్చినప్పటి నుంచి జీవితాంతం ఇదే నిష్ఠతో ఉంటారు. కాళ్లకు చెప్పులు కూడా వేసుకోరు. మంచం మీద పడుకోరు. అంతేకాదు. ఏ ఊరిలో నిద్రపోరు. ఎక్కడికైనా వెళ్లాల్సి వస్తే తిరిగి తమతమ పొలిమేరలకు వచ్చిన తరువాతే తినడంగానీ.. నిద్రపోవడంగానీ ఉంటుంది.

> **నిష్ఠగా ఉంటాం:**
>
> ఇక్కడి నుంచి ఎక్కడికెళ్లినా నిద్రచేయను. ఒకవేళ తప్పనిసరి పరిస్థితే వస్తే ఎంత రాత్రయినా తిరిగి ఇంటికి వచ్చుడే. మేమేకాదు మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగుండ్ల నుంచి పగిడిద్ద రాజును తీసుకొచ్చే ప్రధాన వడ్డె మురళీధర్, ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి గోవిందరాజులను తీసుకొచ్చే దబ్బగట్ల గోవర్ధన్ అందరమూ నిష్ఠగా ఉంటాం.
>
> **కాక సారయ్య**

> **ముట్టే ధైర్యం ఉంటదా:**
>
> తెలియనివాళ్లు ఒక విషయం తెలుసుకోండి. మద్యం ముట్టుకొని తల్లిని ముట్టే ధైర్యం ఉంటదా? నామీదికి తల్లి వచ్చినప్పటి నుంచి తిరుగువారం దాకా సుక్క, ముక్క ముట్టను. చిలుకలగుట్టకు వెళ్లే వారం రోజుల ముందు ఉదయం సాయంత్రం సమ్మక్కగుడికి స్నానం చేసి ఇంటి నుంచి పసుపు, కుంకుమ, అగరొత్తులు తీసుకెళ్లి అలికి పూజ చేస్తాం. ఉదయం పాలు, పండ్లు, సాయంత్రం అవే ఆహారంగా స్వీకరిస్తాం.
>
> **-కొక్కెర కృష్ణయ్య**

...✍ గంటా సర్వేశ్వర్, ఠాకూర్ ప్రతాప్‌సింగ్
📷 గొట్టె వెంకన్న, వీరగోని రజనీకాంత్

ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆనందమయం

ఈ నెల 7నుంచి 9 వరకు తెలంగాణ వ్యాప్తంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆనందమయం' కార్యక్రమం. • 9వ తేదీన స్వయంగా వెబ్ కాస్ట్ ద్వారా నేర్పనున్న శ్రీశ్రీ రవిశంకర్

ఈనాటి వేగవంతమైన జీవన విధానంలో మనం అనుకున్నవన్నీ సాధించడానికి నిరంతరం శక్తివంతంగా ఉండటం అవసరం అని మీకు తెలుసు. చేయాల్సిన పనులు అనేకం ఉన్నా చేయటానికి తగినంత శక్తి లేక అలసిపోయి ఆగిపోవటం మన అనుభవంలో ఉన్నదే. ఆఫీసు పనులు, ఇంట్లో పనులు, మానవ సంబంధాలు, వాటి మధ్య మీ లక్ష్యాలను చేరుకోవడానికి తగినంత సామర్థ్యం మీకు లేదని ఎప్పుడైనా అనిపించిందా? టైం ఎవరికైనా 24 గంటలే కాబట్టి అన్ని పనులు సాధించడానికి అవసరమైన సామర్థ్యాన్ని, శక్తిని పెంచుకోవటం ఒక్కటే దీనికి మార్గం.

శ్వాస అనేది చిన్న పదంలా కనిపించినా, మనకు ఉన్న అత్యంత ముఖ్యమైన శక్తి వనరు అదే అంటే ఆశ్చర్యం వేస్తుంది. మీరు గమనిస్తే మన జీవితమంతా శ్వాసచుట్టూనే తిరుగుతుంది. మన మనోస్థితిని మార్చే శక్తి, మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే శక్తి శ్వాసకు ఉంది. శ్వాస మన శరీరంలోని శక్తిస్థాయిని పెంచుతుంది. తద్వారా మన శరీరం, మనసు, పనిచేసే నైపుణ్యం మెరుగుపడుతుంది. మన ఎఱుకను పెంచుతుంది, మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను గుర్తించి వాడుకోవటంలో సహాయపడుతుంది. తద్వారా అది మనలను ఆనందంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది.

మన అస్తిత్వానికి ఏడు స్థాయిలు

శరీరం, శ్వాస, మనసు, బుద్ధి, చిత్తం, అహంకారం, ఆత్మ అనే ఏడు స్థాయిలలో మనిషి జీవితం ఉంటుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు యోగా తోడ్పడుతుంది. శరీరం చేసే అన్ని పనులకూ ముఖ్యమైన శక్తివనరు శ్వాస. ఇక, మనసు ఇంద్రియాలతో విషయాలను గ్రహిస్తుంది.అదే మనసు గతంగురించి, భవిష్యత్తుగురించి ఆలోచిస్తూ ఒత్తిడికి లోనౌతూ ఉంటుంది. బుద్ధి మనకు విచక్షణను ఇస్తుంది. అయితే ఇదే బుద్ధి మనుషుల్ని, పరిస్థితుల్ని తీర్మానిస్తూ ఒత్తిడికి లోనౌతూ ఉంటుంది. ఇక చిత్తం జ్ఞాపకాలను పదిలపరుచుకుంటుంది. అదే సమయంలో నకారాత్మక భావాలను ఎక్కువగా గుర్తుంచుకుని ఒత్తిడికి లోనౌతూ ఉంటుంది. అలానే అహంకారం మనలోని ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుంది. అదే సమయంలో ఒక స్థాయిని మించిన అహంకారం మనలో ఒత్తిడిని కలిగిస్తుంది. సుదర్శన క్రియ ఈ స్థాయిలనుసమతుల్యం చేసి, ఒత్తిడిని తొలగించి ఆనందానికి దోహదపడుతుంది.

సుదర్శనక్రియ

లయబద్ధమైన శ్వాస ద్వారా మనలోని శక్తిని అనంతమైన స్థాయికి పెంచుకునే విధానం సుదర్శన క్రియాశ్వాస ఆధారంగా భావావేశాలను క్రమబద్ధం చేయటం ఎలాగో సుదర్శన క్రియలో తెలుసుకుంటాము. ప్రతీ భావావేశానికీ ఒక లయబద్ధమైన శ్వాస ఉంటుంది. సాధారణంగా భావావేశాన్ని బట్టి శ్వాస లయ మారుతూ ఉంటుంది. ఉదాహరణకు మనలో ఆనందం లేదా ఆవేశం, దుఃఖాన్ని బట్టి మన శ్వాసగతి మారటం మనం గమనిస్తూ ఉంటాము. సుదర్శన క్రియ శ్వాసను లయబద్ధం చేస్తూ భావావేశాలను నియంత్రిస్తుంది. సుదర్శనక్రియద్వారా మన శరీరంలోని ప్రతీ కణమూ జీవశక్తితో నిండిపోతుంది. ఇది మన శారీరక, మానసిక, భావాత్మకమైన విషపదార్థాలను తొలగిస్తుంది. అనంతరం మనం తేలికైన, స్వచ్ఛమైన, ఆనందకరమైన అనుభూతికి లోనవుతాం.

తెలంగాణ వ్యాప్తంగా..

ఆర్ట్ ఆఫ్ లివింగ్ 'ఆనందమయం' కార్యక్రమాన్ని ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ సందర్భంగా 9వ తేదీ గురుదేవులు శ్రీశ్రీ రవిశంకర్ స్వయంగా వెబ్ కాస్ట్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని ఒక సెషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 9849472480 ను సంప్రదించవచ్చు.

పండిట్ శ్రీశ్రీ రవిశంకర్
ఆర్ట్ ఆఫ్ లివింగ్
వ్యవస్థాపకులు

వంటింటి చిట్కాలు

- కాఫీ మరింత రుచిగా ఉండాలంటే డికాషన్‌లో చిటికెడు ఉప్పు వేయాలి.
- బెండకాయ కూర చేయడానికి ముందు ముక్కలమీద కాస్త నిమ్మరసం చల్లితే జిగురు ఉండదు.
- కూరలో చింతపండు రసానికి బదులు టమాటా గుజ్జు వేస్తే మరింత రుచిగా ఉంటుంది.
- అరటిపువ్వులను ఫ్రిజ్‌లో పెట్టకూడదు. వాటివల్ల లోపలి పదార్థాలు రుచి, వాసన, రంగు మారిపోతాయి.

ఎన్టీఆర్, రామ్‌చరణ్, రాజమౌళి

2021 జనవరి 8న 'ఆర్ఆర్ఆర్'

ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న చిత్రం 'ఆర్ఆర్ఆర్'. చారిత్రక పాత్రలకు కాల్పనిక అంశాలను మేళవిస్తూ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని తొలుత జూలై 30న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అయితే ఈ విడుదలతేదీ వాయిదాపడనున్నట్లు కొన్నాళ్లుగా పుకార్లు వినిపిస్తున్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ తాజాగా చిత్రబృందం కొత్త రిలీజ్‌డేట్‌ను ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 8న సినిమాను విడుదలచేయనున్నట్లు వెల్లడించింది. 'మునుపెన్నడూ లేని విధంగా సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను ప్రేక్షకులకు అందించడానికి సమయాన్ని లెక్కచేయకుండా శ్రమిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో సినిమానుప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనతో విడుదల తేదీని వాయిదా వేస్తున్నాం. ఇది అందరినీ నిరాశకు గురిచేస్తుందని తెలుసు. కానీ ఈ సమయంలో మీకు మేలైనా సినిమాను అందించడానికి మరింతగా కష్టపడతాం' అని చిత్రబృందం ట్విట్టర్‌లో పేర్కొన్నది. బాలీవుడ్ నటుడు అజయ్‌దేవ్‌గణ్ ఈ సినిమాలో కీలక పాత్రను పోషిస్తున్నారు. ఇటీవలే ఆయన చిత్రీకరణలో భాగమయ్యారు. డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

అనిల్‌కుమార్, రాఘవేంద్రరావు, శీను, మంచు లక్ష్మి, సుధీర్, రాంప్రసాద్

ప్రతి రూపాయికి సరిపడే వినోదం

'''త్రీ మంకీస్' టైటిల్ సుధీర్, రాంప్రసాద్, శీనులకు పర్‌ఫెక్ట్‌గా కుదిరింది. చెడు చూడకు, చెడు వినకు, చెడు మాట్లాడకనే సందేశంతో అర్థవంతంగా సినిమాను తెరకెక్కించినట్లుగా కనిపిస్తున్నది' అని అన్నారు సీనియర్ దర్శకుడు కె.రాఘవేంద్రరావు. సుడిగాలి సుధీర్, రాంప్రసాద్, గెటప్‌శీను ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'త్రీ మంకీస్'. అనిల్‌కుమార్.జి దర్శకుడు. నగేష్.జి నిర్మించారు. కారుణ్యాచౌదరి కథానాయిక. ఈ నెల 7న ఈ చిత్రం విడుదలకానుంది. మంగళవారం హైదరాబాద్‌లో ఈ చిత్ర ప్రీరిలీజ్ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాఘవేంద్రరావు మాట్లాడుతూ 'జబర్దస్త్ ఆరంభమైన రోజున ఈ సినిమా విడుదల కావడం యాదృచ్ఛికం. ఈసినిమాకు డబ్బులతో పాటు అవార్డులు రావాలి' అని చెప్పారు. హిందీ చిత్రం 'త్రీ ఇడియట్స్' మాదిరిగానే ఈ సినిమా పెద్ద విజయాన్ని సాధించాలని హాస్యనటుడు అలీ తెలిపారు. ప్రేక్షకులు సినిమా కోసం వెచ్చించే ప్రతి రూపాయికి సరిపడా వినోదాన్ని పంచే చిత్రమిదని నిర్మాత పేర్కొన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 'ప్రపంచంలో ఎప్పుడు ఎవరు ఎందుకు కలుస్తారో తెలియదనే పాయింట్‌తో ఈసినిమాను రూపొందించాం. సాటిమనిషికి సహాయం చేయడం ముఖ్యమనే సందేశం ఉంటుంది. వినోదం, భావోద్వేగాల సమాహారమిది. ప్రేక్షకుల మనసుల్ని కదిలించే మంచి సినిమా అవుతుంది' అని చెప్పారు. నటులుగా తమను వెండితెరపై నిలబెట్టే చిత్రమిదని సుధీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంచు లక్ష్మి, ఆకాష్ పూరి, రాంప్రసాద్, శీను తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ థ్రిల్లర్ ఆట

అభినవ్‌సింగ్ రాఘవ్, గజాలా, నైనాశర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ప్లే'. మోక్ష్ దర్శకుడు. రాజులోచన నిర్మిస్తున్నారు. ఈ నెల 28న విడుదలకానుంది. దర్శకుడు మాట్లాడుతూ 'ప్రతీకార కథాంశంతో తెరకెక్కుతున్న క్రైమ్ థ్రిల్లర్ చిత్రమిది. ఒక రాత్రిలో పది మంది జీవితాలు ఎలాంటి మలుపులు తీసుకున్నాయి అనేది ఆకట్టుకుంటుంది. రేసీ స్క్రీన్‌ప్లేతో అనుక్షణం ఉత్కంఠను పంచుతుంది. వైవిధ్యతను నమ్మి ప్రయోగాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కించాం' అని అన్నారు. హాలీవుడ్ శైలిలో కొత్త అనుభూతిని పంచుతుందని అభినవ్‌సింగ్‌రాఘవ్ పేర్కొన్నారు.

మోక్ష్, అభినవ్‌సింగ్

సాయిధన్సిక

యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్

'కబాలి' ఫేమ్ సాయిధన్సిక ప్రధాన పాత్రలో శ్రీ సాయిలక్ష్మీ క్రియేషన్స్ పతాకంపై రూపొందుతున్న తాజా చిత్రం బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. హరి కొలగాని దర్శకుడు. పి.ఎస్.ఆర్ కుమార్(వైజాగ్ బాబ్జీ) నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు వి.వి.వినాయక్ క్లాప్‌నివ్వగా, నిర్మాత బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ కెమెరా స్విఛాన్ చేశారు. నిర్మాత దిల్‌రాజు గౌరవ దర్శకత్వం వహించారు. దర్శకుడు మాట్లాడుతూ 'యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఇది. గురువారం నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ జరుపుతున్నాం. ఇరవై రోజుల పాటు జరిగే తొలి షెడ్యూల్‌లో కీలక సన్నివేశాల్ని చిత్రీకరిస్తాం' అని తెలిపారు. కథాబలమున్న మంచి సినిమాతో నిర్మాతగా పరిచయం కావడం ఆనందంగా ఉందని, ప్రేక్షకుల్ని అలరించే అన్ని హంగులున్న చిత్రమిదని నిర్మాత అన్నారు. సాయిధన్సిక మాట్లాడుతూ 'కథానాయికగా నన్ను సరికొత్తగా ఆవిష్కరించే సినిమా ఇది'అని చెప్పింది. ఈ చిత్రానికి సంగీతం:శేఖర్‌చంద్ర, ఛాయాగ్రహణం: వాస్లి శ్యామ్‌ప్రసాద్.

శ్రీధర్ సీపాన దర్శకత్వంలో


కల్యాణ్‌దేవ్

'విజేత' చిత్రంలో సహజ నటనతో ఆకట్టుకున్నారు కల్యాణ్‌దేవ్. ఆయన హీరోగా జీఏ-2 పిక్చర్స్ సమర్పణలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై ఓ చిత్రం తెరకెక్కనున్నది. ఈ సినిమా ద్వారా రచయిత శ్రీధర్ సీపాన దర్శకుడిగా పరిచయమవుతున్నారు. టీజీ విశ్వ ప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మాతలు. మార్చిలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకానుంది. దర్శకుడు మాట్లాడుతూ 'ప్రేమ, కుటుంబ విలువల సమ్మిళితమైన కథ ఇది. ఆద్యంతం వినోదభరితంగా ఉంటుంది. కల్యాణ్‌దేవ్ పాత్ర ఉన్నతంగా ఉంటుంది' అని తెలిపారు. త్వరలో ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని వెల్లడిస్తామని నిర్మాతలు చెప్పారు.

వినోదభరిత ప్రేమకథ


కిరణ్ అబ్బవరం, నవాజ్‌బాషా

'రాజావారు రాణివారు' ఫేం కిరణ్ అబ్బవరం హీరోగా, 'ట్యాక్సీవాలా' ఫేమ్ ప్రియాంక జవాల్కర్ నాయికగా నటిస్తున్న చిత్రం బుధవారం ప్రారంభమైంది.హీరోపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి రాయచోటి శాసనసభ్యులు శ్రీకాంత్ రెడ్డి కెమెరా స్విచ్ఛాన్ చేయగా, మదనపల్లి శాసనసభ్యులు నవాజ్ బాషా క్లాప్ నిచ్చారు. శ్రీధర్ గద్దె దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని ఎలైట్‌గ్రూప్ సంస్థ నిర్మిస్తుంది.పూర్తి వినోదభరిత ప్రేమకథగా రూపొందనున్న ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ఫిబ్రవరి చివరి వారం నుండి ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి 'ఆర్ఎక్స్ 100'ఫేమ్ చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. సాయికుమార్, తులసి, శ్రీకాంత్,కశ్యప్ శ్రీనివాస్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: విశ్వాస్ డానియల్

జాను మిస్ అయితే పశ్చాత్తాపం మిగిలేది!

కథానాయికగా పేరు మాత్రమే తనకు ముఖ్యమని చెప్పింది సమంత. డబ్బు కోసం తానెప్పుడూ ఆలోచించనని తెలిపింది. గతకొంతకాలంగా కథానాయికగా వైవిధ్యతను నమ్మి సినిమాలు చేస్తున్నదామె. మహిళాప్రధాన చిత్రాలు, ఛాలెంజింగ్ పాత్రలతో వరుస విజయాల్ని దక్కించుకుంటున్నది. సమంత కథానాయికగా నటించిన తాజా చిత్రం 'జాను'. తమిళ చిత్రం '96' ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు. రేపు విడుదలకానుంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో సమంత పాత్రికేయులతో పంచుకున్న ముచ్చట్లివి...

'జాను' ప్రయాణం ఎలాంటి అనుభూతినిచ్చింది

• ఇప్పటివరకు నేను నటించిన సినిమాలకు పూర్తి భిన్నమైన చిత్రమిది. కేవలం రెండు పాత్రలు నేపథ్యంలోనే సాగుతుంది. సినిమా పూర్తి భారం నాతో పాటు శర్వానంద్‌పైనే ఉంటుంది. చాలా రిస్క్‌తో కూడుకున్నది. తొలి రోజు చిత్రీకరణలోనే ఓ మ్యాజిక్ జరిగింది. అది ప్రతి రోజు పునరావృతమైంది. చాలా ఎంజాయ్ చేస్తూ నటించాను.

'96' రీమేక్‌లో నటించే అవకాశం వచ్చినప్పుడు ఏమనిపించింది?

• తమిళ మాతృక చాలా నచ్చింది. విజయ్ సేతుపతి, త్రిష అద్వితీయ అభినయాన్ని కనబరిచారు. చాలా రోజుల తర్వాత ఓ మంచి సినిమా చూశాననే అనుభూతి కలిగింది. ఈ సినిమాను ఎవరూ రీమేక్ చేయకూడదని నేనే పేర్కొన్నాను. ఆ సమయంలో ఈ చిత్రాన్ని దిల్‌రాజు తెలుగులో రీమేక్ చేయబోతున్నారనినాకు తెలియదు. ఈ రీమేక్‌తో దిల్‌రాజు నన్ను కలవడానికి ప్రయత్నిస్తున్నారని తెలియగానే నేనూ ఊరిలోలేను, ఆరోగ్యం బాగాలేదని చెబుతూ తప్పించుకున్నాను. ఆయన్ని నేరుగా కలిస్తే చేయలేనని చెప్పలేను. అందుకే అలా తప్పించుకున్నాను. దిల్‌రాజుపై నమ్మకంతో చివరకు అంగీకరించాను. ఈ సినిమా చేయకపోయుంటే కెరీర్‌లో మంచి సినిమా చేసే అవకాశాన్ని కోల్పోయాననే పశ్చాత్తాపం మిగిలేది. నటన పరంగా నా కెరీర్‌లో ఉత్తమ చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.

త్రిషతో పోలికలు వస్తాయనే భయం ఎప్పుడైనా కలిగిందా?

• ఈ సినిమాను అంగీకరించిన తర్వాత త్రిషను నేను ఎప్పుడూ కలవలేదు. ఆమె నటనను కాపీచేయడానికి ప్రయత్నించలేదు. అలా అనుకరిస్తే పాత్రకు న్యాయం జరగదు. రీమేక్‌పై సంతకం చేసిన తర్వాత మాతృకను మళ్లీ చూడలేదు. సెట్స్‌లో ఎవరైనా సినిమా చూసే ప్రయత్నం చేసినా అక్కడ నుంచి వెళ్లపోయేదాన్ని. జానకి పాత్రను నా శైలిలో తెరపై కొత్తగా ఆవిష్కరించే ప్రయత్నం చేశాను. త్రిష కంటే బాగా చేశానా లేదా అన్నది పక్కనపెడితే ఆమెను అనుకరించకుండా వైవిధ్యంగా నటించానని చెబుతారనే నమ్మకముంది.

మీ నిజజీవితంతో కనెక్ట్ అయ్యే అంశాలేమైనా సినిమాలో ఉంటాయా?

• చైతన్యను తప్ప నా జీవితంలో ఎవరినీ ప్రేమించలేదు. తొలి ప్రేమ అనుభవాలు ప్రతి ఒక్కరి లైఫ్‌లో మధురజ్ఞాపకాలుగా ఉంటాయి. ఆ అనుభూతుల్ని అందంగా ఆవిష్కరించే సినిమా ఇది.

కొంతకాలంగా ఛాలెంజింగ్ పాత్రలకే ఎక్కువగా ప్రాధాన్యత నిస్తున్నారు?ఎందుకలా?

• సవాళ్లతో కూడిన పాత్రల వల్లే ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోగలమని నమ్ముతాను. నా కెరీర్ ఆరంభమై పదేళ్లు అవుతుంది. ఇంకో రెండేళ్లు సినిమాల్లో కొనసాగుతాను కావచ్చు. నటనకు విరామం తీసుకున్న తర్వాత కూడా నా గురించి మాట్లాడుకోవాలనే ఆలోచనతోనే విభిన్నమైన పాత్రలతో సినిమాలు చేస్తున్నాను.

'రంగస్థలం' సక్సెస్‌మీ కెరీర్‌లో ఎలాంటి మార్పును తీసుకొచ్చింది?

• 'రంగస్థలం' తర్వాత సమంత ఏ సినిమా చేసిన విజయవంతమవుతుందని చెబుతున్నారు. నిజం ఏమిటంటే 'రంగస్థలం' సినిమాను అంగీకరించే సమయంలో చిత్రకథ నాకు పూర్తిగా తెలియదు. నా క్యారెక్టర్‌లోని కొత్తదనం నచ్చి సినిమాను అంగీకరించాను. కెరీర్ తొలినాళ్లలో 'ఈగ' లాంటి సినిమాలతో ప్రయోగాలు చేశాను. ఆ సినిమాలే వైవిధ్యమైన పాత్రలకు నేను న్యాయం చేయగలననే నమ్మకాన్ని నిలబెట్టాయి.

సినిమాలకు రిటైర్‌మెంట్ ప్రకటించే ఆలోచన ఉందా?

• రిటైర్‌మెంట్ గురించి ప్రస్తుతానికైతే ఆలోచించడం లేదు. పెళ్లైంది, నాకో కుటుంబం ఉంది. రిటైర్ అయ్యే రోజు తప్పకుండా వస్తుంది.

మీ నటనపై వచ్చే విమర్శల్ని ఎలా స్వీకరిస్తారు.

• వందశాతం బాధ ఉంటుంది. ప్రతి సినిమాను నా తొలి చిత్రంగానే భావిస్తాను. సినిమా పరాజయం పాలైతే కెరీర్ ఉండదనే భావనతో పనిచేస్తాను. సినిమా విడుదలకు ముందు చాలా ఒత్తిడిగా ఫీలవుతాను. సినిమా బాగుందనే టాక్ వచ్చిన తర్వాత రిలీఫ్‌గా ఫీలవుతాను.

వెబ్‌సిరీస్‌లో అరంగేట్రం చేయడం ఎలా ఉంది?

• 'ఫ్యామిలీ మ్యాన్'సీజన్ - 2లో నటించాను. ఈ వెబ్‌సిరీస్‌తో కొత్త సమంతను చూస్తారు. యాక్షన్, నెగెటివ్ శైలిలో నా పాత్ర సాగుతుంది. నా కెరీర్‌లోనే ఛాలెంజింగ్ రోల్ ఇది.

> కెరీర్ తొలినాళ్ల నుంచి పేరుకోసమే పనిచేస్తున్నాను. డబ్బుకు ప్రాధాన్యతనిస్తూ నేనెప్పుడూ సినిమాలు చేయలేదు. ఓ సినిమాను అంగీకరించే ముందు కథ, పాత్ర నాకు ఎంత పేరు తెచ్చిపెట్టగలదో చూసుకుంటాను. పేరు వస్తే డబ్బు దానంతట అదే వస్తుందని నమ్ముతాను. నాతో పాటు సినిమాకు పనిచేసిన వారందరూ బాగున్నప్పుడే నేను సంతృప్తిగా ఫీలవుతాను.

సమంత

నమస్తే తెలంగాణ
రైతుబడి
[హైదరాబాద్]
గురువారం 6 ఫిబ్రవరి 2020
raithubadi@ntnews.com

నిత్య ఆదాయ మార్గం పందిరి సాగు

వ్యవసాయంలో మారుతున్న ఆధునికపద్ధతుల్లో ఉద్యానపంటల పాత్ర కీలకమైంది. రైతులు ఈ పంటల్లో స్వల్పకాలిక పంటలు పండించి మంచి లాభాలు సాధిస్తున్నారు. స్వల్పకాలిక పంటలైన బెండ, బీర, కాకర, సొర, దోస, గోరుచిక్కుడు వంటివి బాగా పండిస్తున్నారు. అయితే ఈ పంటల్లో తీగజాతి కూరగాయల్లో అధిక లాభాలు ఆర్జించవచ్చు. అందుకే రైతులు తీగజాతి కూరగాయలు సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ తీగజాతి కూరగాయలను నేలపైన కంటే పందిరి విధానంలో పండిస్తే ఎక్కువ లాభాలు సాధించవచ్చు. ఈ పద్ధతిలో సాధారణంగా నేలపైన పండించే విధానం కంటే 30-40 శాతం దిగుబడి అధికంగా ఉంటుంది. కాయల్లో నాణ్యత,మార్కెట్‌లో మంచి ధర లభిస్తున్నది. దీనివల్ల చాలా మంది రైతులు ఈ విధానం పట్ల మక్కువ చూపుతున్నారు. ఇప్పటికే పందిరి సాగు ద్వారా బీర, కాకర వంటి పంటలు పండించి సుమారు 100 రోజుల్లోనే ఒక్కో ఎకరానికి 5 నుంచి 6 లక్షల రూపాయల వరకు నికర ఆదాయాన్ని పొందుతున్నారు. అయితే ఈ సాగు చేయాలంటే చాలా శ్రద్ధ, నిత్యం అందుబాటులో ఉండి పంటలు పండించాలి. పందిరి సాగు పద్ధతుల గురించి ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ నియోజకవర్గ అధికారి రావుల విద్యాసాగర్ అందించిన వివరాలు.

ఒక్క ఎకరంలో పందిరి నిర్మించాలంటే 185 కడీలు అవసరమౌతాయి. ఒక్కో కడికి కడికి మధ్యదూరం 15 ఫీట్లు, 18 ఫీట్ల వెడల్పుతో కడీలను నిర్మించుకోవాలి. అయితే సొర లాంటి పంటలు అధిక బరువు పడినప్పుడు కొన్నిసార్లు దూరం ఎక్కువై బరువు ఎక్కువై పడిపోతున్నాయి. కాబట్టి కేవలం సొరకాయ పంట వేసే రైతులు 15X16 ఫీట్ల వెడల్పుతో పెట్టుకోవచ్చు. పందిరి నిర్మాణానికి మాత్రం కనీసం 9 నుంచి 10 ఫీట్ల కడీలు తప్పనిసరిగా వాడాలి. చాలామంది రైతులు 8 ఫీట్ల కడీ లు వాడి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎందుకంటే 8 ఫీట్ల కడీలు వాడినప్పుడు భూమి లోపలికి కనీసం 2 ఫీట్ల దూరం పోతే మిగిలింది 6 ఫీట్లే. ఆ కడీలకు తీగ 5.5 ఫీట్ల దగ్గరో లేక 6 ఫీట్లదగ్గర అల్లడం వలన రైతు పంటను తీగపైకి ఎక్కించగానే బరువుతో కనీసం అరఫీటు నుంచి ఫీటు దూరం కిందికి కుంగిపోతుంది. అప్పుడు కనీసం 2 ఫీట్ల పొడవు బీరకాయ అయితే కాయలు కోసేటప్పుడు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి కొత్తగా పందిరి నిర్మించుకునే రైతులు కచ్చితంగా 9 లేదా 10 ఫీట్ల కడీలు వాడాలి. భూమి నుంచి 6.5 ఫీట్ల ఎత్తు దగ్గర తీగ అల్లుకోవడం చాలా ఉపయోగకరం, లాభదాయకం. చాలా మంది పందిరి అల్లే తీగ విషయంలోనూ చాలా ఇబ్బందులు పడుతుంటారు. ముఖ్యంగా వెంటనే తప్పుపట్టే తీగను వాడకూడదు. మార్కెట్‌లో వివిధ రకాలైన తీగలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు మార్కెట్‌లో అధునాతన పద్ధతుల్లో జింక్ కోటెడ్‌వి 10 నుంచి 15 ఏండ్లు కంపెనీ వారే గ్యారంటీ ఇస్తున్నారు. అలాంటి వాటిని తీసుకోవాలి. సపోర్టు కడీలు వేసేటప్పుడు కనీసం ఫీటు మందం రెండు ఫీట్ల పొడవు తీసుకోవాలి. 2 నుంచి

2.5 ఫీట్ల లోతులో వేసి బలంగా దాన్ని మూయాలి. ఇలాంటి చిన్న జాగ్రత్తలతో పందిరి నిర్మించుకుంటే అధిక లాభాలు పొందవచ్చు. పందిరి నిర్మాణం ఒకసారి చేస్తే ఏడాదిలో కనీసం మూడు పంటలు తీయవచ్చు.

పంటల ఎంపిక-విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు

పంటలు వేసేటపుపడు పంట చేతికి వచ్చేసరికి మార్కెట్‌లో ఏ పంటకు ధర ఉంటుందో వంటి విషయాల మీద అధ్యయనం చేయాలి. బీర, కాకర, సొర వంటి పంటలకు ఏడాది పొడవునా మంచి ధర లభిస్తున్నది. ఇది రైతులకు కలిసి వచ్చే అంశం. అయితే విత్తనం కొనేటప్పుడు రైతులు సూటిరకాలను కొన్నా, సంకర జాతి రకాలైన F1 హైబ్రిడ్ విత్తనాలు మార్కెట్‌లో మంచి లాభాలను ఇస్తున్నాయి. రైతులు విత్తనం తీసుకున్న తర్వాత కొన్న రశీదు, ఆ విత్తనం ప్యాకెట్‌ను తప్పకుండా భద్రపరుచుకోవాలి. ఎందుకంటే విత్తనం వేస్తే ఫెయిల్ అయ్యి పంట సరిగా రాకపోతే ఫిర్యాదు చేయవచ్చు. అందుకే కొనేటప్పుడు ఆ ప్యాకెట్‌పై లాట్ నెంబర్, పరీక్ష చేసిన తేదీ, దాని కాలపరిమితి వంటి విషయాలను రైతులు గమనించాలి. అట్లనే ఆ ప్యాకెట్లపై ట్రూత్‌ఫుల్లీ లేబుల్డ్ ఉన్నదా లేదా సర్టిఫైడ్ సీడ్ అని ఉన్నదా చూసుకోవాలి. ఈ రెండింటిలో ఏదీ లేకపోతే అలాంటి విత్తనాలను కొనుగోలు చేయవద్దు.

పంట వేసే ముందు పాటించాల్సినవి

కడీల కింద పంట వేస్తున్నాం. కాబట్టి రెండుమూడుసార్లు లోతు దుక్కులు దున్నుకొని ఎకరానికి కనీసం 10 ట్రాక్టర్ల పశువుల పేడను పోసి కలియదున్నాలి. అనంతరం బెడ్‌మేకర్‌తో భూమి పైన కనీసం 15-20 సెం.మీ. ఎత్తులో కనీసం ఒక మీటరు వెడల్పుతో బెడ్ ఉంచుకోవాలి. లేకుంటే వేసుకున్న పంటకు బలం సరిపోదు. బెడ్‌లు సాధారణంగా పోసే బెడ్‌ల కంటే ఎక్కువదూరంలో 4 లేదా 6 ఫీట్ల దూరంలో వచ్చేవిధంగా బెడ్‌మేకర్‌తో పోయాలి. ఆ తర్వాత డ్రిప్ మధ్యలో పరుచుకొని దానిపై మల్చింగ్ షీట్‌ను అమర్చుకోవాలి.

మల్చింగ్‌షీట్‌పైన రంధ్రాలు పెట్టడం

సాధారణంగా మల్చింగ్ షీట్‌పైన జిగ్‌జాగ్ పద్ధతిలో లేదా ఒకే వరుస క్రమంలో రంధ్రాలు పెట్టుకోవాలి. రెండో పంటకు దానికి ఎదురుగా ఇంకో పంటను కూడా పెట్టుకోవచ్చు. ఈ విధంగా పందిరి సాగులో మల్చింగ్ సహాయంతో చేస్తే రెండు పంటలు తీసుకునే అవకాశం ఉన్నది. దీనివల్ల రెండో పంటకు 50 శాతం ఖర్చులు తగ్గించుకోవచ్చు. గింజలునాటిన తర్వాత 4నుంచి 6 రోజుల తర్వాత మొలకెత్తుతాయి. ఒకవేళ ఎక్కడైనా గింజలు మొలకెత్తకపోతే 10 రోజుల వరకు చూసి, మళ్లీ సావు గింజలు పెట్టుకోవాలి. తర్వాత గింజలు మొలకెత్తిన 12 నుంచి 15 రోజుల వరకు ఎలాంటి ఫెర్టిగేషన్ ఎరువులు ఇవ్వాల్సిన అవసరం ఉండదు. చిన్నమొక్కలు ఆ సమయంలో ఇచ్చినా తీసుకునే స్థితిలో ఉండవు. కాబట్టి రైతులు గింజలు పెట్టిన 12-15 రోజుల తర్వాత మాత్రమే ఎరువులను నీటితో కలిపి ఫెర్టిగేషన్ (నీరు+నీటిలో కరిగే ఎరువులు) రూపంలో ఇవ్వాలి.

స్టేకింగ్ (తీగపైకి కట్టడం)

మొక్కలు మొలకెత్తిన 20-25 రోజుల మధ్యలో 4-6 ఆకుల దశకు పెరిగిన తర్వాత నెమ్మదిగా సుతిలి లేదా చిన్న తాడు సహాయంతో తీగను పందిరికి ఎక్కించాలి. తర్వాత మళ్లీ 30-35 రోజుల వయస్సులో మళ్లీ పక్కలకు వచ్చిన తీగను కూడా తాడు సహాయంతో పైకి కట్టాలి. ఇలా కనీసం రెండు లేదా మూడుసార్లు తీగను పైకి కట్టాలి. ఒకసారి పూర్తిగా పందిరిపైకి ఎగబాకిన తర్వాత తీగ నెమ్మదిగా పందిరిపైన పరుచుకుంటూ గుబురుగా మారుతుంది. అయితే ఈ సమయంలో చాలామంది రైతులు పక్కల నుంచి వచ్చిన తీగను కత్తిరిస్తుంటారు. అయితే దీనివల్ల తీగ పైకి బాగా పెరుగుతుంది. కానీ పక్కల నుంచి వచ్చే కాయలను నష్టపోతాము. ఎప్పుడైతే తీగ పూర్తిగా ఒత్తుగా పైకి పరుచుకున్నప్పుడు ఈ పక్కల నుంచి కాయలు అయిపోతాయి. దాదాపు 55-60 రోజుల వయస్సు వచ్చినప్పుడు పక్కల ఉన్న కొమ్మలను పై పంట రావడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి రైతులు స్టేకింగ్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.

నీటి యాజమాన్యం

మొక్కలు మట్టి నుంచి వేర్లు నీటి చెమ్మను పీల్చుకుంటాయి. చాలామంది విపరీతమైన నీళ్లు పెట్టినప్పుడు అదనంగా అనేక రోగాలు వస్తాయి. నీరు తక్కువ అయినప్పుడు బెట్టకు గురై చనిపోతాయి. కాబట్టి రైతులు ఎప్పుడూ ఆ మల్చింగ్ షీట్‌లో మొక్కల వేర్ల దగ్గర నీటి చెమ్మ ఉండే విధంగా ప్రయత్నం చేయాలి. తద్వారా అధిక నీటి లభ్యత ఉండి మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుంది. అధిక దిగుబడులు సాధించే రైతులు ఉదయం, సాయంత్రం పంట వయస్సును బట్టి అర్ధగంట నుంచి గంట వరకు రెండుపూటలా నీరు అందిస్తున్నారు. అయితే ఇది నేల స్వభావాన్ని బట్టి ఉంటుంది.

ఎరువులు యాజమాన్యం

డ్రిప్ ద్వారా నీరు అందిస్తున్న రైతులు ప్రతిరోజూ మొక్కల వేరు వ్యవస్థకు మొక్కలకు నీటిలో కరిగే ఎరువులు అందుబాటులో ఉంచాలి. తద్వారా మొక్కలు బాగా పెరుగుతా యి. ఎరువులను రెండు భాగాలుగా విడగొట్టి ఇవ్వాలి. ఒకటి శాఖీయ దశలో, రెండు పంట దిగుబడి దశలో. శాఖీయ దశలో యూరియా 19-19-19 పాస్ఫారిక్ ఆసిడ్ అమ్మోనియం సల్ఫేట్ 12-61-0 లెక్కన మొక్క నాటిన 12 నుంచి 15 రోజుల తర్వాత ప్రారంభించి, వయస్సు పెరుగుతున్న కొద్దీ ఒక కిలో నుంచి గరిష్ఠంగా 4 కిలోల వరకు డ్రిప్ ద్వారా ఇవ్వాలి. వీటితోపాటు సూక్ష్మపోషకాలైన EDTA జింక్, బోరాన్, మాలిబ్డినమ్, కాపర్, ఐరన్ వంటివి 200 గ్రాముల ఉంచి 250 గ్రాముల వరకు నీటిద్వారా కలిపి ఇవ్వాలి. వీటితోపాటు కాల్షియం, అమ్మోనియం నైట్రేట్ వంటి ఎరువులను ప్రతిరోజు లేదా రోజు తర్వాత రోజు డ్రిప్ ద్వారా ఎరువులను ఉదయం లేదా సాయంత్రం సమయంలో నీటిలో కలిపి ఇవ్వాలి. తద్వారా మొక్కల ఎదుగుదల బాగా ఉంటుంది. పంట దిగుబడి బాగా వస్తుంది. దీనితోపాటు 2 లేదా 4 ఆకుల దశలో మారినప్పుడు బోరాన్ 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. దానితోపాటు 20-25 రోజుల వయస్సు వచ్చినప్పుడు Formula-4 లేదా 6లను 5 గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపి పైనుంచి పిచికారీ చేయాలి.

పంటదిగుబడి దశలో 13-0-45, (పొటాషియం నైట్రేట్) 0-0-50 (వైట్ పొటాష్) మొక్కలకు పైన చెప్పిన ఎరువులతో పాటు కిలో మొదలు 4 నుంచి 5 కిలోల వరకు ఇవ్వాలి. దీంతో పాటు కాల్షియం అమ్మోనియం నైట్రేట్, మెగ్నీషియం సల్ఫేట్ 19-19-19,మైక్రో న్యూట్రియంట్స్‌ను వేరువేరుగా కలిపి ఇవ్వాలి. అన్నింటిని ప్రతిరోజు ఇవ్వకుండా ఏదో ఒకదానిని అధికారుల సూచనల మేరకు అందించాలి. ఈ విధంగా చేయడం ద్వారా నాణ్యమైన కాయలు వచ్చి మార్కెట్ మంచి ధర రావడానికి ఆస్కారం ఉంటుంది.

రైతుబడి డెస్క్

ఆధునిక పద్ధతులు తెలుసుకోవచ్చు

రాష్ట్రంలో చాలామంది రైతులు పంటలు పండిస్తున్నాం కానీ దిగుబడులు రావట్లేదు అంటున్నారు. దిగుబడి వస్తుంది. అయితే పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెడుతున్నారు. రైతులు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవడం కోసం నిత్యం మీ ప్రాంత ఉద్యాన అధికారులను సంప్రదించండి. ఇప్పుడు అందరూ స్మార్ట్‌ఫోన్లు వాడుతున్నారు. వారు వాట్సప్ ద్వారా అయినా ఉద్యాన అధికారులను సంప్రదిస్తే వారికి కావాల్సిన అధునాతన పద్ధతుల గురించి తెలుసుకోవచ్చు.

-రావుల విద్యాసాగర్, 7997725347,
ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖాధికారి, నకిరేకల్ నియోజకవర్గం

రోజుకు యాభై వేల ఆదాయమే లక్ష్యం

మాది నకిరేకల్ మండలం మర్రూర్ గ్రామం. నేను ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాల కోసం ప్రయత్నం చేయలేదు. నమ్ముకున్న వ్యవసాయరంగంలోనే ఆధునిక పద్ధతులను తెలుసుకున్నా. ఉద్యానరంగంలో అధిక లాభాలు ఉంటాయని గమనించి ఈ రంగాన్ని ఎంచుకున్నా. గత పదిహేనేండ్లుగా ఉద్యాన పంటలు పండిస్తున్న. గతంలో పాలీహౌజ్‌ల్లో కలర్ కాప్సికం, ఫాల్‌మారోజా గడ్డి ద్వారా నూనె తీసే ఉసిరి, నిమ్మ వివిధ పంటలు పండించాను. గత ఐదేండ్లుగా పందిరి సాగు చేస్తున్న. ఈ పద్ధతే శాశ్వత పరిష్కారాన్ని ఇస్తుందని అనిపించింది. ప్రస్తుతం 8 ఎకరాలకు పందిరి సాగు విస్తరించిన. ఇప్పటివరకు ఒక్కరోజులో గరిష్ఠంగా 35 వేలు సంపాదించాను. పందిరి పంటల ద్వారా రోజుకు యాభై వేల రూపాయలు సాధించాలన్నది నా లక్ష్యం. ఈ ఏడాది ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రయత్నిస్తా. నా ప్రయత్నానికి సహకరిస్తున్న ఉద్యానశాఖ వారికి, శాస్త్రవేత్తలకు ముఖ్యంగా మా నియోజకవర్గ అధికారి రావుల విద్యాసాగర్ సార్‌కు ధన్యవాదాలు.

-బరిశెట్టి బాలరాజు, రైతు, 9010045969

ఎరువుల వినియోగ సామర్థ్యం పెంచే సూచనలు

- లవణాల శాతం, ఎక్కువగా ఉన్న గంధకం లోపించిన భూముల్లో నత్రజనిని అమ్మోనియం సల్ఫేట్ రూపంలో అందించాలి.
- నూనె గింజల పంటలు సాగు చేసేటప్పుడు గంధకం ఉండే ఎరువులు సింగిల్ సూపర్ సల్ఫేట్, అమ్మోనియం సల్ఫేట్, అమ్మోనియం ఫాస్ఫేట్, సల్ఫేట్ రూపంలో అందించాలి.
- అధిక వర్షపాతం ఉన్న ఆమ్ల నేలల్లో దీర్ఘకాలిక పంటల సాగులో రాతి ఫాస్ఫరస్‌ను వాడాలి.
- లవణాల మోతాదు ఎక్కువగా ఉన్న నేలల్లో జింకు ఆధారిత ఎరువులు వేయాలి.
- పొగాకు, ద్రాక్ష, అలుగడ్డ సాగు చేసే భూముల్లో పొటాషియం సల్ఫేట్ వేస్తే ఎరువుల సామర్థ్యం పెరుగుతుంది.
- పశువుల ఎరువును చివరి దుక్కికి ముందు (విత్తడానికి 4-6 వారాల ముందు)మాత్రమే నేరుగా భూమిలో వేసి కలియదున్నాలి. ఎట్టి పరిస్థితుల్లో పైపాటుగా వేయరాదు.
- పచ్చిరొట్ట ఎరువులను 50 శాతం పూత దశలో భూమిలో కలిసేలా దున్నితే పోషకాల అందుబాటు పెరుగుతుంది. ఆ సమయంలో భూమిలో తేమ కచ్చితంగా ఉండాలి.
- నీటి నిల్వ ఉండే వరి భూముల్లో అమ్మోనికల్ రూపంలో నత్రజని ఎరువును వాడితే వాటి సామర్థ్యం పెరుగుతుంది.
- పైపాటుగా నత్రజని ఎరువులు పిచికారీ చేసేటప్పుడు యూరియా రూపంలోనే వాడాలి.
- తక్కువ మొత్తంలో పిచికారీ చేస్తే యంత్రాలు వాడేటప్పుడు 20శాతం అధిక సాంద్రత వాడాలి.
- జింకు లోపం ఉన్న నేలల్లో పంటను బట్టి హెక్టారుకు 10-50 కిలోల జింకు సల్ఫేట్ వాడాలి. 2.5-5 సెం.మీ లోతులో, విత్తనానికి 5-6 సెం.మీ రూపంలో ఫాస్ఫేట్ ఎరువులను వేస్తే సామర్థ్యం పెరుగుతుంది.
- నీటి ద్వారా ఎరువులు అందించేటప్పుడు అన్ని ఎరువులు అందుకు అనుకూలం కాదు. యూరియా, అమ్మోనియం నైట్రేట్, అమ్మోనియం సల్ఫేట్, కాల్షియం అమ్మోనియం సల్ఫేట్, కాల్షియం అమ్మోనియం నైట్రేట్ మాత్రమే వాడాలి.
- భాస్వరం ఎరువుల్లో ఫాస్ఫారియ ఆమ్లం, మోనో అమ్మోనియం ఫాస్ఫేట్ మాత్రమే అనువుగా ఉంటాయి.
- డ్రిప్ నీటి సాగులో పొటాషియం నైట్రేట్, పొటాషియం క్లోరైడ్, పొటాషియం సల్ఫేట్, మోనో పొటాషియం ఫాస్ఫేట్ రూపంలో మాత్రమే వాడాలి.

డాక్టర్ అమరపల్లి గీత
అసిస్టెంట్ ప్రొఫెసర్
వ్యవసాయ కళాశాల, పాలెం

వరిలో జింకు లోప నివారణ

యాసంగి వరి సాగు రాష్ట్రవ్యాప్తంగా భారీగానే సాగుతున్నది. ఆయకట్టు ప్రాంతం నుంచి మొదలు కొని మైదాన ప్రాంతాల్లోనూ రైతులు విరివిగా సాగు చేస్తున్నారు. అయితే యాసాంగి వరి సాగుకు సంబంధించి ఏమాత్రం ఏమరపాటుగా ఉండవద్దు. నేల స్వభావం, సాగు నీటి వసతికి అనుగుణంగా సాగు చేపట్టాలని జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ హేమంత్‌కుమార్ రైతులకు సూచించారు. ముఖ్యంగా వరిలో జింక్ లోపం, యాసంగిలో వచ్చే అగ్గితెగులు గురించి రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అట్లనే వాటి నివారణ పద్ధతులపై గురించి వివరించారు. జింక్ లోపం కలిగిన నేలలో తీసుకోవాల్సిన చర్యలు, అగ్గితెగులు నివారణకు చేపట్టాల్సిన పద్ధతుల గురించి వారు తెలిపిన వివరాలు.

జింక్‌లోపం లక్షణాలు ఈవిధంగా..

పొలంలో నాటిన వరిలో రెండు వారాలలో జింక్ లోపం ఉన్నట్లైతే పల్లపు ప్రాంతాలలో వరి పంట వలయాకారంగా కనిపించడం మొదలవుతుంది. ఆకు మొదటి భాగంలో మధ్య ఈనే హరితం కోల్పోయి పసుపు వర్ణం కనపడుతుంది. ఆకుపచ్చ రంగు పోయి మొదలు పసుపు రంగుగా మారి కొన భాగం మామూలు ఆకుపచ్చరంగులో వుంటుంది. ముదు రు ఆకులలో కూడా ఈ లక్షణం కనపడుతుంది. నల్లనేలల విషయానికి వస్తే ఆకులు పసుపు రంగులో కనిపిస్తాయి. అదే ఎర్రనేలలో అయితే ముదురు ఆకులు తుప్పుపట్టినట్లుగా కనిపిస్తాయి. ఆక్కడక్కడ ఆకులలో చిన్న, చిన్న మచ్చలు సైతం కనపడుతాయి. ఆకులు పెలుసుగా ఉండి వంచగానే శబ్దం చేస్తూ విరిగిపోవడం గమనించవచ్చు. చౌడుభూముల్లో కొత్తగా సాగులోకి తెచ్చిన భూముల్లో జింక్‌లోపం తీవ్రంగా ఉన్నట్లైతే 25-40 రోజుల వ్యవధిలో చాలా మొక్కలు చనిపోతాయి.

డాక్టర్ హేమంత్‌కుమార్

జింక్ లోపానికి ప్రధాన కారణాలు

నత్రజని, భాస్వరం ఎక్కువగా వేసే నేలల్లో సున్నం ఎక్కువగా ఉండే నేలల్లో ఉదజని సూచిక 8.5 కంటే ఎక్కువగా ఉండే నేలల్లో జింక్‌లోపం కనపడుతుంది. మాగాణి, సేంద్రియ ఎరువు వేసిన నేలల్లో వరుసగా వరి పంట ముందస్తుగా వేసే నేలల్లో, నారుమడులలో నీరు తీసిన తరువాత నాట్లు వేసే సమయంలో కూడా జింక్‌లోపం కనపడుతుంది. చలి ఎక్కువగా ఉండే సమయంలో పంట ముందుగానే సాగు చేపట్టినట్లైతే జింక్ లోపం స్పష్టంగా కనపడుతుంది. నత్రజని, భాస్వరం ఎరువులను తగినంత వేసినప్పటికీ పంట ఆశించిన విధంగా పెరుగకపోవచ్చు. పిలకల ఉత్పత్తి కూడా సంతృప్తిగా ఉండదు. ఇందుకు ప్రధాన కారణం జింక్ లోపమే .

యాజమాన్య పద్ధతులు

జింక్‌లోపం నివారణకు నాట్లు వేసిన రెండు నుంచి ఐదు వారాల మధ్య పంట మీద జింక్ లోపం గుర్తించినట్లైతే తక్షణం పొలం నుంచి పాత నీటిని తీసివేసి కొత్తనీటిని పొలానికి పెట్టాలి. ప్రతి మూడు పంటలకు ఎకరాకు 20కిలోల జింక్ సల్ఫేట్ నాటే ముందు వేసుకొని నివారించుకోవచ్చు. జింక్ సల్ఫేట్‌ను ఆఖరి దమ్ముకు ముందు వేసి కలియదున్నాలి. చౌడు భూముల్లో ఎకరాకు 49కిలోల జింక్‌సల్ఫేట్‌ను వేసుకోవాలి. జింక్ లోపం పంట మీద కనిపించిన వెంటనే జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని 2గ్రాములు లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు లేదా మూడు సార్లు పిచికారీ చేయాలి.

అగ్గితెగులు లక్షణాలు

ఈ తెగులు ఆశిస్తే నారుమడితో పాటు వరి పైరు తొలిదశలో ఆకులపై మచ్చలు ఏర్పడి క్రమేణ పెద్ద మచ్చలుగా తయారవుతాయి. ఈ మచ్చలు అంచుల ముదురు గోధుమరంగు లేదా నలుపురంగులో ఉండి మచ్చలు ఒకదానితో ఒకటి కలిసిపోతాయి. తద్వారా అగ్గితెగులుగా ప్రారంభం అవుతుంది. పిలక దశలో మచ్చలు రావడంతో మొక్కలు రంగులు మారుతుంటాయి. పోషకాలు అందకపోవడం వలన విరిగి వేళాడుతుంటాయి. తద్వారా గింజలు తాలుగా మారే అవకాశం ఉంటుంది. గింజలు బియ్యంగా తయారుచేసే క్రమంలో నూకలుగా మారుతుంటాయి.

ఆశించడానికి కారణాలు

నత్రజని అధిక మోతాదులో వాడటం, రాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల సెల్సియస్ కన్నా తగ్గినప్పుడు, పగటి ఉష్ణోగ్రతలు 25-30 డిగ్రీలు ఉన్న సమయంలో గాలి లో తేమ 90 శాతం కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు, మబ్బులు ఉన్న సమయంలో అగ్గితెగులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. అదే విధంగా వారంరోజుల పాటు వరుసగా మంచు కురవడం, పొలంలో, పొలం గట్లపై గడ్డిజాతి కలుపు మొక్కలు ఉండటం ద్వారా ఈ తెగులు వ్యాప్తి చెందడానికి అవకాశం ఉన్నది.

యాజమాన్య పద్ధతులు

ఈ తెగులు తరుచూ ఆశించే ప్రాంతాలలో తెగులు తట్టుకునే రకాలు సాగుచేయాలి. విత్తనశుద్ధి తప్పనిసరిగా చేయాలి. పంటపై ఆ లక్షణాలు కనిపించిన వెంటనే ట్రైసైక్లోజోల్ 0.6గ్రా లేదా, ఐసోప్రోథయెలెన్ 1.5 మి.లీ. లేదా, కాసుగమైసిన్ 2.5 మిల్లీ లీటర్లకు గాను లీటరు నీటికి కలుపుకొని పిచికారీ చేసుకోవాలి. వాతావరణ పరిస్థితులు, ఉధృతిని బట్టి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.

మద్దెల లక్ష్మణ్, 9010723131
ఖమ్మం వ్యవసాయం

రైతుబడికి ఆహ్వానం

రైతు పంట పాలాలే జీవితంగా వ్యవసాయంలో రేయింబవళ్లు పనిచేస్తాడు. తమవైన అనుభవాలు, గుణపాఠాలతో మెరుగైన, మేలైన పంట విధానాలకు జీవం పోస్తాడు. ఇలాంటి అనుభవాలు పదిమందితో పంచుకుంటే రైతులకు మరింత మేలు జరుగుతుంది. కాబట్టి రైతులు తమవైన అనుభవాలు, గుణపాఠాలతో పాటు, తమ సృజనాత్మక పనిలో భాగంగా కొత్తగా ఆవిష్కరించిన పనిముట్ల గురించి రైతుబడికి రాసి పంపించగలరు.

రచనలు పంపవలసిన చిరునామా:
8-2-603/1/7,8,9, కృష్ణాపురం,
రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్,
హైదరాబాద్-500034.
raithubadi@ntdaily.news,
Fax-040-23291118

epaper.ntnews.com

రాజ్యసభ ఎంపీ సంతోష్ కుమార్ మొదలుపెట్టిన గ్రీన్ చాలెంజ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గచ్చిబౌలి స్టేడియంలో షట్లర్లు సాయి ప్రణీత్, చిరాగ్ శెట్టి, రుత్విక తదితరులతో కలిసి మొక్కనాటుతున్న సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి

క్యాబ్ అధ్యక్షుడిగా దాల్మియా కుమారుడు

కోల్‌కతా: కోల్‌కతా క్రికెట్ సంఘం(క్యాబ్) అధ్యక్షుడిగా బీసీసీఐ మాజీ అధ్యక్షుడు, దివంగత జగ్మోహన్ దాల్మియా కుమారుడు అవిషేక్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. 38ఏండ్లకే అధ్యక్ష పీఠంలో కూర్చొని, ఈ పదవి దక్కించుకున్న పిన్నవయస్కుడిగా నిలిచాడు. కాగా, బీసీసీఐ ప్రస్తుత అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ సోదరుడు స్నేహాశిష్ గంగూలీ క్యాబ్ ప్రధాన కార్యదర్శి స్థానాన్ని దక్కించుకున్నాడు. ఎన్నిక అనంతరం ఇద్దరినీ సౌరవ్ అభినందించాడు. అంతకుముందు ప్రధాన కార్యదర్శి బాధ్యతలను నిర్వర్తించిన అవిషేక్... జస్టిస్ లోధా సిఫార్సుల మేరకు క్యాబ్ అధ్యక్ష పదవిలో 2021 నవంబర్ 6వరకే కొనసాగే అవకాశం ఉంది. 22నెలల తర్వాత క్యాబ్‌లో ఆరేండ్ల పదవీ బాధ్యతలు పూర్తికానుండడంతో అతడు కూలింగ్ పీరియడ్ నిబంధన ప్రకారం పదవి నుంచి తప్పుకోవాల్సి ఉంటుంది.

హైదరాబాద్‌కు మరో ఓటమి

ఐఎస్ఎల్‌లో సెమీస్ చేరిన గోవా ఎఫ్‌సీ

మాడ్గావ్: ఇండియన్ సూపర్ లీగ్(ఐఎస్ఎల్)లో తన అరంగేట్ర సీజన్‌లో పేలవ ప్రదర్శన కొనసాగిస్తున్న హైదరాబాద్ ఎఫ్‌సీ 16మ్యాచ్‌ల్లో డజను పరాజయాలు నమోదు చేసింది. బుధవారం ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 1-4తేడాతో ఆతిథ్య గోవా ఎఫ్‌సీ చేతిలో మరో ఘోర ఓటమి చెందింది. గోవా ఆటగాళ్లు హుగో బౌమోస్(19వ, 50వ నిమిషాల్లో), ఫెర్రన్ కోరోమినాస్(64వ, 87వ ని.) డబుల్ గోల్స్ చేసి సత్తాచాటారు. హైదరాబాద్ తరఫున స్టార్ ప్లేయర్ మార్సెలినో(64వ ని.) ఒక్కడే ఫ్రీకిక్ సాయంతో గోల్ చేయగలిగాడు. ఆరంభం నుంచి డిఫెన్స్‌కే ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగినా గోవాను హైదరాబాద్ ఆటగాళ్లు అడ్డుకోలేకపోయారు. ఈ విజయం తో గోవా ఎఫ్‌సీ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది.

చైనా, పాక్ రెజ్లర్లకు భారత వీసాలు

న్యూఢిల్లీ: ఆసియా చాంపియన్‌షిప్‌లో పాల్గొనే చైనా, పాకిస్థాన్ రెజ్లర్లకు వీసాలు జారీ చేస్తామని భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషన్ శరణ్‌సింగ్ బుధవారం స్పష్టం చేశారు. ప్రమాదకర కరోనా వైరస్ అంతకంతకు విస్తరిస్తున్న నేపథ్యంలో చైనా దేశీయులకు భారత ప్రభుత్వం ఇప్పటికే ఈ-వీసాలు నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శరణ్‌సింగ్ స్పందిస్తూ ఈనెల 18 నుంచి మొదలయ్యే ఆసియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో చైనా, పాక్ రెజ్లర్లు పాల్గొనేందుకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ అనుమతినిచ్చిందని పేర్కొన్నారు. వీసాల విషయమై ఆయన మా ట్లాడుతూ 'బుధవారం కేంద్ర విదేశాంగ శాఖ మంత్రిని కలిసి మాట్లాడాను. ఎలాంటి స మస్య లేదని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారే వారికి వీసాలు జారీ చేయాలన్న నిర్ణయానికి వచ్చాం. కరోనా వైరస్ అనేది ఆరోగ్య సమస్య. దీనిపై విదేశాంగ, ఆరోగ్య శాఖలు చర్యలు తీసుకుంటాయి. మొత్తం 40 మందితో కూడిన చైనా బృందానికి వైద్య పరీక్షలు చేసిన తర్వాతే పోటీలకు అనుమతిస్తాం' అని శరణ్‌సింగ్ అన్నారు.

చేజారింది

అయ్యర్ (103)

న్యూజిలాండ్‌ను టీ20 సిరీస్‌లో వైట్‌వాష్ చేసి మంచి జోష్‌లో ఉన్న టీమ్‌ఇండియాకు షాక్ తగిలింది. బ్యాటింగ్‌లో రాణించినా.. బౌలింగ్‌లో తేలిపోవడంతో తొలి వన్డేలో కివీస్ చేతిలో ఓటమి తప్పలేదు. అయ్యర్ తొలి శతకం సహా చివర్లో రాహుల్ మెరుపులు తోడవడంతో భారీ స్కోరు నమోదు చేసినా ఫలితం లేకపోయింది. లక్ష్యఛేదనలో కివీస్ సీనియర్ బ్యాట్స్‌మన్ రాస్ టేలర్ అజేయ శతకంతో చివరి వరకు నిలిస్తే.. లాథమ్ మెరుపు ఇన్నింగ్స్ ఆడి కీలకపాత్ర పోషించాడు. వీరిద్దరూ టీ20ని తలపిస్తూ 10కి పైగా రన్‌రేట్‌తో భాగస్వామ్యం నమోదు చేసి భారత బౌలర్లకు చుక్కలు చూపించారు. దీంతో వన్డేల్లో అత్యధిక లక్ష్యాన్ని ఛేదించిన రికార్డును కివీస్ మూటగట్టుకుంటే.. మూడు వన్డేల సిరీస్‌ను ఓటమితో ప్రారంభించి కోహ్లీసేన ఒత్తిడిలో పడిపోయింది.

భారీ లక్ష్యాన్ని కాపాడలేకపోయిన భారత బౌలర్లు

తొలి వన్డేలో నాలుగు వికెట్ల తేడాతో కివీస్ చేతిలో ఓటమి

అయ్యర్ శతకం వృథా.. టేలర్, లాథమ్ మెరుపు బ్యాటింగ్

హామిల్టన్: న్యూజిలాండ్ పర్యటనలో టీమ్ ఇండియాకు తొలి ఓటమి ఎదురైంది. టీ20సిరీస్‌ను 5-0తో కైవసం చేసుకున్న కోహ్లీసేన వన్డే సమరంలో తడబడింది. బుధవారం ఇక్కడి సెడాన్‌పార్క్ మైదానంలో జరిగిన తొలి వన్డేలో భారత్ 4వికెట్ల తేడాతో ఆతిథ్య కివీస్ చేతిలో పరాజయం పాలై.. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 0-1తో వెనుకబడింది. శ్రేయస్ అయ్యర్(107బంతులకు 103; 11ఫోర్లు, ఓ సిక్సర్) వన్డేల్లో తొలి శతకంతో పాటు కేఎల్ రాహుల్(64బంతుల్లో 88; 3ఫోర్లు 6సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడడంతో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా నిర్ణీత 50ఓవర్లలో 4వికెట్లకు 347పరుగుల భారీ స్కోరు చేసింది. కెప్టెన్ కోహ్లీ(51) అర్ధశతకంతో రాణించాడు. కివీస్ బౌలర్లలో సౌథీ రెండు, గ్రాండ్‌హోమ్, సోధీ చెరో వికెట్ తీసుకున్నారు. లక్ష్యఛేదనలో న్యూజిలాండ్ సీనియర్ బ్యాట్స్‌మన్ రాస్ టేలర్(84 బంతుల్లో 109నాటౌట్; 10ఫోర్లు, 4సిక్సర్లు) అద్భుత బ్యాటింగ్‌కు తోడు టామ్ లాథమ్(48 బంతుల్లో 69; 8ఫోర్లు, 2సిక్సర్లు) అదరగొట్టాడు. దీంతో 48.1 ఓవర్లలోనే కివీస్ 6 వికెట్లకు 348 పరుగులు చేసింది. భారత బౌలర్లలో కుల్‌దీప్ 2, మహమ్మద్ షమీ, ఠాకూర్ చెరో వికెట్ తీసుకున్నా ధారాళంగా పరుగులిచ్చేశారు. పొదుపుగా బౌలింగ్ చేసినా... బుమ్రా వికెట్ తీయలేకపోవడం మైనస్‌గా మారింది. శతక్కొట్టిన కివీస్ సీనియర్ బ్యాట్స్‌మన్ రాస్ టేలర్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. గతేడాది వన్డే ప్రపంచకప్‌లో పరాజయం తర్వాత కివీస్‌తో భారత్ ఆడిన తొలి వన్డే ఇదే. ఇరు జట్ల మధ్య రెండో వన్డే ఆక్లాండ్ వేదికగా శనివారం జరుగుతుంది.

పర్వాలేదనిపించిన కొత్త జంట

ధవన్, రోహిత్ శర్మ గాయాల కారణంగా సిరీస్‌కు దూరమవడంతో ఈ మ్యాచ్‌లో టెస్టు సంచలనం మయాంక్ అగర్వాల్(32), యువ ప్లేయర్ పృథ్వీ షా(20) ఓపెనింగ్ దిగారు. వన్డేల్లో వీరిద్దరికీ ఇదే అరంగేట్రం కావడం విశేషం. బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌పై తొలి రెండు ఓవర్లు ఆచితూచి ఆడినా.. మూడో ఓవర్ రెండో బంతికి మయాంక్ బౌండ్రీ బాదితే.. ఆ తర్వాతి ఓవర్లో రెండు ఫోర్లు కొట్టి పృథ్వీ వేగం పెంచాడు. 7.5ఓవర్ల లోనే 50పరుగుల భాగస్వామ్యం పూర్తయ్యాక తర్వాతి బంతికే షాను కివీస్ బౌలర్ గ్రాండ్‌హోమ్ ఔట్ చేయగా.. ఆ తర్వాతి ఓవర్లో సౌథీ బౌలింగ్‌లో బ్లుండెల్‌కు క్యాచ్ ఇచ్చి మయాంక్ వెనుదిరిగాడు.

నిలబెట్టిన అయ్యర్, కోహ్లీ

రెండు వికెట్లు వెంటవెంటనే పడడంతో కెప్టెన్ కోహ్లీ(51), శ్రేయస్ అయ్యర్ ఆ తర్వాత ఇన్నింగ్స్‌ను నిర్మించడంలో సఫలమయ్యారు. ఈ క్రమంలో 62బంతులకు అర్ధశతకం పూర్తి చేసుకున్న కోహ్లీ 29ఓవర్లో సోధీ బౌలింగ్‌లో బౌల్డ్ అవడంతో 102పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అయితే, మధ్య ఓవర్లలో రాహుల్ - కోహ్లీ కాసేపు నిదానంగా ఆడడంతో ఇన్నింగ్స్ మందకొడిగా సాగింది.

రాహుల్, జాదవ్ మెరుపులు

ఆ తర్వాత శ్రేయస్‌కు రాహుల్ జతకలువడంతో పరుగుల రాక వేగం పుంజుకుంది. అర్ధశతకం తర్వాత అయ్యర్ బాదుడు పెంచితే.. 35ఓవర్లో సోధీ బౌలింగ్‌లో రెండు సిక్సర్లు కొట్టిన రాహుల్ దూకుడుగా ఆడి 42బంతుల్లోనే హాఫ్‌సెంచరీ చేశాడు. ఇక నిలకడగా ఆడిన అయ్యర్ 43ఓవర్లో సాంట్నర్ బౌలింగ్‌లో సింగిల్ తీసి 101బంతుల్లో కెరీర్‌లో తొలి శతకం నమోదు చేశాడు. హిట్టింగ్ చేసే ప్రయత్నంలో అయ్యర్ ఔటైనా.. చివర్లో రాహుల్‌కు తోడు కేదార్ జాదవ్(26) అదరగొట్టడంతో 48ఓవర్లో 20పరుగులు పిండుకున్న భారత్ చివరికి 347పరుగులు చేసింది.

నికోల్స్ నిలకడగా..

కెప్టెన్ కేన్ విలియమ్సన్ గైర్హాజరీలో భారీ లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్‌కు ఓపెనర్లు గప్టిల్(32), హెన్రీ నికోల్స్(78) తొలుత నిదానంగా ఆడడంతో 10ఓవర్లలో కివీస్ 40పరుగులే చేయగలిగింది. కాసేపటి తర్వాత భారీ షాట్‌కు యత్నించిన గప్టిల్.. ఔటయ్యాడు. నికోల్స్ అర్ధశతకం చేసి జోరు పెంచినా.. బ్లుండెల్‌ను కుల్దీప్ ఔట్ చేశాడు. వరుస బౌండ్రీలతో రెచ్చిపోయిన నికోల్స్‌ను కోహ్లీ అద్భుత రనౌట్‌తో వెనక్కి పంపాడు. 10పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద కివీస్ సీనియర్ బ్యాట్స్‌మన్ టేలర్ ఇచ్చిన క్యాచ్‌ను కుల్దీప్ వదిలేయడంతో భారత్ మూల్యం చెల్లించుకుంది.

దాదాను దాటేసిన కోహ్లీ

వన్డేల్లో కెప్టెన్‌గా అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా విరాట్ కోహ్లీ కొత్త రికార్డు సృష్టించాడు. 148 వన్డేలకు సారథ్యం వహించిన సౌరవ్ గంగూలీ కెప్టెన్‌గా 5,123 పరుగులు చేయగా, ఈ మ్యాచ్‌లో అర్ధశతకం చేసిన కోహ్లీ 5,123 పరుగులు పూర్తి చేసుకున్నాడు. దాదాను కోహ్లీ కేవలం 87 మ్యాచ్‌ల్లోనే దాటడం విశేషం. అలాగే, ఈ మ్యాచ్‌లో కండ్లు చెదిరేలా ముందుకు డైవ్ చేసి.. నికోల్స్‌ను కోహ్లీ రనౌట్ చేసిన తీరు వహ్వా అనిపించింది.

> న్యూజిలాండ్ అద్భుతంగా ఆడింది. ఈ పిచ్‌పై 347 పరుగులు సరిపోతాయని అనుకున్నాం. కానీ టేలర్ లాంటి అనుభవజ్ఞుడు కివీస్ జట్టులో ఉన్నాడు. అలాగే లాథమ్ ఇన్నింగ్స్‌తో మ్యాచ్ చేజారిపోయింది. ఈ మ్యాచ్ క్రెడిట్ అంతా టేలర్, లాథమ్‌కే దక్కుతుంది. - విరాట్ కోహ్లీ

348

వన్డేల్లో న్యూజిలాండ్‌కు ఇదే అత్యధిక లక్ష్యఛేదన. 2007లో ఆస్ట్రేలియాపై 347పరుగులు ఛేజ్ చేసిన కివీస్ ఇప్పుడు ఆ రికార్డును తిరగరాసింది.

టీమ్‌ఇండియాకు జరిమానా

స్లో ఓవర్ రేట్ కారణంగా చివరి రెండు టీ20ల్లో జరిమానాకు గురైన టీమ్‌ఇండియా మరోసారి అదే తప్పిదం చేసింది. తొలి వన్డేలో ఆలస్యంగా బౌలింగ్ చేసినందుకు గాను మ్యాచ్ రిఫరీ క్రిస్ బ్రాడ్ భారత ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 80శాతం కోత విధించారు. ఈ మ్యాచ్‌లో కోహ్లీసేన నిర్ణీత సమయంలో 46ఓవర్లే పూర్తి చేసి.. జరిమానాకు గురైంది.

24

ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు మొత్తం 24వైడ్లు వేయడంతో కివీస్‌కు లక్ష్యఛేదన మరింత సులువైంది. బుమ్రా ఒక్కడే 13 వైడ్లు సమర్పించి నిరాశపరిచాడు.

111

34 - 41ఓవర్ల మధ్య టేలర్, లాథమ్ రెచ్చిపోయి ఆడడంతో 13.88 రన్‌రేట్‌తో కివీస్ 111 పరుగులు చేయగలిగింది.

టేలర్, లాథమ్ భీకర బ్యాటింగ్

టేలర్ (109★)

లాథమ్ (69)

ఆ తర్వాత రాస్ టేలర్, టామ్ లాథమ్ జోడీ అద్భుతంగా ఆడింది. వీరిద్దరి దూకుడును భారత బౌలర్లు ఏ మాత్రం నియంత్రించలేకపోయారు. కుల్దీప్, శార్దూల్ పేలవ బౌలింగ్‌తో ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. శార్దూల్ వేసిన 40ఓవర్లో లాథమ్ ఓ సిక్సర్ కొట్టగా.. టేలర్ ఓ సిక్స్, రెండు ఫోర్లతో దుమ్మురేపడంతో 10ఓవర్లలో 56 పరుగులకు సమీకరణం పడిపోయింది. 10.48రన్‌రేట్‌తో 79బంతుల్లోనే టేలర్ - లాథమ్ జోడీ 138 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో భారత్ చేతిలో నుంచి మ్యాచ్ జారిపోయింది. ఆ తర్వాత లాథమ్ ఔటైనా టేలర్ జాగ్రత్తగా ఆడాడు. ఆఖరి మూడు టీ20ల్లో జట్టు తడబడి పరాజయం చెందడంతో మరోసారి అలా జరగకుండా జాగ్రత్త పడి వేగంగా పరుగులు చేశాడు. 44ఓవర్లో సింగిల్స్ తీసిన టేలర్ శతకం పూర్తి చేసుకొని చివరి వరకు నిలిచాడు. 46ఓవర్లో నీషమ్, గ్రాండ్‌హోమ్ ఔట్ కావడంతో భారత్ ఆశలు చిగురించినా... శార్దూల్ వేసిన 48వ ఓవర్లో సాంట్నర్ సిక్స్, ఫోర్ కొట్టడంతో 11బంతులు మిగిలుండగానే న్యూజిలాండ్ విజయం సాధించింది.

స్కోరు బోర్డు

భారత్: పృథ్వీ షా(సి) లాథమ్ (బి) గ్రాండ్‌హోమ్ 20; మయాంక్ అగర్వాల్ (సి) టామ్ బ్లుండెల్ (బి) సౌథీ 32 ; విరాట్ కోహ్లీ (బి) సోధీ 51 ; శ్రేయస్ అయ్యర్ (సి) సాంట్నర్ (బి) సౌథీ 103 ; లోకేశ్ రాహుల్ 88 నాటౌట్ ; కేదార్ జాదవ్ 26 నాటౌట్ ; **ఎక్స్‌ట్రాలు:** 27 ; మొత్తం: 50ఓవర్లలో 347/4 ; **వికెట్ల పతనం:** 1-50, 2-54, 3-156, 4-292, **బౌలింగ్:** సౌథీ 10-1-85-2, హమిష్ బెన్నెట్ 10-0-77-0, గ్రాండ్‌హోమ్ 8-0-41-1, జేమ్స్ నీషమ్ 8-0-52-0, మిచెల్ సాంట్నర్ 10-0-58-0, ఇష్ సోధీ 4-0-27-1

న్యూజిలాండ్ : మార్టిన్ గప్టిల్ (సి) జాదవ్ (బి) శార్దూల్ ఠాకూర్ 32 ; హెన్రీ నికోల్స్ రనౌట్(కోహ్లీ) 78 ; టామ్ బ్లుండెల్ (స్టంప్) రాహుల్ (బి) కుల్దీప్ యాదవ్ 9; రాస్ టేలర్ 109 నాటౌట్ ; టామ్ లాథమ్ (సి) మహమ్మద్ షమీ (బి) కుల్దీప్ 69 ; నీషమ్ (బి) కేదార్ జాదవ్ (బి) షమీ 9 ; డీ గ్రాండ్‌హోమ్ రనౌట్(అయ్యర్/కోహ్లీ) ; సాంట్నర్ నాటౌట్ 12 ; **ఎక్స్‌ట్రాలు :** 29 ; **మొత్తం :** 48.1ఓవర్లలో 348/6 ; **వికెట్ల పతనం :** 1-85, 2-109, 3-171, 4-309, 5-328, 6-331 ; **బౌలింగ్ :** జస్ప్రీత్ బుమ్రా 10-1-53-0, షమీ 9.1-0-63-1, శార్దూల్ ఠాకూర్ 9-0-80-1, రవీంద్ర జడేజా 10-0-64-0, కుల్దీప్ యాదవ్ 10-0-84-2

నవనీత్‌కౌర్ డబుల్

కివీస్‌పై భారత్ ఘన విజయం

ఆక్లాండ్: న్యూజిలాండ్ పర్యటనను భారత మహిళల హాకీ జట్టు విజయంతో ముగించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 3-0తో కివీస్‌ను చిత్తుచేసింది. స్టైకర్ నవనీత్‌కౌర్(45ని, 58ని) డబుల్ గోల్స్‌తో విజృంభించగా, షర్మిల(54ని) మరో గోల్ చేసింది. ఇరు జట్లు హోరాహోరీగా తలపడటంతో తొలి రెండు క్వార్టర్స్ ఎలాంటి గోల్ లేకుండానే ముగిశాయి. అయితే మూడో క్వార్టర్ 45వ నిమిషంలో నవనీత్ తొలి గోల్ చేసింది. 54వ నిమిషంలో కివీస్ గోల్‌కీపర్‌ను ఏమారుస్తూ షర్మిల కండ్లు చెదిరే గోల్ కొట్టడంతో భారత్ ఆధిక్యం 2-0కు చేరుకుంది. మ్యాచ్ మరో రెండు నిమిషాల్లో ముగుస్తుందనగా నవనీత్ మరో గోల్ చేయడంతో భారత్ గెలుపు ఖరారైంది. ఈ టోర్నీలో జట్టు ప్రదర్శన పట్ల తాను సంతృప్తిగా ఉన్నట్లు చీఫ్ కోచ్ జోయర్డ్ మార్జిన్ అన్నాడు.

సింధు గెలిచినా..

పీబీఎల్ నుంచి హైదరాబాద్ ఔట్

హైదరాబాద్: స్టార్ ప్లేయర్, కెప్టెన్ పీవీ సింధు విజయం సాధించినా.. తన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఓడిన హైదరాబాద్ హంటర్స్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్(పీబీఎల్) ఐదో సీజన్ నుంచి నిష్క్రమించింది. బుధవారం ఇక్కడి గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన టైలో హంటర్స్ 1-2తేడాతో పుణె 7ఏసెస్‌పై ఓడిపోయి.. సెమీస్ చేరకుండానే ఔటైపోయింది. తొలుత జరిగిన పురుషుల డబుల్స్‌లో పుణె జోడీ గెలువగా.. ఆ తర్వాత ట్రంప్ మ్యాచ్‌గా ఎంపిక చేసుకున్న పురుషుల సింగిల్స్‌లో హైదరాబాద్ ఆటగాడు ప్రియాన్షు రావత్ పరాజయం పాలయ్యాడు. ఆ తర్వాత మహిళల సింగిల్స్‌లో ప్రపంచ చాంపియన్, హంటర్స్ స్టార్ పీవీ సింధు 15-7, 15-8తేడాతో 7ఏసెస్ ప్లేయర్ రితుపర్ణ దాస్‌పై సునాయాస విజయం సాధించింది. ఆ తర్వాత ప్రత్యర్థి జోడీ ట్రంప్ మ్యాచ్‌గా ఎంపిక చేసుకున్న మిక్స్‌డ్ డబుల్స్‌లో ఎన్.సిక్కిరెడ్డి - వ్లాదిమర్ ఇవనోవ్ జోడీ గెలువడంతో హైదరాబాద్ స్కోర్లను 1-1తో సమం చేయగలిగింది. అయితే ఆ తర్వాత జరిగిన పురుషుల సింగిల్స్‌లో సౌరభ్ వర్మ ఓటమి పాలవడంతో హైదబాద్ హంటర్స్ 1-2తో ఓడిపోయింది. గురువారం జరిగే ఆఖరి లీగ్ మ్యాచ్‌లో బెంగళూరు రాప్టర్స్, అవధ్ వారియర్స్ జట్లు తలపడనున్నాయి.

లీమన్‌కు శస్త్రచికిత్స

సిడ్నీ: ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డారెన్ లీమన్ అస్వస్థతకు గురయ్యాడు. బుధవారం 50వ పుట్టిన రోజు జరుపుకున్న లీమన్..తన కొడుకు క్రికెట్ ఆడుతున్న సమయంలో ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. హుటాహుటిన దగ్గరలోని దవాఖానకు తరలించి వైద్యం అందించినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా(సీఏ) ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం దవాఖానలో చికిత్స తీసుకుంటున్న లీమన్‌కు శనివారం శస్త్రచికిత్స చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. 'నా పట్ల అభిమానం కురిపించిన ఆస్ట్రేలియా క్రికెట్ అభిమానులందరికీ కృతజ్ఞతలు. అత్యుత్తమ వైద్యంతో త్వరలో కోలుకుని తిరిగి వస్తానన్న నమ్మకం నాకుంది' అని లీమన్ అన్నాడు. రెండేండ్ల క్రితం దక్షిణాఫ్రికాతో టెస్టు మ్యాచ్‌లో బాల్ ట్యాంపరింగ్ ఉదంతంతో తన చీఫ్ కోచ్ పదవికి లీమన్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

రాఖీకి స్వర్ణం

కోల్‌కతా: భారత వెయిట్‌లిఫ్టర్ రాఖీ హల్దార్ (64కేజీలు) మరోసారి సత్తాచాటి, జాతీయ సీనియర్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకంతో మెరిసింది. బుధవారం ఇక్కడ జరిగిన పోటీ లో హల్దార్(బెంగాల్) 210కేజీలు(స్నాచ్‌లో 93+ జెర్క్‌లో 117) ఎత్తి ప్రథమ స్థానంలో నిలువగా.. 200కేజీలతో రెండో స్థానం దక్కించుకున్న హర్జిందర్ కౌల్(ఛత్తీస్‌గఢ్) రజతం సాధించింది. గతేడాది జరిగిన ఖతార్ ఇంటర్నేషనల్ కప్‌లో 218కేజీలు ఎత్తి తన అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసిన రైల్వే ఉద్యోగిని రాఖీ కాంస్యంతో మెరిసింది. 2019 కామన్వెల్త్ చాంపియన్‌షిప్‌లోనూ ఆమె స్వర్ణం సాధించి సత్తాచాటిన విషయం తెలిసిందే. ఒలింపిక్స్ అర్హత జాబితాలో రాఖీ ప్రస్తుతం 19వ స్థానంలో ఉంది.

ఆంధ్రకు తొలి ఓటమి

పటియాలా: ఈ రంజీ సీజన్‌లో ఆంధ్ర జట్టుకు తొలి ఓటమి ఎదురైంది. పంజాబ్‌తో రెండు రోజుల్లోనే ముగిసిన గ్రూపు-ఎ మ్యాచ్‌లో ఆంధ్ర నాలుగు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఆంధ్ర నిర్దేశించిన 124 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ 39 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 32 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయినా..అన్మోల్ మల్హోత్ర(51 నాటౌట్), అభిషేక్ గుప్తా(37)రాణించడంతో పంజాబ్ విజయాన్నందుకుంది. వీరిద్దరు ఆరో వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అశిష్(3/50)కు మూడు వికెట్లు దక్కగా, షోయబ్(2/52) రెండు వికెట్లు తీశాడు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 31/4తో రెండో రోజు బుధవారం రెండో ఇన్నింగ్స్‌కు దిగిన ఆంధ్ర 134 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ రికీ భుయ్(61), శశికాంత్(47) రాణించారు. చౌదరి(6/46) ఆరు వికెట్లతో అదరగొట్టాడు.